అమ్మకము
1. కారు గేరు బండలు 7 రేం
75 మీటర్ - 100 మీటర్
2. కారు బూడి పీపాలు 35-200 కిట్లని
అమ్మకము నకు సిద్ధముగా నున్నవి
విలువలకు :
మహాలక్ష్మి సూపర్ బజార్
పెద్దాపురం - తూ. గో. జిల్లా

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO.

60
6
5 HP
5 HP
కర్షక్ ఇండస్ట్రీస్,
సికింద్రాబాద్, అలీరాజ్, హైదరాబాద్.
ఫోన్: 521680 & 524038.

ANDHRA PATRIKA Regd. H/VJ No. 49 విజయవాడ — సోమవారం — 17-2-86 — సంపుటం : 72 — సంచిక : 314 — పుటలు : 8 — వెల : 70 పైసలు —

కేన్సర్ రోగుల సంఖ్యను పెంచుతున్న పొగాకు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17 : దేశంలో ప్రతి ఏటా వాడాపు 5 లక్షల మంది కేన్సర్‌పు గురి అవుతున్నారు.

పొగాకు వినియోగం ఏడాదికి ఒక శాతం పెరగడం కేన్సర్ వ్యాధి ప్రబలడానికి కారణమవుతోందని డాక్టర్ ఉప పత్రికేంద్రారితో చెప్పారు.

పొగాకు వాడకం ఇదేరీతిలో పెరిగితే ఈ శతాబ్ది ఆదదుట కేన్సర్ రోగుల సంఖ్య ఏడాదికి 20 లక్షలకు చేరుకుంటుందని ఆమె హెచ్చరించారు.

భారతదేశంలో 15 లక్షల మంది కేన్సర్ రోగులున్నట్లు గుర్తించారు. పొగాకు వల్ల నోటికి, ఊపిరి తిత్తులకు కేన్సర్ వస్తోంది.

పురుషులకు ఎక్కువగా గొంతుకేన్సర్ వస్తోంది. బొంబాయి మహిళలలోమాత్రం రొమ్ము కేన్సర్ హెచ్చుగా కనిపిస్తోంది. తక్కువ వయస్సులో పెళ్ళయిన స్త్రీలలో రొమ్ము కేన్సర్ రావడం లేదు. అయితే దిన్నవయస్సులో పిల్లలను కనే స్త్రీలలో గొంతు కేన్సర్ కనిపిస్తోంది.

ఈ వ్యాధిని సకాలంలో గుర్తించి, చికిత్స జరపడం వైద్యులకుల కర్తవ్యమని డాక్టర్ ఉప పేర్కొన్నారు.

గణితంలో చిక్కుముడి విప్పిన భారతీయుడు

మద్రాసు, ఫిబ్రవరి 16 : గణిత శాస్త్రంలో భారతీయుల ప్రతిభ ఈనాటిది కాదు. "సున్న"ను సృష్టించి, గణితంలో మహావిప్లవం తీసుకువచ్చింది భారతీయులే, దశాంశపద్ధతిని కనుగొన్నది కూడా మనమే.

భారతీయుల గణితశాస్త్రం అరబ్బు వ్యాపారుల ద్వారా పాశ్చాత్యదేశాలకు ప్రాకింది. ఇది అనాటికథ.

మధ్యయుగ కాలంలో శ్రీనివాసరామానుజం గణితంలో కనుగొన్న క్రొత్త సిద్ధాంతాలు ప్రపంచ శాస్త్రజ్ఞుల మన్ననలు పొందాయి.

ఇప్పుడు డాక్టర్ ఆర్. బాలసుబ్రమణ్యం అనే గణిత శాస్త్రవేత్త బోర్డెక్స్ విశ్వవిద్యాలయానికి చెందిన డాక్టర్ జీన్ మూర్క్, డాక్టర్ ఫ్రాంకోయిస్ బ్రెస్ అనేవిద్వాంసుల శాస్త్రవేత్తలతో కలసి గణిత శాస్త్రంలో పెద్ద చిక్కుముడిని పరిష్కరించారు.

గణిత శాస్త్రంలో ఈ చిక్కు సమస్య రెండువందల ఏళ్లుగా పరిష్కారంకాక, శాస్త్రవేత్తలను దుస్తుతిప్పలు పెడుతోంది.

వారింగ్స్ సమస్యగా పేర్కొనబడుతున్న ఈ చిక్కుముడిలో కొంతభాగాన్ని కొందరు శాస్త్రవేత్తలు పరిష్కరించగలిగారుగానీ, అందులో ప్రధాన సమస్యా భాగం ఇప్పటిదాకా అరుదు చిక్కలేదు. ఇప్పుడీ సమస్య పరిష్కారం కావడం గణితశాస్త్రంలో ఘన విజయంగా భావిస్తున్నారు.

ఈ సమస్యపై తాను 1978లో టాటా ఫండమెంటల్ రీసెర్చి ఇన్‌స్టిట్యూట్‌లో వుండగా పరిశోధన సాగించానని, 1983లో కొంతవరకు విజయంసాధించానని తరువాత పెంచి గణిత శాస్త్రవేత్తల సహకారంతో ఈ సమస్యను పరిష్కరించగలిగానని డాక్టర్ గు బహ్మణ్యం తెలిపారు.

డాక్టర్ బాలసుబ్రమణ్యంకు 1980లో యువశాస్త్రవేత్త అవార్డు లభించింది.

ఆర్థికరంగం రాజీవ్ ప్రభుత్వానికి నిజమైన పరీక్ష

అకోలా, ఫిబ్రవరి 16 : ఆర్థికరంగం శ్రీ రాజీవ్‌గాంధి ప్రభుత్వానికి నిజమైన పరీక్ష కాగలదని బి. జె. పి. అధ్యక్షుడు శ్రీ అటల్‌బిహారీ వాజ్‌పేయి అన్నారు.

శ్రీ వాజ్‌పేయి గతరాత్రి ఇక్కడ ఒక బహిరంగసభలో మాట్లాడుతూ ధరలు పెంచి మళ్ళీ వాటిని తగ్గించడం ఒక ప్రహసనమని అన్నారు.

ఆర్థికీకరణ పేరుతో ఉన్నత సాంకేతిక విజ్ఞానాన్ని తీసుకువచ్చి నిరుద్యోగం పెరుగుతుందని. అప్పుడు పేద ప్రజానీకాలకాలంలో నాణ్యతలేని ఉద్యోగాలు కల్పించడం ఏవిధంగా సాధ్యమని ఆయన అన్నారు.

పంజాబ్‌లో ప్రస్తుత ప్రతిష్టంభనకు కాంగ్రెస్ (ఐ), అకాలీదళ్ బాధ్యత అని ఆయన ఆరోపించారు.

పంజాబ్‌లో పెద్దఎత్తున వ్యాప్తికి పాకిస్తాన్ తోడ్పడుతున్న పక్షంలో, దాని మనతో స్నేహంగా ఎలా వుండగలదని ఆయన ప్రశ్నించారు.

కాంతకాలంకింద ఉగ్రవాది శ్రీ రాజీవ్ గాంధి, పాకిస్తాన్ అధ్యక్షుడు జియా ఉల్‌హక్‌ల మధ్య జరిగిన సంభాషణలను గురించి తెలుసునని చూచాయ ప్రకటన కలదని శ్రీ వాజ్‌పేయి అన్నారు.

తిరిగి హెగ్డెకు నాయకత్వం

బెంగుళూరు, ఫిబ్రవరి 16 : నేడు ఇక్కడ విధానసౌధలో జరిగిన కర్నాటక జనతా శాసనసభ పార్టీ సమావేశంలో పార్టీ నాయకునిగా శ్రీ రామకృష్ణహెగ్డె ఏకగ్రీవంగా తిరిగి ఎన్నికయ్యారు.

జనతా శాసనసభపార్టీ సమావేశం ప్రారంభం కావడానికి గంటముందు రాష్ట్ర జనతాపార్టీ కార్యవర్గం సమావేశమై పార్టీ శ్రేయస్సు, రాష్ట్రశ్రేయస్సు దృష్ట్యా శ్రీ హెగ్డెను తిరిగి ఎన్నుకోవాలని జె.ఎల్.పి.కి విజ్ఞప్తిచేస్తూ ఏకగ్రీవంగా తీర్మానించింది.

జె.ఎల్.పి. సమావేశానంతరం పార్టీ కేంద్ర పరిశీలకుడు శ్రీ ఇందుదాయ్ పటేల్ విలేఖరులతో మాట్లాడుతూ ఇప్పుడు నాయకునిగా వుండడానికి శ్రీ హెగ్డె నిరాకరించ జాలరని. ఎల్.జె.పి. ఏకగ్రీవ నిర్ణయానికి ఆయన కట్టుబడి వుండవలసి వుందని అన్నాడు.

శ్రీ హెగ్డె నేడును పార్టీ రాష్ట్రశాఖ అధ్యక్షుడు శ్రీ ఎం.చంద్రశేఖర్ ప్రతిపాదించగా, లెజిస్లేచర్ పార్టీ కార్యదర్శి శ్రీ ఎం. ఎస్ నారాయణరావు బలపరచారు. శాసనసభ్యుల హస్త ద్వారా ఆ మధ్య ఏకగ్రీవంగా ఈ తీర్మానం ఆమోదించబడింది.

నేటి మధ్యాహ్నం 1-15 గంటలకు ఢిల్లీనుంచి ఇక్కడకు వచ్చిన శ్రీ హెగ్డె సాయంత్రం 3గంటలకు గవర్నర్ శ్రీ వెంకట్టిని రాజభవన్‌లో కలుసుకున్నారు. రాష్ట్రంలో మూడేళ్ళ జనతా పాలనలో శ్రీ హెగ్డె నాయకునిగా ఎన్నికకావడం ఇది మూడవసారి.

శాసనసభ పార్టీ సమావేశానికి మొత్తం కాబినెట్ మంత్రులు పార్టీశాసన సభ్యులంతా హాజరయ్యారు. పార్లమెంటు సభ్యులు ఎరోజనీ మహిషి ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు.

సారాసీసాల కంట్రాక్టుల కేసులో రాష్ట్రప్రభుత్వంపై హైకోర్టుచేసిన విమర్శలదృష్ట్యా ఫిబ్రవరి 11న రాజీనామా చేసిన శ్రీ హెగ్డెచివరిదాకా మళ్ళీ తాను నాయకునిగా ఎన్నికకావడానికి విముఖత చూపుతూనేవచ్చారు.

అయితే పార్టీ అధిష్ఠానవర్గానికి, రాష్ట్ర జనతా నాయకులకు మధ్య మూడురోజుల పాటు జరిగిన నిర్విరామ చర్చలు ఎలాంటి సంతృప్తికరమైన పరిష్కారాన్ని సాధించలేదు. ప్రస్తుత తరుణంలో ఇతరులను ఎవరిని ఎంపిక చేసినా రాష్ట్ర పార్టీలో సంక్షోభం ఏర్పడవచ్చునని గతరాత్రి నిర్ధారణకివచ్చారు.

జె.ఎల్.పి.కి తన నాయకుని ఎన్నుకొనడంలో పార్టీ పార్లమెంటరీ బోర్డు పూర్తి స్వేచ్ఛ నిచ్చిందని, శ్రీ హెగ్డే సహా పార్టీ సభ్యులంతా ఆ నిర్ణయానికి కట్టుబడి వుండాలని శ్రీ పటేల్ విలేకరులతో అన్నారు.

శ్రీ హెగ్డే పార్టీ తనకు అప్పగించిన బాధ్యతను నెరవేర్చగలరన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తపరచారు.

ఈ పరిస్థితిని రాజకీయంగా ఉపయోగించుకొనాలని జనతా పార్టీ ప్రయత్నిస్తోందన్న అభిప్రాయాన్ని ఆయన త్రోసి పుచ్చారు.



మరొక ప్రశ్నకు శ్రీ పటేల్ సమాధానమిస్తూ పార్టీ అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్‌కు శ్రీ హెగ్డె వ్రాసిన లేఖలోని అంశాలు బయటకు పొక్కడంవల్ల శ్రీ హెగ్డె రాజీనామా చేయవలసి వచ్చిందని తాను అనుకోవడంలేదని, ఆ లేఖలోని అంశాలు పత్రికలవారికి ఎలా అందాయో తనకు అవగాహనచేసుకోవడం లేదని అన్నారు.

శ్రీ హెగ్డె మళ్ళీ ఎన్నిక కావడంవల్ల ఈ పార్టీకూడా వ్యక్తి పూజకు తలవంచు తందన్న విషయం ఋజువు కాదా అని అడగ్గా, ఎంత మాత్రం కాదని ఆయన అన్నారు.

జనతా శాసనసభ పార్టీకి సంబంధించినంత వరకు చాలామంది వున్నారని, అయితే ఎవరు నాయకత్వం దుర్దశోరడం లేదని, శ్రీ హెగ్డెను మళ్ళీ ఎన్నుకోవాలన్నది కర్నాటక శాసన సభపార్టీ అభిమతమని. ప్రత్యామ్నాయం లేదన్న భావంతో మాత్రం తానులేనని ఆయన అన్నారు.

ఒక నాయకుడు మళ్ళీ అధికారంలోకి రావడానికి న్యాయమార్గాన్ని అతిక్రమించవచ్చునా అనిఅడగ్గా, ఇది జరిగిందని తాను అనుకోవడంలేదని, శ్రీ హెగ్డె ఏ న్యాయమార్గాన్ని అతిక్రమించలేదని శ్రీ పటేల్ అన్నారు.

హైకోర్టు వ్యాఖ్యల దృష్ట్యా శ్రీ హెగ్డె చేసిన రాజీనామాపార్టీకి దిగ్భ్రాంతికరంగా నిలిచింది.

ఆయన గవర్నర్‌కు తన రాజీనామా లేఖ పంపడానికి ముందు పార్టీతో గాని, మంత్రివర్గంతోగాని సంప్రదించలేదు. ఆ పదునాలు సహచర మంత్రివర్గం జె. ఎల్. పి.ది శ్రీ హెగ్డెను రాజీనామా ఉపసంహరించుకోవలసిందిగా కోరుతూ తీర్మానించారు.

తన మంత్రివర్గ సహచరులు, పార్టీ సభ్యులు ఇంటివద్ద శ్రీ హెగ్డెను చుట్టుముట్టి ఎంత ఒత్తిడి చేసినా శ్రీ హెగ్డె తన పట్టు విడవకుండా వుంటూ వచ్చారు.

ఆ తర్వాత శ్రీ హెగ్డె జనతా అధిష్ఠానవర్గం సలహా తీసుకొనేందుకు రెవిన్యూ మంత్రి శ్రీ ఎస్. ఆర్. బొమ్మయితో కలసి ఢిల్లీ వెళ్ళారు. అనపయలో ఢిల్లీలోలేని శ్రీ చంద్రశేఖర్ ప్రభృతులు హుటాహుటిని ఢిల్లీ తిరిగి వచ్చారు.

నేడు జనతా రాష్ట్ర శాసనసభ పార్టీ నాయకునిగా శ్రీ హెగ్డె తిరిగి ఎన్నికయిన సందర్భంగా శ్రీ హెగ్డెను జనతాపార్టీ అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్ అభినందించారు. ఇది సుంచి నిర్ణయమని ఆయన అన్నారు.

ఒక ప్రశ్నకు శ్రీ చంద్రశేఖర్ సమాధానమిస్తూ శాసనసభపార్టీ నిర్ణయాన్ని శ్రీ హెగ్డె ఆమోదించగలరన్న విశ్వాసం తనకు కలదని అన్నారు.

కార్పొరేషన్ బలాబలాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 16: హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఆయాపార్టీల బలాబలాలు ఇవి :

ప్రకటించిన స్థానాలు	— 96
మజ్లిస్	— 37
కాంగ్రెస్ (ఐ)	— 23
తెలుగుదేశం	— 20
బి. జె. పి.	— 14
సి. పి. ఎం	— 1
ఇండిపెండెంట్లు	— 1

70 రాజ్యసభ సీట్లు ఖాళీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16 : ఈ ఏడాదిలో 70 మంది రాజ్యసభ సభ్యులు పదవీ విరమణ చేస్తున్నారు. వారిలో వివిధపక్షాలకు చెందిన ప్రముఖులు, కాంగ్రెసు (ఐ) వారు కూడా వున్నారు. ఎగువసభలో కాంగ్రెసు (ఐ) పరిస్థితి గడ్డుగానే వుండగలదని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

మైదరాబాద్ మున్సిపల్ ఎన్నికలలో మజ్లిస్ ఆధిక్యత

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 16 : హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కు 22 సంవత్సరాల అనంతరం జరిగిన హోరాహోరీ ఎన్నికలలో మజ్లిస్ ఇత్తెహాదుల్ ముస్లిమీన్ పార్టీ ఆధిక్యతలో వుంది. నేటి సాయంత్రం 3 గంటలకు వెలువడిన తొలిదశ 36 స్థానాలలో మజ్లిస్ 37 స్థానాలు గెలుచుకుంది.

23 స్థానాలు గెలుచుకొని కాంగ్రెసు (ఐ) రెండవ స్థానంలోవుంది. తెలుగుదేశం పార్టీకి 20, బి. జె. పి.కి 14 స్థానాలు లభించాయి. సి.పి.ఎం.కు ఒక స్థానం. ఇండిపెండెంటులకు ఒక స్థానం లభించాయి.

మొత్తం 100 డివిజన్లలో నిన్న పోలింగ్ జరిగింది. కౌంట్‌పోలింగ్ బూత్‌లో అక్రమాలు జరిగినదృష్ట్యా నాలుగు డివిజన్లలో ఓట్ల లెక్కింపు నిలిపివేశారు.

తొలిదశ పరిణామంబట్టి తెలుగుదేశం పార్టీ తన ఎన్నికలలో బాగా దెబ్బతిన్నది. కాంగ్రెసు, (ఐ)కి ఈ పరిణామాలు కొత్త ఊపిరిపోశాయి. మజ్లిస్‌పార్టీకి బలమైన కేంద్రంగా వున్న పాత బస్తీలో ఆ పార్టీ పట్ల అభిమానం చెక్కు చెదరలేదు.

అసెంబ్లీ ఎన్నికలస్థాయిలో జరిగిన హోరాహోరీ ఎన్నికల ప్రచారంలోపోటీ ప్రధానంగా తెలుగుదేశం, మజ్లిస్, బి.జె.పి.ల మధ్య వుంటుందని ఊహించారు, కానీ కాంగ్రెసు (ఐ) పార్టీ ఈ ఊహాగానాలను తలక్రిందులు చేసింది. బి.జె.పి. వెనుకబడి పోయింది.

59వ డివిజన్ ఇమ్లీబాన్‌లో మజ్లిస్ అభ్యర్థి శ్రీ హమ్‌జాబిన్ ఉపల్ ఎన్నికయ్యారు. ఆయన తన సమీప తె.దే. అభ్యర్థి శ్రీ మహమ్మద్ అబ్దుల్‌సలాం షాహ్‌పాన్‌పై 5567 ఓట్ల తేడాతో విజయం సాధించారు.

38వ డివిజన్ రెడ్‌హిల్స్‌లో మజ్లిస్ అభ్యర్థి శ్రీ సమాజ్ మహమ్మద్‌ఖాన్ ఎన్నికయ్యారు. ఆయన తమ సమీప కాంగ్రెస్ (ఐ) అభ్యర్థి శ్రీ సి. విదుర్ కుమార్‌పై 640ఓట్ల తేడాతో గెలిచారు.

మల్లేపల్లి డివిజన్‌లో మజ్లిస్ అభ్యర్థి శ్రీమతి కౌసర్ రెహమాన్ తన సమీప తె. దే అభ్యర్థి శ్రీమతి దానో తహరా సయీద్‌పై 5510 ఓట్ల తేడాతో విజయం సాధించారు.

పురానా పూల్ డివిజన్‌లో బి. జె. పి అభ్యర్థి శ్రీమతి విజయకుమారి గెలిచారు. ఆమె తన సమీప తె. దే. ప్రత్యర్థి శ్రీమతి ఎస్. రాజ్యశ్రీని 886 ఓట్ల తేడాతో ఓడించారు.

77వ డివిజన్ దాదులో షిఫాలో మజ్లిస్ అభ్యర్థి శ్రీమతి సాదత్‌జహాన్ దక్ష్యే ఎన్నికయ్యారు, ఆమె తన సమీప తెలుగుదేశం అభ్యర్థి శ్రీమతి పి. విజయలక్ష్మిని 1437 ఓట్ల తేడాతో ఓడించారు.

పురానీహవేలీ, మొగల్‌పుర డివిజన్లలో మజ్లిస్ అభ్యర్థులు విజయం సాధించారు.

పురానీహవేలీలో సయీదా యూసుఫ్ స్నీసా తన సమీప కాంగ్రెసు (ఐ) అభ్యర్థిపై 6977 ఓట్లతేడాతో గెలిచారు.

మొగల్‌పురాలో మజ్లిస్ అభ్యర్థి సయీదా నూరున్నీసా తనసమీప తె.దే. అభ్యర్థి టి. విద్యావతిపై 9268 ఓట్ల తేడాతో గెలిచారు.

సైఫాబాద్ డివిజన్‌లో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీమతి జి.పిలోమినా తన సమీప తెలుగుదేశం అభ్యర్థిపై 610 ఓట్ల తేడాతో గెలిచారు.

హిప్పాంగంజ్ మొండా డివిజన్‌లో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ టి. పద్మారావు గెలిచారు. ఆయన తన సమీప తెలుగుదేశం అభ్యర్థి శ్రీ టి. యస్. ప్రకాశరావును 1921 ఓట్ల తేడాతో ఓడించారు.

పద్మారావు నగర్ డివిజన్‌లో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ రామారావు తన సమీప సి. పి. యం. అభ్యర్థి శ్రీ డి.జి. నరసింహారావును 226ఓట్ల తేడాతో ఓడించారు.

కీర్తి డివిజన్‌లో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ ఎం. నరసింహ తన సమీప తె.దే. అభ్యర్థి శ్రీ ఇ. అశోక్‌ను 730 ఓట్ల తేడాతో గెలిచారు.

జనరల్‌బజార్ డివిజన్‌లో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ పి. నరసింగరావు విజయం సాధించారు. ఆయన తన సమీప తె.దే. అభ్యర్థి శ్రీ ఎస్. రామారావును 448 ఓట్ల తేడాతో ఓడించారు.

కవాసీగూడా డివిజన్‌లో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీవి. ఈశ్వరయ్య తన సమీప తె.దే. అభ్యర్థి శ్రీ చంద్రకాంత్‌ను 275 ఓట్ల తేడాతో ఓడించారు.

హిమయత్ నగర్ డివిజన్‌లో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ టి. నిరంజన్ తన సమీప తె.దే.అభ్యర్థి శ్రీ ఆర్.అశోక్‌పై 1256 ఓట్ల తేడాతో గెలిచారు.

ఆగాపురా డివిజన్‌లో మజ్లిస్ అభ్యర్థి శ్రీ ఎం. వి.శివరాజ్ తన సమీప టి. జె. పి. అభ్యర్థి శ్రీ కె. కిషన్‌ను 23 ఓట్ల తేడాతో ఓడించారు.

మజ్లిస్ నాయకుడు ఒవైసీ

శ్రీ శివరాజ్‌కు 2401 ఓట్లు, శ్రీ కిషన్‌కు 2378 ఓట్లువచ్చాయి.

ప్రకాశనగర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ నితిన్‌భసే గెలుపొందారు. ఆయన తన సమీప తె. దే అభ్యర్థి శ్రీ డి. కృష్ణకు మూర్‌యాదవ్‌ను 1520 ఓట్ల తేడాతో ఓడించారు.

బేగంపేటలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ కె.యాదయ్యతన సమీప తె.దే. అభ్యర్థి శ్రీ కె. గోపిపై 414 ఓట్ల ఆధిక్యతతో గెలుపొందారు.

గోపాలపురంలో తెలుగుదేశం అభ్యర్థి శ్రీమతి ఎం. విజయ లక్ష్మి తన సమీప కాంగ్రెసు అభ్యర్థి శ్రీమతి ఆర్. లక్ష్మి దాంపై 425 ఓట్ల తేడాతో గెలిచారు.

ఇస్సామియా బజార్ డివిజన్‌లో బి జె పి అభ్యర్థి శ్రీ వై. కృష్ణ గెలుపొందారు. ఆయన తన సమీప కాంగ్రెసు అభ్యర్థి శ్రీ మోహన్‌లాల్ యాదవ్‌పై 660 ఓట్ల తేడాతో గెలుపొందాడు.

సుల్తాన్ బజార్‌లో తెలుగుదేశం అభ్యర్థి శ్రీ వేముజేవన్ గెలుపొందారు. ఆయన తన సమీప కాంగ్రెసు అభ్యర్థి శ్రీ పి. అనంతస్వామిపై 100 ఓట్ల తేడాతో గెలిచారు.

తిలక్‌నగర్ డివిజన్‌లో బి. జె. పి. అభ్యర్థి శ్రీ ఎం. నందరాజ్ గౌడ్ గెలిచారు. ఆయన తన సమీప తె.దే.అభ్యర్థి శ్రీ సి. నరసింహాను 1412 ఓట్లతేడాతో ఓడించారు.

జాంబాగ్‌డివిజన్‌లో కాంగ్రెసుఅభ్యర్థి శ్రీ ఎం. ముజీబ్ తన సమీప తె. దే. అభ్యర్థి శ్రీ పి. ఆనందరావును 1432 ఓట్ల తేడాతో ఓడించారు.

గడ్‌పొంద్రిలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ డి. మోహన్ తన సమీప తె.దే.అభ్యర్థి శ్రీ మురీదాసన్‌ను 936 ఓట్ల తేడాతో ఓడించారు.

రోమాజీగూడా డివిజన్‌లో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ బి. లక్ష్మణ్‌యాదవ్ తన సమీప తె.దే.అభ్యర్థి శ్రీ బి. దయాకర రెడ్డిపై 1171 ఓట్ల తేడాతో గెలుపొందారు

చుడిబజార్ డివిజన్‌లో తె.దే. అభ్యర్థి శ్రీ ఎం. బి. రామస్వామి తన సమీప కాంగ్రెసు అభ్యర్థి శ్రీ జానక్‌రామ్‌పై 938 ఓట్ల తేడాతో విజయం సాధించారు.

నవీన్‌నగర్ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ సి. కిషన్‌సింగ్, పంజాగుట్టలో కాంగ్రెసుఅభ్యర్థి శ్రీ నారాయణ విజయం సాధించారు.

నాంపల్లి డివిజన్‌లో మజ్లిస్ అభ్యర్థి శ్రీ మహమ్మద్ నజీరుద్దీన్ తనసమీప ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ ఎం.ఎస్. హసన్ అలీపై 3480 ఓట్ల తేడాతో గెలిచారు.

ప్రపంచంలో విమానం ద్వారా తపాలా సర్వీసు ప్రారంభమై 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా తపాలాశాఖ ఈ నెల 18న విడుదల చేస్తున్న రెండు ప్రత్యేక రంగుల తపాలా బిళ్ళల నమూనా.

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీలో కోత

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16 : దేశంలో పెద్దఎత్తున ప్రయివేటు రంగంలో మినీ (సన్నరకం) సిమెంట్ కర్మాగారాల స్థాపనకు అనుమతించే అవకాశాలను ప్రభుత్వం పరిశీలిస్తుందని ఉక్కు, గనుల శాఖ మంత్రి శ్రీ కె. సి. పంత్ ఇక్కడ విలేఖరులకు తెలిపారు.

ఉక్కు పరిశ్రమ విస్తరణకు నిధుల కొరత దృష్ట్యాపై ప్రతిపాదనను పరిశీలించడం జరుగుతోందని ఆయన చెప్పారు.

మినీ ఉక్కు కర్మాగారాలు విద్యుత్ అవసరాలకోసం ప్రయివేటు రంగంలో చిన్న విద్యుత్ కర్మాగారం నెలకొల్పుకొనవచ్చునని, పరిశ్రమలకు కర్మాగారాల విషయంలో మాత్రం ఇది సాధ్యంకాక పోవచ్చునని శ్రీ పంత్ అన్నారు.

ప్రభుత్వరంగంలోని విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ఉత్పత్తిశక్తిని 34 లక్షల టన్నులనుంచి 30 లక్షల టన్నులకు తగ్గించడం జరుగుతుందని నిధులకొరత కారణంగానే, ఆ ఫ్యాక్టరీని త్వరగా పూర్తిచేయడానికిగాను ఈ నిర్ణయం తీసుకొన్నట్టు ఆయన తెలిపారు.

సవరించిన కార్యక్రమం ప్రకారం పదిలక్షల టన్నుల తొలిదశ 1988 నాటికి పూర్తికాగలదని, రెండవ దశ 1990-91 నాటికి పూర్తి కాగలదని ఆయన అన్నారు.

ఈ 34 లక్షల టన్నుల కర్మాగారం పూర్తి చేయడానికి 7500 కోట్ల రూపాయలు అవసరంకాగలదని అంచనా వేయబడిందని, దీనిలో 2 వేల కోట్ల రూపాయలు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం చివరకు ఖర్చు పెట్టడం జరుగుతుందని శ్రీ పంత్ తెలియజేశారు.

కొత్త కార్యక్రమం ప్రకారం ఈ కర్మాగారం పెట్టుబడిని 7500 కోట్ల నుంచి 6000 కోట్ల రూపాయలకు తగ్గించడం జరిగిందని, ఈ కారణంగా ఇన్‌గట్ స్టీల్ ఉత్పత్తి శక్తి 34 లక్షల టన్నుల నుంచి 30 లక్షల టన్నులకు తగ్గిందని ఆయన అన్నారు. అయితే హాట్‌మెటల్ ఉత్పత్తి శక్తి తగ్గింపు జరగలేదని, ఈ కర్మాగారం పెద్దఎత్తున దుర్కు ఇనుము కొద్ది పరిమాణంలో ఉక్కును ఉత్పత్తి చేస్తుందని ఆయన చెప్పారు.

భవిష్యత్తులో ప్రభుత్వరంగం ఉక్కు కర్మాగారాల పెట్టుబడి వ్యయంలో కొంత శాతం కర్మాగారాల ఆధునికీకరణకు వినియోగించడం జరుగుతుందని శ్రీ పంత్ తెలియజేశారు.

స్వర్ణాలయం విమోచనకు సర్బత్ ఖాల్సా పిలుపు

అనందపూర్ సాహిబ్, ఫిబ్రవరి 16: స్వర్ణదేవాలయ సముదాయాన్ని దమ్‌దమీ తక్సాల్‌లు అఖిల భారత సిక్కు విద్యార్థి సమాఖ్యకు (కన్ఫెడరేషన్) గల పెత్తనంనుండి విముక్తి చేయాలని, నేడిక్కడ జరిగిన బ్రహ్మాండమైన "సర్బత్ ఖాల్సా" సమావేశ మీమాట ఇచ్చింది.

పంజాబ్‌లో అధికారంలో వున్న అకాలీదళ్ ఎస్. జి. పి. నిలుచేసిన విజ్ఞప్తిపై ప్రధానాచార్యుడు జ్ఞానీకృపాల్ సింగ్ నాయకత్వాన ఈ మహాసభ జరిగింది.

గత నెల 26వతేదీన అమృత్‌సర్‌లో జరిగిన సమావేశంలో దమ్‌దమీతక్‌సల్‌చే విధించబడిన "సర్బత్ ఖాల్సా" చేసిన నిర్ణయాలన్నింటినీ, నేటి సమావేశం త్రోసివుచ్చింది.

చరిత్రాత్మక పట్టణమైన ఆనంద్‌పూర్ సాహిబ్‌కు చేరుసంఖ్యతో ప్రజలు వచ్చారు. అయిదుగురు సిక్కు మతాచార్యులు సంయుక్తంగా ఏర్పాటు చేసిన సర్బత్ ఖాల్సా సమావేశంలో పాల్గొనడానికి వీరు వచ్చారు.

సంగరూరుకు దక్షిణంవైపున్న ఛీలు పురుషులు, స్త్రీలు, అకాలీదళ్ నాయకులు అధికసంఖ్యలో వున్న పెద్ద మైదానానికి చేరుకున్నారు. ఆనంద్‌పూర్ సాహిబ్ 1699 లో నిర్మింపబడింది. ఈ పట్టణంలో నేడు కట్టుబడిమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

గత జనవరి 26 వ తేదీన "సర్బత్ ఖాల్సా" సమావేశమై అకాలీదళ్ ప్రధానాచార్యుడు జ్ఞానీకృపాల్‌సింగ్‌ను బర్తరఫ్ చేసింది.

త్రోమణి గురుద్వారాప్రబంధక్ కమిటీ (ఎస్. జి. పి. సి)ని రద్దు చేసింది. సిక్కు పంథ్ వ్యవహారాలు చూచేందుకు అయిదుగురు సభ్యులతో ఒక ఉన్నతాధికార కమిటీని నియమించింది.

నేడు ఆనందపూర్ సాహిబ్‌లో ఏర్పాటు చేయబడిన సర్బత్‌ఖాల్సాకు అయిదుగురు సిక్కు మతాచార్యులు అధ్యక్షత వహించారు.

అమృతసర్‌లో గత జనవరి 26 వ తేదీన జరిగిన "సర్బత్ ఖాల్సా" చట్టవిరుద్ధమైనదని, అక్రమమైనదని సిక్కులకు వ్యతిరేకమైనదని నేడు జరిగిన సర్బత్ ఖాల్సా సమావేశం ప్రకటించింది. అమృత్‌సర్ సదస్సు నిర్ణయాలను దేశంలోని సిక్కులు, విదేశాలలోని సిక్కులు గుర్తించరాదని కూడా నేటి సమావేశం విజ్ఞప్తి చేసింది.

అమృత్‌సర్ సదస్సు నిర్ణయాలు అమలు కాకుండాచూడాలని ఎస్ జి పి సి, శిరోమణి అకాలీదళ్‌కు విజ్ఞప్తి చేసింది.

యస్. జి. పి. సి, అకాలీదళ్‌లు తీసుకునే చర్యలను సిక్కు లోకం బలపరచాలని ఈ సమావేశం ఆదేశించింది.

సిక్కుపంథ్‌లోని మత రాజకీయ పరిస్థితులను సమీక్షించింది. అకలీతక్త్‌లో కరసేవ" దుర్వినియోగపరచబడుతోందని సిక్కు పంథ్ ప్రయోజనాలకు విఘాతం కలుగుతున్నదని ఈ సమావేశం పేర్కొన్నది.

"కరసేవ" మనుగులో అకలీతక్త్‌ను బలవరచుకోవానికి శత్రువులు కుట్ర పన్నారని, స్వర్ణ దేవాలయం వ్యవహారాలలో తలదూర్చారని విమర్శించింది.

ఈ తీర్మానంలో ఇందాయిలా పేర్కొన్నది.

సిక్కు మత సూత్రాలను దెబ్బతీసే చర్యలు ప్రారంభించబడినాయి. సిక్కు వ్యతిరేకులతో కొన్ని శక్తులు చేతులు కలిపి, అంతర్యుద్ధానికి దారితీసే పరిస్థితులు సృష్టిస్తున్నాయి. సిక్కులు తమలో తాము కలహించుకునేటట్లు కుట్రలుపన్నుతున్నారు.

కృపాణాలను, ఇతర మారణాయుధాలను ఉపయోగించి రౌడీయిజం చేస్తూ భక్తులు, స్వర్ణ దేవాలయానికి రాకుండా చేస్తున్నారు.

గురుద్వారాలు యుద్ధరంగాలుగా మార్చబడినాయి దమ్‌దమితక్సల్‌లోను, అఖిలభారతసిక్కు విద్యార్థి సమా

భూ సేకరణ ప్రకటన

ఆర్. సి. హెచ్. 11455/85 తేది: 22-1-86

5-ఎ నమూనా

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్ట పరచిన సుమారు 4-92ఎకరములు విస్తీర్ణంగల భూమి ప్రజాహిత కార్యాలకు అంటే పేదవారికి యింటి నివేశనముల నిమిత్తము అవసరమై ఉందని, భూసేకరణ చట్టంలో 3. 7 విభాగాల క్రింద కలెక్టరు కర్తవ్యాలను నిర్వర్తించేందుకు ఒబిలి మండల రెవిన్యూ అధికారిని నియమిస్తూ ఆ భూమిని సేకరించే నిమిత్తం ఉత్తర్వును జారీచేయవలసినదిగా ఆదేశించడమయినదని నెల్లూరు జిల్లా కలెక్టరువారు ఆ చట్టంలోని 6 వ విభాగం క్రింద యిందుమూలముగా ప్రకటించుచున్నారు. ఆ చట్టములోని 17వ విభాగపు (1) ఉప విభాగం క్రింద నెల్లూరు జిల్లా కలెక్టరువారు ఆ చట్టంలోని 9 వ విభాగపు (1)వ విభాగంలో తెలియచేసిన నోటీసును ప్రచురించిన తేదీ నుండి 15 రోజులు ముగిసిన మీదట ఆ భూమిని స్వాధీనం చేసుకొన వలసిందని కూడా ఆదేశిస్తున్నారు. ఆభూమి ప్లానును ఒబిలి మండల రెవిన్యూ కార్యాలయములో ఉంచడ మయింది. దానిని కార్యాలయ పని వేళలలో ఏ సమయంలో నైనా తనిఖీ చేసుకోవచ్చును.

షెడ్యూలు

జిల్లా : నెల్లూరు మండలము : ఒబిలి గ్రామం : ఒబిలి

సర్వే నెంబరు	భూమియొక్క వివరము	అనుభవదారు	భూమి విస్తీర్ణము ఎ.సెం.	సాగు భూమి లేక బీడు
1	2	3	4	5
4-2A	మెట్ట	కడుతూరువెంకన్న తండ్రి సత్తెయ్య	2-68	బీడు
4-2B	మెట్ట	మందవ లక్ష్మయ్య తండ్రి సుబ్బయ్య	2-10	బీడు
4-2C	మెట్ట	మందవ రమణయ్య తండ్రి సుబ్బయ్య	0-14	బీడు
		మొత్తం:	4-92	

(సం.) జన్నత్ హుస్సేన్,
జిల్లా కలెక్టరు, నెల్లూరు.

భూ సేకరణ ప్రకటన

ఆర్. సి. హెచ్.3-12352/85 తేది : 8-2.86

5-ఎ నమూనా

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన సుమారు ఎ. 4-29 విస్తీర్ణంగల భూమి ప్రజాహిత కార్యాలకు అంటే పేదవారికి యింటి నివేశనముల నిమిత్తము అవసరమై ఉందని, భూసేకరణ చట్టంలోని 3. 7 విభాగముల క్రింద కలెక్టరువారి కర్తవ్యాలను నిర్వర్తించేందుకు ఒబిలి మండల రెవిన్యూ అధికారిని నియమిస్తూ ఆ భూమిని సేకరించే నిమిత్తం ఉత్తర్వును జారీచేయవలసినదిగా ఆదేశించడమైనదని నెల్లూరు జిల్లా కలెక్టరువారు ఆ చట్టంలోని 6వ విభాగం క్రింద ఇందుమూలముగా ప్రకటించుచున్నారు. ఆ చట్టములోని 17వ విభాగపు (2)వ ఉప విభాగం క్రింద నెల్లూరు జిల్లా కలెక్టరువారు ఆ చట్టంలోని 9వ విభాగపు (1)వ విభాగంలో తెలియచేసిన నోటీసును ప్రచురించిన/తత్ఖణమే ఆ భూమిని స్వాధీనం చేసుకొనవలసిందని కూడా ఆదేశించుచున్నారు. ఆ భూమి ప్లానును ఒబిలి మండల కార్యాలయములో ఉంచడమయినది. దానిని కార్యాలయపు పనివేళలో ఏ సమయములోనైనా తనిఖీ చేసుకోవచ్చును.

షెడ్యూలు

జిల్లా : నెల్లూరు మండలము : ఒబిలి గ్రామము : మనమూల

సర్వే నెంబరు	భూమియొక్క వివరము	పట్టాదారు/ అనుభవదారు	భూమి విస్తీర్ణము ఎ. సెం	సాగు భూమి లేక బీడు
(1)	(2)	(3)	(4)	(5)
20/4బి.	మెట్ట	(1) ఇంట్లూరి వెంకయ్య/ (2) నావూరు వెంకయ్య	4-29	బీడు

(సం.) జన్నత్ హుస్సేన్,
జిల్లా కలెక్టరు, నెల్లూరు.

భూ సేకరణ ప్రకటన

ఆర్.సి.హెచ్.2-12626/85 తేది : 27-1-86

నమూనా 2-ఎ

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన నెల్లూరుజిల్లా, సీతారామపురం మండలంలోని మారంరెడ్డిపల్లి గ్రామంలోవున్న భూమి ప్రజాహితకార్యాలకు అంటే పేదవారికి యింటి నివేశనముల నిమిత్తం అవసరమైనట్లు నెల్లూరు జిల్లా కలెక్టరువారు భావించినందున 1923 భూసేకరణ (సవరణ చట్టం) 38వ చట్టం ద్వారా సవరించిన విధంగా 1894. భూసేకరణ చట్టంలోని 4వ విభాగపు (1)వ ఉపవిభాగంలోని నిబంధనల మేరకు ఆ విషయం గురించి అందుకు సంబంధించిన వారందరి ఎరుకనిమిత్తం ఇందుమూలంగా నోటీసు యివ్వడమయింది. నెల్లూరుజిల్లా కలెక్టరు వారు చట్టంలోని 4వ విభాగపు (2) వ ఉప విభాగం ద్వారా లభ్యమైన అధికారాలను వినియోగించేందుకు సీతారామపురం మండల రెవిన్యూ అధికారికి, ఆయన నిబ్బందికి, పనివారికి ఇందుమూలంగా అధికారమిస్తున్నారు.

ఆ చట్టంలోని 17 వ విభాగపు (4) ఉప విభాగం క్రింద ఈ విషయంలో సత్వరమే చర్య తీసుకోవాల్సిన అవసరం వున్న దృష్ట్యా నెల్లూరు జిల్లా కలెక్టరు వారు చట్టంలోని 5-ఎ విభాగపు నిబంధనలు ఈ విషయానికి వర్తించరాదని ఇందుమూలముగా ఆదేశిస్తున్నారు.

షెడ్యూలు

జిల్లా: నెల్లూరు మండలం: సీతారామపురం గ్రామము : చూరంరెడ్డివల్లి

సర్వే నెంబరు	భూమి యొక్క వివరము	అనుభవదారు పేరు	భూమి విస్తీర్ణం (ఎ.సెం)	సాగుభూమి లేక బీడు
136/1	మెట్ట	గాజులపల్లి పుల్లయ్యగారి వెంకటసుబ్బారెడ్డి తండ్రి పుల్లారెడ్డి	3-35	
316/2	"	చెవుల శాయమ్మ భర్త గంగయ్య	1-88	
		మొత్తం :	5-23	

[సం] జన్నత్ హుస్సేన్,
జిల్లా కలెక్టరు, నెల్లూరు.

సెంట్రల్ లెప్రసీటీచింగ్ & రిసర్చ్ ఇనిస్టిట్యూట్, తిరుమని
చెంగల్పట్టు-పిన్ 603001

ఈ క్రింద వివరములుగల పనికిరాని వాహనములు ఉన్నవి ఉన్నట్లై అను వరతుపై అమ్మకమునకుగాను డైరెక్టర్ చే సీలువేసిన ఆఫర్లు ది. 3-3-86 నాడు మ. 2-30 గం.ల వరకు కోరబడు చున్నవి.

వర్క్స్ కంట్రోల్ జీపు నెం. MDH 5643 పెట్రోలుతో నడుప బడేది. తయారీ మరియు నమూనా వర్క్స్ కంట్రోల్ 150 జీప్. చేసిస్ నెం. 6907985. ఇంజన్ నెం. 69/7985 హార్స్ పవర్ 15-63, మోడల్ 1969 సీటింగ్ కెపాసిటీ 12.

వాహనమును ఈ ఇనిస్టిట్యూట్ ఆవరణలో ఏ పనిరోజునైనా ఉ. 9గం. నుండి సా. 5 గం.ల మధ్య తనిఖీ చేసుకోవచ్చును. ఎవరి పాట మొత్తమైతే హెచ్చుగా వుండునో అట్టి పాటదారుడు అతని పాటను అంగీకరిస్తూ నమూనారం జారీచేసిన తేది నుండి మూడురోజులలోగా అమ్మకపు ధర మరియు అమ్మకంపన్ను చెల్లించవలసి వుండును. అందుతోపాటు ఇనిస్టిట్యూట్ యొక్క డైరెక్టరు పేర్న ఎదేని జాతీయం చేయబడిన బ్యాంకుచే జారీచేయబడిన రు. 100/-లకు కాల్ డిపాజిట్ రసీదును జతపర్చి వంపాలి. విజయము పొందని పాటదారుల విషయంలో కాల్ డిపాజిట్ రసీదు అమ్మకం ఖరారైన వెంటనే వాపసు చేయబడు తుంది. ఆఫర్లు ది. 3-3-86 నాడు మ. 3 గం.లకు హాజరుకాగోరు వారి సమక్షంలో తెరవబడును. ఏ కారణములు తెలుపకుండగానే ఏ ఆఫరునైనా అంగీకరించుటకు/తిరస్కరించుటకు డైరెక్టరు అధికారం గలదు.

davp 551 (35) 85

వేలం ప్రకటన

1. శ్రీ కనకేశ్వరాజీ బ్యాంకర్సు, ప్రొ॥నేట్ సూరరాజ్, పాన్ బ్రోకర్సు మాచిరాజుపీఠి, అమలాపురం వారివద్ద వున్న నేలు క్యాటలాగు దాఖలా (ది 12-3-81 నుండి 31-12-84 వర్కుగల) తాకట్టు వస్తువులు ది 25-2-86 సం॥తే॥ ప. 10గంటల లగాయతు సదరుపై అడ్రసులో వేలం వేయబడు.

2. నేట్ హీరాచంద్ మాణకచంద్, పాన్ బ్రోకర్సు, మెయిన్‌రోడ్డు, అమలాపురం మరియు (2) శ్రీ గాయత్రి క్రెడిట్సు, పాన్ బ్రోకర్సు, గడియారం స్తంభంవద్ద, అమలాపురం, పై పుటియ పాన్ బ్రోకర్సు వద్ద వున్న నేలు క్యాటలాగు దాఖలా (ది13-1-80నుండి 4-11-84) వర్కుగల తాకట్టు వస్తువులు ది 28-2-86 సం॥ తేది వగలు 10-00గంటలలగాయతు నేట్ హీరాచంద్ మాణకచంద్, మెయిన్‌రోడ్డు అమలాపురం వారి షాపువద్ద వేలం వేయబడును.

3. మె. గ్రంధి సుబ్బారావు సన్సు, పాన్ బ్రోకర్సు, దక్షిణవీధి, ఏలూరు(2) శ్రీ కృష్ణా అండ్ కో, ప్రొ॥ పుద్దల కాశీ విశ్వనాధంసన్సు, మెయిన్‌బజారు, ఏలూరు పై పుటియల వద్దనున్న నేలుక్యాటలాగు దాఖలో (ది28-5-83నుండి17-9-83 వరకుగల) తాకట్టు వస్తువులు ది. 1-3-86 సం॥తే॥ ప. 10 గం 30ని॥ నుండి ది ఏలూరు జ్యాయలర్సు అండ్ బుల్లియన్ మర్చంట్సు అసోసియేషన్, ఏలూరు మేడపైన వేలం వేయబడును.

4. మె. చందనమల్ పోరవాల్, పాన్ బ్రోకర్సు. మార్కెట్ వీధి, కాకినాడ వారివద్దవున్న నేలు క్యాటలాగు దాఖలా (ది 15-10-79 నుండి 4-8-84 వరకుగల) తాకట్టు వస్తువులు ది 2-3-86 సం॥తే॥ ప. 10-00 గం॥ నుండి నేట్ తిలోకచంద్‌జైన్, మూనెం వారి సందు డో. నెం. 37-4-11. కాకినాడ-7 అడ్రసులో వేలం వేయబడును.

5. నేట్ రమేష్‌కుమార్ కాంతిలాల్, పాన్ బ్రోకర్సు, కాజీవీధి, రాజమండ్రి వారివద్దవున్న నేలు క్యాటలాగు దాఖలా (ది 26-2-79 నుండి 17-8-83 వర్కుగల) తాకట్టు వస్తూవులు ది 7-3-86 సం॥ తే॥ ప. 10 గం 30ని లగాయతు సదరు పై అడ్రసులో వేలం వేయబడును.

6. నేట్ జవానమల్ గులాబచంద్ & కో, పాన్ బ్రోకర్సు, మెయిన్‌రోడ్డు, నరసాపురం వారివద్దవున్న నేలు క్యాటలాగు దాఖలా (ది 5-1-84 నుండి 31-12-84 వర్కుగల) తాకట్టు వస్తువులు ది 9-3-86 సం॥తే॥ ప.10-00 గంటలు లగాయతు నేట్ జవానమల్ గులాబచంద్, పైలరుపేట డి: నెం. 5/9/6-37, నరసాపురం అడ్రసులో వేలంవేయబడును.

7. నేట్ దేవేంద్రకుమార్ యింద్రమల్, పాన్ బ్రోకర్సు, మెయిన్‌రోడ్డు, పెద్దాపురం వారివద్ద వున్న నేలు క్యాటలాగు దాఖలా (ది 20-6-80 నుండి 13-4-84 వర్కుగల) తాకట్టువస్తువులు ది 14-3-86 సం॥ తే॥ ప. 11 గంటల నుండి సదరు పైఅడ్రసులో వేలం వేయబడును.

8. నేట్ జవానమల్ అండ్ కో, పాన్ బ్రోకర్సు, మెయిన్‌రోడ్డు, నరసాపురం వారివద్ద వున్న నేలు క్యాటలాగు దాఖలా (ది 15-6-83 నుండి 15-2-85 వర్కుగల) తాకట్టు వస్తువులు ది. 16-3-86 సం॥ తే॥ ప. 10-00 గంటల నుండి నేట్ జవానమల్ గులాబచంద్, పైలరుపేట, డో.నెం.5/9/637, నరసాపురం అడ్రసులో వేలం వేయబడును.

భూర్‌మల్ తారాచంద్,
ప్రభుత్వం నియమించిన వేలందారు,
మెయిన్‌బజారు, ఏలూరు—534001

ఈ నెల 8వ తేదీన మాలె మున్సిపల్ కౌన్సిల్, ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధికి జరిపిన పౌరసన్మానంలో మున్సిపల్ చైయిర్మన్ ఉమర్ జహీర్ "మాలె తాళం" బహూకరిస్తున్న దృశ్యం

ఢిల్లీలో శాంతి రక్షణకు సరిహద్దు భద్రతా దళం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16 : "అ. ఖా. ముస్లిం పుజ్లీస్-తమ్ముషావరత్" పిలుపుపై నిరసనవ్యక్తంచేయటానికి మొన్న పాతఢిల్లీలో ధారీఎత్తున జరుపబడిన ప్రదర్శనల్లో అధికస్థాయిలో దౌర్జన్యకాండ సాగి కర్ఫ్యూ విధించబడిన ప్రాంతాలలో ఉద్రిక్తత కొనసాగుతున్న దృష్ట్యా శాంతిభద్రతల పరిరక్షణకు ఢిల్లీ పోలీసులకు తోడుగా సరిహద్దు భద్రతా దళం (అనగా బి. ఎస్. ఎఫ్.) వాడు వచ్చి చేరాడు.

లాల్‌కువాన్, చాందినీమహల్ ప్రాంతాలలో కాల్పులు జరిగి ఒకవ్యక్తి మృతి చెందటం మరొకరు తీవ్రంగా గాయపడటం జరిగిన సంఘటనపై న్యాయ విచారణ జరిపించాలని ముషావరత్ తాత్కాలిక అధ్యక్షుడు శ్రీ సయ్యద్ షహాబుద్దీన్ బుఖారీ ఇమామ్ సయ్యద్ అబ్దుల్లా బుఖారీ గట్టిగా కోరాడు.

మొన్నమధ్యాహ్నంవిధించినిరవధిక కర్ఫ్యూను పరిస్థితి మెరుగుపడితేనే సడలించటం జరుగుతుందని సీనియర్ పోలీస్ అధికారి ఒకరు పేర్కొన్నారు.

దొమ్మీలు, ప్రజా ఆస్తిని ధ్వంసం చేయడం మొదలయిన ఆరోపణలపై అరెస్టు అయినవారి సంఖ్య నిన్న మరో 20మంది అరెస్టు కావడంతో 104 కు పెరిగింది.

పెంటపాడు మండలంలోని పరిమెళ్ళ గ్రామములో తెలుగు గ్రామీణ క్రాంతి పథంలోని మదుగుదొడ్లకు శంకుస్థాపన చేస్తున్న స్థానిక శాసన సభ్యులు శ్రీ యర్రా నారాయణస్వామి. స్వయంగా శ్రమదాన కార్యక్రమములో పాల్గొన్న గణపవరం సమితి అధ్యక్షులు శ్రీఏసుదాసుని చిత్రంలో చూడవచ్చును.

దొంగ వ్యాపారి అరెస్టు

కాకినాడ, ఫిబ్రవరి 16 : నకిలీ క్రిమి సంహారక మందులు తయారు చేసే ఒక వ్యక్తిని రామచంద్రపురంలో పోలీసులు నిన్న అరెస్టు చేశారు.

ఒక బహుళజాతి రసాయనాల కంపెనీ యిచ్చిన ఫిర్యాదును పురస్కరించుకొని పోలీసులు ఈ నకిలీవ్యాపారి గిడ్డంగిపై దాడి చేశారు. ఇతడి కోసం లేబుల్స్ ప్రచురించిన ఇద్దరు ముద్రాపకులను కూడా రామచంద్రపురం, విజయవాడలలో అరెస్టు చేశారు.

నకిలీ రసాయనాలను, కార్టూన్లను, లేబుళ్ళను, బ్లాకులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

ఈ నకిలీముందులు.పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి, శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాల రైతులకు, గుంటూరు, తాలసమీపం కలిగించినట్లు పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు శ్రీ జె. పాత్రుడు చెప్పారు.

శ్రీనగర్‌లో ప్రదర్శనలు : 100 మందికి గాయాలు

శ్రీనగర్, ఫిబ్రవరి 16 : అయోధ్యలోని రామజన్మభూమి దేవాలయం తెరచి నందుకు నిరసనగాజరిపే ప్రదర్శనల్లో దౌర్జన్యానికి పాల్పడిన గుంపులకు పోలీసులమధ్య సంఘర్షణలో 100 మంది గాయపడ్డారు.

బారికిడర్ ప్రాంతంలో కాల్పులు జరిపారని ప్రదర్శనల ఆరోపణ వాస్తవంకాదని కొన్నిప్రాంతాలలో లెత్తాలను, దాన్పవాయుగోళాలను మాత్రమే ప్రయోగించామని పోలీసులు అన్నారు.

గాయపడినవారిలో 50మంది పోలీసులు,
తిరుపతి, రాయిచూర్ ప్రాంత రైతులకు

పురాణ ప్రబోధం: కాకినాడ విద్యార్థులకు యోగ్యతా పత్రాలు

కాకినాడ, ఫిబ్రవరి 16: శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానం వారు నిర్వహిస్తున్న "పురాణ ప్రబోధ" పరీక్షలో ఉత్తీర్ణులైన బాలబాలికలకు పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ జ్యోతుల నీతారామమూర్తి యోగ్యతా పత్రాలను, బహుమతులను అందజేశారు. సభా ప్రారంభమున శ్రీ పైలట్‌పాల్ సంగీత సారధ్యంలో బాలికలు అధ్యక్షులకు స్వాగతం పలికారు.

గాంధీనగరం మునిసిపల్ హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ ఇ. వి. ఆర్. రామమోహనరావుని శ్రీ జ్యోతుల సత్కరించారు.

గాంధీనగర్ మునిసిపల్ హైస్కూలు విద్యార్థి సత్తి రాధాకృష్ణ రాష్ట్రంలో ద్వితీయ స్థానమును, బి. సుబ్రహ్మణ్య దాపూజీ జిల్లాలో తృతీయ స్థానమును, పురపాలకోన్నత బాలికా పాఠశాల విద్యార్థిని జిల్లాలో ప్రథమ స్థానమును పొందినట్లు టి. టి. డి, వారి రజత పతకాలను అందుకొన్నారు.

పాఠశాల ఉపాధ్యాయులు పర్వ/శ్రీ జి. సీతారామమూర్తి, ఎస్. ఆర్. కె. జగన్నాధం, ఎస్. వెంకటరెడ్డి, విద్యార్థిని డి. వి. మాణిక్యాంబ ప్రసంగించారు. శ్రీమతి ఎమ్.ఇ. మహితాకుమారి వందన సమర్పణ చేశారు. (క)

వ. గో. జిల్లా ఆకివీడు నుండి కర్నూలు జిల్లా ఆదోనికి (రాయలసీమ) 42 బార్జులలో 240 టన్నుల గడ్డిని పంపుచున్న ప్రత్యేక రైలు.

10 కేంద్రాలలో రీపోలింగ్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 16 : జంట నగరాలలోని 4 మునిసిపల్ డివిజనులకు చెందిన 10 పోలింగ్ కేంద్రాలలోని ఎన్నికల ఫలితాలను అధికారులు నిలిపివేశారు.

ధూల్‌పేటలోని 4 పోలింగ్ కేంద్రాలలో షాలిబండలో ఒక కేంద్రంలోను ఎల్లారెడ్డిగూడ రెండు కేంద్రాలలోను, ఎన్నికల ఫలితాలు నిలిపివేశారు. పిర్యాదులు అందిన కారణంగా ఈ కేంద్రాలలో ఈ నెల 17వ తేదీ ఉదయం 8 గంటల నుండి తిరిగి పోలింగ్ నిర్వహిస్తారు.

ధూల్‌పేట డివిజనులో 11-12-13 20 పోలింగ్ కేంద్రాలలోను, యల్లారెడ్డిగూడ 1-5 కేంద్రాలలోను, జియాగూడాలో 3-7-13 కేంద్రాలలో, షాలిబండ 15 నెంబరు పోలింగ్ కేంద్రంలో ఈ ఎన్నికలు తిరిగి ఈనెల 17వతేదీన నిర్వహిస్తారు.

పెద్దఎత్తున రిగ్గింగ్: చంద్రబాబు ఆరోపణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 16 : ఓటరుల గుర్తింపు కార్డులు (ఫోటోతో) యిచ్చి నగరపాలక సంస్థానికి తిరిగి ఎన్నికలు జరిపితే తమపార్టీకి అత్యంతరం లేదని అప్పుడు మాత్రమే న్యాయంగా ఎన్నికలనిర్వహించడానికి వీలు అవుతుందని తెలుగుదేశంపార్టీ ప్రధానకార్యదర్శి శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు నిన్న రాత్రి యిక్కడ విలేఖరులతో చెప్పారు.

ఈ ఎన్నికలలో భారతీయజనతాపార్టీ, మజ్లిస్; కొన్నిచోట్ల కాంగ్రెసు పెద్దఎత్తున రిగ్గింగ్ జరిపారని శ్రీ చంద్రబాబు నాయుడు ఆరోపిస్తూ దొంగవోట్లు పోలు కాకుండా ఆపలేకపోయామని అందువల్ల ఎన్నికల ఫలితాలలో తమ అంచనాలు తారుమారు అయ్యాయని అనుకున్నట్లు చెప్పారు.

న్యాయంగా ఎన్నికలు జరిగితే తాము తమపార్టీకి 60-65 స్థానాలు రాగలవని అనుకొన్నామని, అయితే తమ పార్టీ కార్యకర్తలను పోలింగ్ ఏజెంట్లను కూడా యితర పార్టీలవాడు కొట్టారని శ్రీ చంద్రబాబు ఆరోపించారు.

తాము భయపడినట్లుగానే బి జె పి, కాంగ్రెస్ (ఐ), మజ్లిస్ పార్టీలు వివిధ డివిజనులలో రిగ్గింగ్‌కు పాల్పడినారని ఆయన అన్నాడు. ప్రతి బూత్‌లోను వందమంది దొంగఓట్లు వేయడం, దానిని ప్రతిఘటించడానికి ప్రయత్నించిన తెలుగుదేశం కార్యకర్తలపై దౌర్జన్యాలు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. మొగుల్జీ కాల్జీ మొగసాల కెక్కినట్లుగా వారు తెలుగుదేశంపై ప్రత్యారోపణ చేస్తున్నారని శ్రీ చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

ఎన్నికలలో రిగ్గింగ్ చేయడంలో అరితేరి ఖ్యాతి సంపాదించిన భారతీయ జనతాపార్టీవారుతామన్వయంగారిగ్గింగ్‌కు సన్నాహాలు చేసుకుంటూ వాటిని కప్పిపుచ్చుకోవడానికి తెలుగుదేశం రిగ్గింగ్‌కు పాల్పడుతున్నట్లు గత కొద్ది రోజులుగా కాకిగోలచేయడం ప్రారంభించారు.

అదేవిధంగా కాంగ్రెసు మజ్లిస్ పార్టీలు ఆరోపణలు చేశాయి.

ఈ ప్రమాదంగురించి తెలుగుదేశంపార్టీ కొద్దిరోజులుగా నగరపౌరులకు తగు హెచ్చరికలుచేస్తూ వచ్చింది. అయినా మతతత్వపార్టీలు కాంగ్రెసు (ఐ) దౌర్జన్యంబెదరింపుల కారణంగా అనేక కేంద్రాలలో రిగ్గింగ్ నిరోధించడం సాధ్యంకాలేదు. ప్రయత్నంలో అనేకమంది తెలుగుదేశం కార్యకర్తలు గాయపడడం జరిగింది అని శ్రీ చంద్రబాబు పేర్కొన్నాడు.

తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి అందిన సమాచారం ప్రకారం 21 డివిజనులలో బి.జె.పి, 18 డివిజనులలో కాంగ్రెసు (ఐ), 16 డివిజనులలో మజ్లిస్, రెండు డివిజనులలో జనతా పార్టీవారీ ఎత్తున రిగ్గింగ్‌కు పాల్పడినట్లు ఋజువు అయిందని శ్రీ చంద్రబాబు చెప్పాడు.

హెగ్డే ఇంకా అంగీకారం తెలుపలేదు : పటేల్

బెంగుళూరు, ఫిబ్రవరి 16 : నిన్న రాత్రి నేను ఢిల్లీలో విమానాశ్రయంలో బయలుదేరే క్షణంవరకూ శ్రీ హెగ్డే జనతా శాసనసభా పార్టీ నాయకుని ఎన్నికలో అభ్యర్థిగా ఉండటానికి అంగీకరించలేదని పార్టీ పరిశీలకుడు శ్రీ ఇందుదాయి పటేల్ బెంగుళూరులోని విమానాశ్రయంలో విలేఖరులతో చెప్పారు.

జనతా పార్లమెంటరీబోర్డు ఆదేశం మేరకు తాను సమావేశానికి హాజరౌతున్నానని, శాసనసభ్యుల మనస్సులో ఏమివుందో నాకు తెలియదనీ, పార్టీ కేంద్ర నాయకత్వం ఏ నాయకుని పేరు సూచించదని ఆయన అన్నారు.

పటేల్‌తోపాటు వ్యవసాయ మంత్రి శ్రీ ఎం.పి. ప్రకాష్, విద్యామంత్రి శ్రీ ఎం. రమపతి విచ్చేశారు.

రాజకోట సమీప గ్రామంలో కాల్పులు

రాజకోట, ఫిబ్రవరి 16: ఇక్కడికి 45 కి మీ దూరంలోగల హాలెండా గ్రామంలో నిన్న ఉదయం రాళ్ళు దువ్వుతున్న గుంపుపై పోలీసులు కాల్పులు జరిపారు. గుంపు పోలీస్ వాన్, రాష్ట్ర రవాణా బస్‌పై రాళ్ళు దువ్వారు. ఒక కానిస్టేబుల్‌నుండి రైఫిల్ కాజెయ్యాలని ప్రయత్నించారు.

ఎవరూ గాయపడలేదని నగర పోలీస్ కమీషనర్ శ్రీ హీరాలాల్ తెలిపారు. అంతకుముందు పోలీసులు లాఠీచార్జీచేసి, దాన్పగోళాలు ప్రయోగించారు. ఫలితం లేనందువల్ల కాల్పులకు దిగారు.

జాఫ్నా, బాట్టికోలోవాల్లో 9మంది తమిళుల హతం

మద్రాసు, ఫిబ్రవరి 16 : గత రెండు రోజుల్లో శ్రీలంక భద్రతా దళాలు జాఫ్నా, బాట్టికాలోవా జిల్లాల్లో 9మంది తమిళులను చంపాడు. వీరిలో 6 గురు పింఛనుదారులు ఉన్నారు. పింఛనులు పొందాలని క్యూలో నిల్చున్నవారిపై విచక్షణారహితంగా కాల్పులు చేశాడు. ఈ సంఘటన జాఫ్నా కోటవద్దగల సైనికశిబిరంవద్ద జరిగింది. మొన్న బాట్టికోలోవాలోని వెలైచెనైవద్ద ముగ్గురు తమిళులను కాల్చి చంపారు.

బళ్ళారిలో 6గురు దోపిడి దొంగల పట్టివేత

బళ్ళారి, ఫిబ్రవరి 16 : వాలా దోపిడీలలోసంబంధంగలఅంతర్రాష్ట్రీయఅర్య మూరాలీలు అని ఏబదబదే 6గురు దోపిడీ దొంగలను పోలీసులు అరెస్టు చేశారు.

పగలు ఇద్దరుముగ్గురు కలిసిపాడుతూ అడుక్కొంటూ ఇళ్ళుగుడ్డుపెట్టుకొనిరాత్రి దోపిడీ చేసేవారు.

ఇం.కాం. ఫిర్యాదుపై 'దొంగవోటర్'లనిర్బంధం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 16 : తెలుగుదేశంపార్టీ తరుపున దొంగఓట్లు వేశారని ఆరోపిస్తూ కాంగ్రెస్ (ఐ) కార్యకర్తలు ఇచ్చిన ఫిర్యాదును పురస్కరించుకొని అఫ్‌జల్‌గంజ్ పోలీసులు మూడుబస్సుల నిండా ఉన్న యువకులని అదుపులోకి తీసుకున్నారు.

టి. ఎమ్. ఎన్-5316, ఎ. ఎ. ఆర్. 29, ఎ. పి. ఆర్. 9091, నెంబర్లుగల బస్సులను పోలీసులు జప్తు చేసారు. ఈ బస్సులలో ఉన్నవారు ఈ సామియా బజార్‌లో దొంగఓట్లువేసి ముగ్గురు నలుగురుచొప్పున బస్సులో ఎక్కుతుండగా కాంగ్రెస్ కార్యకర్తలు పట్టుకొని పోలీసులకు ఫిర్యాదుచేసారని పి. పి. సి.(ఐ) సంయుక్త కార్యదర్శి శ్రీ వి. హనుమంతరావు విలేఖరులకు తెలిపాడు.

ఈ కార్యకర్తలను తాము పట్టుకున్నప్పుడు వారి వెంట ఉన్న న్యాయశాఖ మంత్రి శ్రీ జి. రాజేశంగౌడ్ పారిపోయారని పలువురు కార్యకర్తలు తెలిపారు.

ఇది ఇలా వుండగా బస్సులలోవున్నవారు మాత్రం విలేఖరులు అడిగినప్పుడు పరస్పర విరుద్ధంగా చెప్పారు.

తాము పికెనిక్ కోసమని కరీమ్‌నగర్ నుంచితెల్లవారుజామున నాలుగుగంటలకు హైదరాబాద్ చేరుకున్నామని కొందరు చెప్పగా మంత్రి రాజేశంగౌడ్ విలిస్తే ప్రచారం కోసం వచ్చామని మరికొందరు చెప్పారు. అయితే తాము దొంగ ఓట్లు వేయలేదని వారు అన్నారు. దొంగ ఓట్లు వేశారా లేదా అనే విషయం దృవపరచుకొనేందుకు వారికి సిరా గుర్తు లేమైనా ఉన్నాయేమో బస్సుల్లో ఎక్కి చూడాలని విలేఖరులు ప్రయత్నించగా పోలీసులు అనుమతించలేదు. బస్సులో ఉన్నవారు దొంగఓట్లు వేసినట్లు నిర్ధారణ చేసుకొనేందుకు వారి చేతులకు గుర్తులు లేవని, కాంగ్రెస్ కార్యకర్తలు ఫిర్యాదులు ఇచ్చినందువల్ల వారిని స్టేషన్‌కు తీసుకొని వచ్చి పేర్లు నమోదు చేసుకుంటున్నామని అఫ్‌జల్‌గంజ్ స్టేషన్ సబ్-ఇన్‌స్పెక్టర్ శ్రీ మల్లారెడ్డి తెలిపారు.

ఎన్నికలకు రెండు మూడు రోజులు ముందు నగరంలో కొత్తగా వాహనాలను అనుమతించకూడదని తాము పోలీస్ కమీషనర్‌ను కలుసుకొని విజ్ఞప్తి చేయగా ఆయన అలాగే అని ఒప్పుకొని ఇవ్వడెందుకు అనుమతించినట్లు అని శ్రీ హనుమంతరావు ప్రశ్నించారు.

బస్సులలో ఉన్నవారిని ఒక్కొక్కరిని వదిలి పెట్టేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు. శ్రీ హనుమంతరావు, మాజీ మంత్రి శ్రీ పి. రామస్వామి పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు బస్సులను చుట్టుముట్టడంతో ఆ ప్రాంతంలో ఉద్రిక్తత నెలకొంది. భారీఎత్తున తెలుగుదేశం రిగ్గింగ్‌కు పాల్పడినందువల్ల ఎన్నికలను రద్దుచేసి తిరిగి పోలింగ్ జరిపేదాక విశ్రమించేదిలేదని ఆయన అన్నారు.

'నన్ను ఓటు చేయనివ్వలేదు': జమున

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 16 : కాంగ్రెస్ (ఐ) నాయకురాలు, ప్రసిద్ధ సినీనటి శ్రీమతి జమునను నిన్న పోలీసులు ఓటు చేయనీయలేదు. ఆమె పోలింగ్ ముగియడానికి 10 నిమిషాలు ముందు గానే పోలింగ్ బూత్‌కు వెళ్ళినా గేటు మూసివేశారు. అప్పుడు తాను పోలీసులతో ఘర్షణపడగా గేటు తెరిచారనీ, లోపలికి వెళ్ళేసరికి టైమ్ అయిపోయిందని చెప్పారు. అయితే అప్పటికి 5 నిమిషాలవ్యవధి ఉన్నదని శ్రీమతి జమున తెలిపారు.

నిన్నఉదయం 9-30గంటలకు తమ పనివారు ఆరుగురు బూత్‌కి వెళ్ళేసరికి ఎవరో వారి ఓట్లు వేశారని వారి ఓట్లు వేయనివ్వలేదని, వారిని పోలీసులు బయటికి గెంటివేశారని కూడా ఆమె చెప్పారు.

వ్యవధి ముందే పోలింగు నిలిపివేయటం వల్ల ఎంతోమంది పోలింగు బూత్ చేరినా వోటు వేయలేకపోయారనీ, అప్పుడు తె.దే. అభ్యర్థి శ్రీమతి రేణుక కూడా బూత్‌వద్దనే ఉన్నారని శ్రీమతి జమున పేర్కొన్నారు.

వెంకటగిరి బస్‌స్టేషన్ నిర్మాణం సాగేదెప్పుడు ?

వెంకటగిరి, ఫిబ్రవరి 16 : ఇక్కడ 1978లో ఆర్. టి. సి. బస్సుడిపో, బస్సుస్టేషన్ నిర్

ప్రకటన

శ్రీ ఆంజనేయ యాత్రా స్పెషల్

7 రోజులు 10 క్షేత్రాలు. డీలక్స్ బస్ టికెట్ 1కి రు.230/-. మహానంది, అహోబిళం, పుటపర్తి, హంపి - విజయనగరం, మంగళగిరి రాం, గోకర్ణం, ఉనగర్, పంచముఖి, మంత్రాలయం, శ్రీశైలం. 22 రాత్రి బస్ బయలుదేరును.

వలయువారు : పూర మదనమోహనరావు, శ్రీదుర్గా క్లాత్ స్టోర్స్, ముదిగంటివారివీధి, సత్యనారాయణపురం, విజయవాడ-11. ఫోన్ : 64186 పి. పి.

సర్టిఫికేటు పోయినది

16.2.86 న వి. ఆనందరావుగారుబీమవరం నుండి విజయవాడకు ట్రైయిన్‌లో వచ్చుచుండగా రామవరప్పాడు–విజయవాడ మధ్యలో తనసూట్‌కేసు పోయినది అందులో కొంతడబ్బు, బట్టలు మరియుతన భార్య పి. శారమ్మయొక్క హైయ్యర్ గ్రేడు టీచరుసర్టిఫికేట్ నెం.3463/56 మరియు 8thStandard సర్టిఫికేట్ రెండు పోయినవి. దొరికినవారు విజయవాడ V టౌను పోలీసుస్టేషన్‌గాని, రైల్వేపోలీసు స్టేషనుగానిఅందజేయప్రార్థించుచున్నాను వి. ఆనందరావురైల్వేహాస్పటల్ విజయవాడ

ఆముదాలవలస, చింతాడ గ్రామీణుల తగాదా గాథ

శ్రీకాకుళం, ఫిబ్రవరి 16 : శ్రీకాకుళం రోడ్ రైల్వేస్టేషన్, పాతఆమదాలవల్ల గ్రామస్థులపై చింతాడ గ్రామప్రజలు జరిపిన దౌర్జన్యం పరితంగా ఇంకాపరిస్థితి ఉద్ధృతంగా ఉండడంతో 144 సెక్షన్ ఈ నెల 25 వ. వరకూ పొడిగించారు.

ఇక్కడికి 8 మైళ్ళదూరంలో గల శ్రీకాకుళం రోడ్డుగా వ్యవహరింపబడుచున్న ఆమదాలవల్ల రైల్వేస్టేషను మెయిలు హాల్టింగువస్తాయిని కల్గియుండడంతో ఆ చుట్టుప్రక్కల పారిశ్రామికంగా అభివృద్ధి పరచాలని తలచారు. అనాటి పెద్దలు. అప్పుడు వారువేసుకున్న బృహత్పథకంలో ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఓవర్‌బ్రిడ్జి ఇంకాఎన్నో. ఎన్నోనో అందుకు పాత ఆమదాలవల్లను ఎంచుకొని ఆ గ్రామప్రజలతో చర్చలు జరిపారు. అందుకే పాతఆమదాలవల్ల ప్రజలు తమ 141 ఎకరముల భూమిని ఒక షరతు మీద ఒప్పుకున్నారు. ఈ భూములను పోగొట్టుకొంటున్న మధ్యులను అక్కడ జరిగేపనుల్లో విధిగా కూలికితీసుకోవాలని షరతుపెట్టారు. ఆ షరతుందు ఒప్పుకొని మొదటతమ141 ఎకరాభూమిని(అప్పటి ప్రభుత్వ తక్కువ ధరకు) ప్రభుత్వం పరం చేసారు. పరితంగా ఆమదాలవల్లలో ఇండస్ట్రియల్ ఎస్టేటు, వెంగళరావు కాలని, గోదౌన్సు ఇంకా ఎన్నింటినో అభివృద్ధి చెందుతుంది. మాటప్రకారం అనాటి నుండి నేటివరకూ పాత ఆమదాలవల్ల ప్రజలే కూలీలుగావ్యవహరిస్తున్నారు. వీరంతా భారతీయ మజదూర్ సంఘం సభ్యులు. వీరికికార్యదర్శి శ్రీ ఐండిరాజారావు. కాగా వి. ఎం. ఎస్. అడ్‌హాక్‌కమిటి అధ్యక్షులు శ్రీ నువ్వాలి సీతారామయ్యయి.

చింతాడ గ్రామప్రజలు వ్యవసాయ కూలీలు. వ్యవసాయం వీరి ప్రధానవృత్తి పాతఆమదాలవల్ల కూలీలకు లోగడ జరిగిన ఒక తగాదాలో వీరి సహకారంకూడా చేసారన్న ప్రతీతి. అందుకు కృతగ్యులైన పాతఆమదాలవల్ల కూలీలు ఎప్పుడైనా చింతాడ నుండి కూలిపనులకువస్తే పెద్దగా పట్టించుకోలేదు. అవి ఆపరాగా తీసుకొని మొత్తం చింతాడకు చెందిన కూలీలవర్గం ఆమదాలవల్లలో కూలీ పనులు చేస్తాం అని దిగడంతో, అల్లర్లు ప్రారంభమయ్యాయి.

దానిలో గొడవలు అధికంకావడం 144 సెక్షన్ విధించడం జరిగింది. అయితే చింతాడ గ్రామప్రజలు తెలుగు దేశంపార్టీ వాళ్ళం అంటున్నారు. వీరికి శ్రీ తమ్మినేని సీతారాంగారి మద్దతుఉండడంతో, పారిశ్రామికవేత్తలు గాని, యజమానులుగాని చింతాడ వారిని పనుల్లోకి రావద్దని చెప్పలేకపోతున్నారు. ప్రస్తుతం పరిపాలనలోఉన్న ప్రభుత్వం. శ్రీ తమ్మినేని సీతారాం ప్రభుత్వ విప్ కావడంతో ఇటు యజమానులు గాని అటు పారిశ్రామిక వేత్తలుగాని చింతాడ కూలీలను కాదనలేక మీలోమీరే తేల్చుకొండి అని నిర్ణయించారు, దాంతో గొడవ ప్రారంభమయింది.

అయితే పోలీసులు రంగ ప్రవేశం చేసి, 144 విధించి పాత ఆమదాలవల్ల కూలీలను రక్షించారు. కాగా పాత ఆమదాలవల్ల ప్రజల్లో ఇంకా భయాందోళనలు తగ్గలేదు. అందువలన ప్రభుత్వం తక్షణం (పార్టీని దృష్టిలోపెట్టుకోకుండా) న్యాయం కొరకు తోడ్పడ్డం కలుగజేసుకొనకపోతే ఎన్నో అవాంఛనీయ సంఘటనలు జరుగుతాయని ప్రజలు. వ్యాపారస్తులు భయపడుతున్నారు. కాగా వీరిలో వీరు రాజీ పడకపోతే ఇరుపక్షాలపైన బైండోవర్ కేసులు పెడతామని పోలీసులు తెలియపడుస్తున్నారు. (క)

పాతబస్తీలోని ధూల్‌పేటలోని ఒక పోలింగ్ కేంద్రంవద్ద వోటు వేస్తున్న శతవృద్ధుడు

సుబ్రహ్మణ్య గ్రామంలో విగ్రహాల చోరి

నెల్లూరు, ఫిబ్రవరి 16 : దొలాయపల్లి మండలం సుబ్రహ్మణ్య గ్రామంలోని సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో దొంగలుపడి కొన్ని దేవతా విగ్రహాలను అపహరించుకు పోయినట్లు తెలిసింది.

ఆ విగ్రహాల విలువ సుమారు రు. 5 వేలు అని అంచనా. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. (వి)

చీరాలలో శ్రీమతి గాంధి విగ్రహం

చీరాల, ఫిబ్రవరి 16 : రెండుపార్టుగ్రంథాలయాల మధ్య వాయిదాలు పడ్డ మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం చివరకు పోలీసు బందోబస్తుతో ప్రశాంతంగా ముగిసింది, చైర్మన్ శ్రీ తులాబండు వెంకటప్పయ్య అధ్యక్షత వహించారు, స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధి శిలావిగ్రహం ప్రతిష్ఠించడానికి ఈ కౌన్సిల్ నిర్ణయించింది. విద్యుద్దీకరణ, మంచినీటి సరఫరాని మిత్తం హైటెన్షన్ విద్యుత్ సరఫరాపై రు. 44690/ మంజూరు కావడింది. మునిసిపల్ పరిధిలోని వివిధ కార్యాలయాలలో స్కూళ్లలోను ప్రస్తుత ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు గారి చిత్రపటాలకై అయ్యేఖర్చును భరించడానికి నిర్ణయించారు. పబ్లిక్, నాన్ పబ్లిక్ వర్కర్స్ సమ్మె దృష్ట్యా 20 నుంచి 30 మంది ఎస్. ఎమ్. ఆర్ లను నియమించుటకు ఈ సమావేశం తీర్మానించింది.

అయ్యావాండ్లపల్లెలో నీటి ఎద్దడి

పీలేరు, ఫిబ్రవరి 16 : పులిచెర్ల మండలం అయ్యావాండ్లపల్లె గ్రామ పంచాయతీలోని హరిజనవాడ సల్లగుట్టపల్లె అయ్యావాండ్ల పల్లెలలో ప్రజలు శీతాకాలంలో కూడా మంచినీటికి యిబ్బంది పడుతున్నారని, ఇక ఎండాకాలం పరిస్థితి చెప్పనలవికాదని, చంద్రగిరి శాసన సభ్యుడు శ్రీ యన్.ఆర్. జయదేవ్ జిల్లా కలెక్టరుకు యిటీవల వ్రాసిన ఒక లేఖలో పేర్కొన్నారు.

ఇక్కడి గ్రామాలలోని మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారంగా మినీ రక్షిత నీటి పథకాన్ని ఏర్పాటుచేయాలని ఆయన లేఖలో కోరారు.

ఇదిలావుండగా అయ్యావాండ్లపల్లె, యర్రావాండ్ల పల్లెలోని రామాలయాలు శిథిలావస్థలో వున్నందున వాటిని పునరుద్ధరించాలని, ఇక్కడ ఒక ప్రాథమిక పాఠశాలను ఏర్పాటుచేయాలని శ్రీబోకల అశోక్‌కుమార్, శ్రీ గోపతి సిద్ధనాగులు కోరారు.

పులిచెర్లలో క్రాంతిపథం

పులిచెర్ల మండల ప్రాంతంలోని చిత్తూరు రోడ్డునుండి అయ్యావాండ్ల పల్లెకు రు. 20 వేలు విలువచేసే 1 కి. మీ. లింక్‌రోడ్డు నిర్మాణానికి, గ్రామీణ క్రాంతిపథం క్రింద చంద్రగిరి శాసన సభ్యుడు శ్రీ యన్. జయదేవ్ యిటీవల ప్రారంభోత్సవం చేశారు. ఈ మండలంలోని రు. 10 లక్షలు విలువ చేసే 95 పనులను ప్రతిపాదించారు.

ప్రారంభోత్సవంలో పులిచెర్లమండల రెవిన్యూ అధికారి శ్రీ నరశింహారెడ్డి. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ ఎస్ ఎం. పీరాన్, పులిచెర్ల మండల తెలుగు దేశం పార్టీ కమిటీ అధ్యక్షుడు శ్రీ ఎల్. మణిమంతనాయుడు, కోశాధికారి శ్రీ బోకల అశోక్ కుమార్, నేతాజి స్టేట్ క్యారెక్టర్ యూత్ స్పోర్ట్స్ శాఖ అధ్యక్షుడు శ్రీ గోపతి సిద్ధనాగులు: తెలుగు దేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీ బాలాజీ రజక సంక్షేమ సంఘం

పీలేరులో నెలకొల్పబడిన స్థానిక మండల శ్రీ బాలాజీ రజక సంక్షేమ సంఘం యిటీవల సమావేశం ఎన్నికలు నిర్వహించారు. సంఘం అధ్యక్షులుగా ఏ. క్రిష్ణమూర్తి ఉపాధ్యక్షులుగా యం. వెంకట నాగులు కార్యదర్శిగా అర్. శ్రీనివాసులు, ఉపకార్యదర్శిగా జి. చిన్నప్ప, కోశాధికారిగా యం. నరశింహులు ఎన్నికైనారు.

కార్యవర్గ సభ్యులుగా ఏ. రెడ్డెప్ప, పి.శంకరయ్య, ఆర్. వెంకట నాగులు, పి. వెంకట్రమణ, జి. పాపన్న జి. క్రిష్టయ్య ఎన్నికయ్యారు. (క)

నాగిరెడ్డిపల్లి ఆరోగ్య కేంద్రం ప్రగతి

కనిగిరి, ఫిబ్రవరి 16 : ఇక్కడికి సమీపంలో గల నాగిరెడ్డి పల్లె ఆరోగ్య కేంద్రం పనితీరు ఇటీవల కాలంలో చాలా వరకుమెరుగుపడిందనిగ్రామీణులు తెలియచేసారు, ఈ కేంద్ర వైద్యాధికారి డాక్టరు పెనల పొన్నూరుశెట్టి, కేంద్ర అభివృద్ధి విషయంలో చూపుతున్న ప్రత్యేక కృషిని గ్రామీణులు అభినందిస్తున్నారు, డాక్టర్లు విధిగా విధులు నిర్వర్తించటం, ప్రజా సంక్షేమ విషయంలో చూపుతున్న శ్రద్ధమూలంగా ఈ కేంద్రానికి గతంలో చెడ్డపేరు తొలగిపోయింది.

జనవరి నెలలో 120 పైగా కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు జరిగాయి, ఏప్రియల్ నెలనుండి డిసెంబరు వరకు గర్భ నిరోధక మాత్రలు, లూపులు,విరోదులు సూదు శాతం విజయవంతంగా పంపిణీ చేసారు, అపరేషన్లు చేయించుకున్నవారికి ఉచితంగా దుస్తుల సౌకర్యం కల్పించామని డాక్టరు పి. పొన్నూరుశెట్టి తెలియచేసారు. కేంద్రంలో క్లినికల్ లేబరేటరీ, నూతన వైద్య పరికరాలు, హెచ్చు మొత్తంలో మందులు, విధులు కల్పించవలసినంతగా అయా గ్రామీణ ప్రాంత ప్రజలు తెలియచేసారు. (వి)

బాపట్ల ఉపాధ్యాయుల నిరాహారదీక్ష

బాపట్ల, ఫిబ్రవరి 16 : స్థానిక ఎ. వి. వి. హైస్కూలు ఉపాధ్యాయిని శ్రీమతి యల్. విజయధారతి అక్రమ సస్పెన్షన్ రద్దుచేసి, మిగతా సమస్యలలో ఒప్పందం కుదిరినప్పటికి అవి ఇప్పటివరకు అమలు చేయనందున ఎ. పి. టి. యఫ్. ఉపాధ్యాయ బృందం డిప్యూటి ఎడ్యుకేషన్ ఆఫీసర్ కార్యాలయం ముందు నిరవధిక నిరాహారదీక్ష ప్రారంభించారు.

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ నింగరాజు రామకృష్ణయ్య శిబిరాన్ని ప్రారంభిస్తూ, ఎయిడెడ్ విద్యాసంస్థలు వ్యాపార కేంద్రాలయినాయని, ఉపాధ్యాయులు, విద్యార్థులు దాండర్ లేబర్‌గా తయారయే ప్రమాదం వుందని కనుక మేనేజ్‌మెంట్లను రద్దువరచి విద్యా సంస్థలను ప్రభుత్వం నడపాలని అన్నారు.

సంస్థ నాయకులు శ్రీ బి. నాయుడమ్మ, ఎ. వి. రామారావు, వై. జి. మస్తాన్‌రావు. శ్రీ చెరుకూరి సుబ్బారావు (యు. పి. టి. యఫ్.)రదితరులు మాట్లాడారు. సర్వశ్రీ కత్తుల వెంకటేశ్వర్లు, వీరముల్లు కోటేశ్వరరావు. యన్. వి. సుబ్బారావు, డి. ఎలీషా, టి. వై. వెంకయ్య నిరాహారదీక్షలోకూర్చున్నారు.

18 మంది ఎన్.సి.సి. కేడెట్ల రక్తదానం

కాకినాడ, ఫిబ్రవరి 16: రామచంద్రపురం వి.ఎస్.ఎమ్. కళాశాలకు చెందిన 6వ ఆంధ్రా నౌకావిభాగం (ఎన్.సి.సి.)కి చెందిన లెఫ్టినెంట్ కమాండర్ శ్రీ వి. శ్రీనివాసతో సహా 18 మంది కేడెట్లు ఇక్కడి ప్రభుత్వ ఆసుపత్రిలో నిన్న రక్తదానం చేశారు. 6వ ఆంధ్రా నౌకా విభాగానికి చెందిన కమాండింగ్ ఆఫీసర్ మేజర్ టి.ఆర్.సుట్టీ ఈ సందర్భంలో అక్కడికి హాజరైనారు. ఆయన వారు తీసుకున్న చొరవను ప్రశంసించి, సమర్పణాభావాన్ని పెంపొందించుకోవాలని ఉద్బోధించారు. (క)

టెక్కలి గ్రామ పంచాయితి

రేఖా నెం. 52/86–ఎ, తేది : 11–2–86

టెండరు నోటీసు

శ్రీకాకుళం జిల్లా, టెక్కలి గ్రామ పంచాయితీకి అవసరమగు షెడ్యూలు దాబాల పరికరములు సప్లయి చేయుటకుగాను సీల్డు టెండర్లు 24–2–86 తేది సోమవారం మధ్యాహ్నము 4 గంటల వరకు టెక్కలి గ్రామ పంచాయితీ కార్యనిర్వహణాధికారి వారిచేగాని, వారి అనుమతి పొందిన వారిచేగానిస్వీకరింపబడి, అదేరోజు సా.4-30గం॥కు హాజరయిన టెండరుదార్ల సమక్షంలో తెరవబడును. సకాలములో రాని టెండర్లు ముందుగా ధరావత్తులు చెల్లించని టెండర్లు అంగీకరింపబడవు. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

షరా :– పిలిచు, క్రాంట్రస్ కంపెనీల అధరైజుడు డీలర్లు తాలూకా టెండర్లు మాత్రం స్వీకరింపబడును.

షెడ్యూలు వివరము

వ. నెం.	వస్తువు వివరము	టెండరు రేటు వేయవలసిన అయిటము	చెల్లించవలసిన ధరావత్తు
(1)	(2)	(3)	(4)
1.	సోడియం వేపరులేంపు 250 w. కండెన్సరు మొదలగు పరికరములతో సహా పూర్తి సెట్టు.	ఒకటి	రూ.పై. 1000-00

[సం.] కె. తవిటయ్య,
కార్యనిర్వాహణాధికారి.

పొగాకు బోర్డు గుంటూరు

(వాణిజ్య మంత్రిత్వ శాఖ – భారత ప్రభుత్వము)

ఆంధ్రప్రదేశ్‌లో వర్జీనియాపొగాకు వేలం-1986

1985వ సంవత్సరం వర్జీనియాపొగాకు అమ్మకములో ప్రవేశపెట్టిన వేలం పద్ధతిని పొగాకు చరిత్రలో నూతన శకముగా పేర్కొనవచ్చును. ఈ పద్ధతివలన రైతులకు తమ అమ్మకములకు సరసమైనధర సకాలములో పైకం ముట్టడం వలన ప్రయోజనము కలిగినది. 1986 సంవత్సరములో కూడ అదే సంధాలో ఫిబ్రవరి 12వ తేదీనుంచి వివిధ తేదీలలో వేలం అమ్మకములు ప్రారంభం కానున్నవి. ఈసందర్భముగా వేలంఅమ్మకములు విజయవంతముగా, సక్రమముగా సకాలములో ముగించుటకు ఈ క్రింది సూచనలను గమనించవలసినదిగా విజ్ఞప్తి చేయడమైనది.

1. బోర్డుచే అనుమతింపబడిన పరిమాణము (Quota) మాత్రమే ఆయా నిర్ణీత తేదీలో మాత్రమే అమ్మకమునకు తేవలయును.
2. సక్రమముగా గ్రేడు చేసిన పొగాకుమాత్రమే వేలంఅమ్మకములలో సరియైన ధర లభించును. సక్రమముగా గ్రేడుచేయని (Mixed) పొగాకు అమ్మకమునకు అనుమతింపబడదు.
3. బేళ్ళు కట్టడానికి ఉపయోగించే పట్టా మరియు దారం బరువు 1 కి.గ్రా మించరాదు.
4. గ్రేడింగుకు సంబంధించిన సలహాలు/వివరములకు మీ మీ ప్రాంత పొగాకు బోర్డు వేలం కేంద్రం అధికారులను సంప్రదించవలెను.

వేలం సకాలములో, శాంతియుతముగా నిర్వహింపబడుటకు పొగాకు బోర్డు నిబ్బంది ఇచ్చు సూచనలను పాటించుట ద్వారా ఈ విధానము విజయవంతముగా కొనసాగుటకు సహకరించవలసినదిగా కోరడమైనది

ఇతర వివరములకు మీ ప్రాంత వేలం కేంద్ర నిర్వహణాధికారులను సంప్రదించండి.

పొగాకు బోర్డు, గుంటూరు.

భూ సేకరణ ప్రకటన

ఆర్. సి. హెచ్. 2-1240/86 తేదీ : 8.2.86.

నమూనా 2-ఎ

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన నెల్లూరుజిల్లా, కావలి మండలం కొత్తవల్లి గ్రామములో ఉన్న భూమి ప్రజాహిత కార్యాలకు అంటే పేదవారికి యింటి నివేశనముల నిమిత్తం అవసరమైనట్లు నెల్లూరు జిల్లా కలెక్టరు వారు భావించినందున 1923 భూసేకరణ (సవరణ చట్టం) 38వ చట్టం ద్వారా సవరించిన విధంగా 1894 భూసేకరణ చట్టములోని 4 వ విభాగపు (1)వ ఉప విభాగంలోని నిబంధనల మేరకు ఆ విషయం గురించి అందుకు సంబంధించిన వారందరి ఎడుక నిమిత్తం ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. నెల్లూరు జిల్లా కలెక్టరు వారు చట్టంలోని 4వ విభాగపు (2)వ ఉప విభాగం ద్వారా లభ్యమైన అధికారాలను వినియోగించేందుకు కావలి మండల రెవిన్యూఅధికారికి, ఆయన సిబ్బందికి, పనివారికి ఇందుమూలముగా అధికారమిస్తున్నారు.

ఆ చట్టంలోని 17 వ విభాగపు (4) వ ఉపవిభాగం క్రింద ఈ విషయంలో సత్వరమే చర్య తీసుకోవాల్సిన అవసరం వున్న దృష్ట్యా నెల్లూరు జిల్లా కలెక్టరువారు చట్టంలోని 5-ఎ విభాగపు నిబంధనలు ఈ విషయానికి వర్తించరాదని ఇందుమూలంగా ఆదేశిస్తున్నారు.

షెడ్యూలు

జిల్లా : నెల్లూరు మండలం : కావలి గ్రామము : కొత్తవల్లి

సర్వే నెం.	భూమి యొక్క వివరము	అనుభవదారు పేరు	భూమి విస్తీర్ణము (ఎ. సెం.)	సాగుభూమి లేక బీడు
210/1-సి2	మాగాణి	మాదాల మల్లయ్య	0-41	సాగు
210/1-డి	"	మాదాల మల్లయ్య	0-49	"
210/1-ఇ	"	మాదాల మల్లయ్య	0-29	"
210-2	"	మాదాల మల్లయ్య	0-75	"
209-3/డి	"	ఓరుగంటి వెంకయ్య	0-30	"
		మొత్తం :	2-24	

(సం.) జన్నత్ హుస్సేన్,
జిల్లా కలెక్టరు, నెల్లూరు.

భూ సేకరణ ప్రకటన

ఆర్. సి. హెచ్. 2-11445/85 తేది: 5-2-86

నమూనా 2-ఎ

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన నెల్లూరు జిల్లా, కొడవలూరు మండలం, గండవరం గ్రామంలో వున్న భూమి ప్రజాహిత కార్యాలకు అంటే పేదవారికి ఇంటినివేశనములని మిత్తంఅవసరమైనట్లు నెల్లూరుజిల్లా కలెక్టరు వారు భావించినందున 1923 భూసేకరణ (సవరణ చట్టం) 38వ చట్టంద్వారా సవరించిన విధంగా 1894 భూసేకరణ చట్టంలోని 4వ విభాగపు (1)వ ఉపవిభాగంలోని నిబంధనల మేరకు ఆ విషయం గురించి అందుకు సంబంధించిన వారందరి ఎడుకనిమిత్తం ఇందుమూలంగా నోటీసు యివ్వడమయింది. నెల్లూరు జిల్లా కలెక్టరువారు చట్టంలోని 4వ విభాగపు (2)వ ఉప విభాగం ద్వారా లభ్యమైన అధికారాలను వినియోగించేందుకు కొడవలూరు మండల రెవిన్యూ అధికారికి, ఆయన సిబ్బందికి, పనివారికి ఇందుమూలంగా అధికారమిస్తున్నారు.

ఆ చట్టంలోని 3వ విభాగపు (సి) ఉపవిభాగం క్రింద నెల్లూరు జిల్లా కలెక్టరు వారు కొడవలూరు మండల రెవిన్యూ అధికారిని ఆ చట్టంలోని 5—ఎ విభాగం క్రింద కలెక్టరు కర్తవ్యాలను నిర్వర్తించేందుకు ఇందుమూలంగా నియమిస్తున్నారు.

షెడ్యూలు

జిల్లా : నెల్లూరు మండలము : కొడవలూరు గ్రామం : గండవరం మజరా పెయ్యలపాలెం

సర్వే నెం.	భూమి యొక్క వివరము	అనుభవదారు పేరు	భూమి విస్తీర్ణము (ఎ. సెం.)	సాగుభూమి లేక బీడు
16/8	మెట్ట	1. కర్తం చంద్రశేఖరరెడ్డి	1-74	బీడు
		2. చిర్రా వెంగురెడ్డి		
		3. కర్తం చెంచురామిరెడ్డి		
		4. పొనలా రమణారెడ్డి		
		5. పొనలా గోపాలరెడ్డి		
		6. పొనలా శేషురెడ్డి		
		7. అనం రమణారెడ్డి		
		8. కోసుల వెంకటశేషయ్య		
		9. కరెడి హజరత్‌రెడ్డి		
		10. పిట్టు రంగారెడ్డి		
		11. పిట్టు రామిరెడ్డి		
		12. పిట్టు పుల్లారెడ్డి		
		13. పిట్టు వెంకటరెడ్డి		
		14. పిట్టు శేషారెడ్డి		
		15. వానుల కోటయ్య		
		16. వానుల పెదపిచ్చయ్య		
		17. కరెడి రమణారెడ్డి		
		మొత్తం :	1-74	

[సం.] జన్నత్ హుస్సేన్,
జిల్లా కలెక్టరు, నెల్లూరు.

హైదరాబాద్ కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా హనుమిగుడాలోని ఒక పోలింగ్ కేంద్రం ముందు వోటు వేయడానికి బారులు తీర్చి నిలిచి వున్న స్త్రీలు, పురుషులు

శ్రీభ్రమరాంబమల్లికార్జునస్వామిదేవస్థానం

శ్రీశైలం-518 101 – కర్నూలు జిల్లా

టెండరు నోటీసు

ఆర్. సి. నెం. ఇ1/4073/86 తేది : 11–2–1986

ఈ క్రింద తనవరచిన పనులకు అనుభవజ్ఞులైన దేవస్థానం రిజిష్టర్డ్ సివిల్ కంట్రాక్టర్లు నుండి శ్రీశైల దేవస్థానం కార్యనిర్వహణాధికారి గారిచే సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

వ. సంఖ్య	పని వివరము	అంచనా విలువ రూ.	ధరావత్తు సొమ్ము రూ.	టెండరు షెడ్యూలు ఖరీదు రూ.	పని పూర్తి చేయవలసిన కాలం	కంట్రాక్టు సమానా
1.	దేవస్థానం పరిధిలో ఉన్న ప్రయివేటు సత్రములకు రోడ్లు వేయుట	1.28 లక్షలు	3,200/-	75/-లు	3 నెలలు	క్లాసు-4 ఆ పైన
2.	శ్రీశైలంలో ప్రయివేటు సత్రములకు మైన్ డ్రైనేజి ఏర్పాటు చేయుట	1.15 లక్షలు	2,375/-	75/-లు	4 నెలలు	క్లాసు-4 ఆ పైన
3.	దార్మింటరీ పైపు సత్రం నిర్మాణం	8.57 లక్షలు	21,425/-	100/-లు	8 నెలలు	క్లాసు-3 ఆ పైన
4.	కర్నూలులో దేవస్థానం సత్రంపై మొదటి అంతస్తు నిర్మాణం	3.09 లక్షలు	7,725/-	75/-లు	6 నెలలు	క్లాసు-4 ఆ పైన
5.	పవళింపుసేవ మందిరమునకు పడమర వైపున గల ఓపెన్ హాలును అభివృద్ధిపనులుచేయుట	39,000/-	988/-	75/-లు	3 నెలలు	క్లాసు-5 ఆ పైన
6.	దేవస్థానం కాటేజీలకు ఇనుప గ్రిల్సు వేయుట	30,000/-	750/-	75/-లు	2 నెలలు	క్లాసు-5 ఆ పైన
7.	దేవస్థానం కాటేజీల కిటికీలకు డైమండ్ మెష్ వేయుట	30,500/-	765/-	75/-లు	2 నెలలు	క్లాసు-5 ఆ పైన
8.	దేవస్థానంనకు సంబంధించిన మోటార్లు, సీలింగు ఫ్యాన్లు రిపైండింగు చేయుట	25,000/-	700/-	30/-లు	31-3-87 వరకు	క్లాసు-5 ఆ పైన

టెండరు షెడ్యూలు కొరకు దరఖాస్తులు ది. 26-2-1986వ తేదీ వరకు స్వీకరించబడును. టెండరు షెడ్యూల్సు తేది.1-3-1986మరియు2-3-1986వ తేదీలలో జారీచేయబడును. పూర్తిచేసిన టెండర్లు 4-3-1986వ తేదీ సాయంకాలము 4-00 గంటల వరకు స్వీకరించబడి, అదే రోజు సాయంకాలము 4-15 గంటలకు హాజరుగా ఉన్న టెండరుదార్లు సమక్షమున కార్యనిర్వహణాధికారిగారిచే గాని లేక వారి అనుమతి పొందినవారిచే గాని తెరవబడును. ఇతర వివరములకు దేవస్థానము కార్యాలయములో సంప్రదించవచ్చును. ఏ కారణము తెలుపకయే ఏ టెండరునైనా పాక్షికముగా గాని లేక పూర్తిగా గాని తిరస్కరించు అధికారము కార్యనిర్వహణాధికారిగార్కి కలదు.

(సం.) పి. నాగిరెడ్డి,
కార్యనిర్వహణాధికారి.

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు : 1938-1972.

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబునకగు దా
వొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్
[మహాభారతము]

గంటల పంచాంగం

శ్రీ క్రోధన నామ సం. మాఘమాస శు. అష్టమి : సోమవారం

1986వ సం. ఫిబ్రవరి 17 : సోమవారం. శు. అష్టమి : వ. 2-45. కృత్తిక : వ. 1-13. వర్జ్యం : లేదు.

1986 వ సం. ఫిబ్రవరి 18: మంగళవారం. శు. నవమి : సా. 5-16. రోహిణి: సా.4-12. వర్జ్యం: ఉ. 7-12 మొదలు 9-00 వరకు. రా. 10-24 మొదలు 12-10 వరకు.

శ్రీ క్రోధనామ సం. మాఘమాస శు. అష్టమి : 17-2-1986 సోమవారం



మానసిక రుగ్మతవల్ల ఏర్పడగల శారీరక రోగాలు

గతవారం వ్యక్తిత్వ మార్పులను గురించి తెలుసుకొన్నాము.

మానసిక రోగాలు ఉన్నవారికి కొన్ని శారీరక రోగాలు వచ్చే అవకాశం ఉంటుంది. శరీరంలో శారీరక(సిమటల్), మానసిక (మెంటల్), సాంఘిక (సోషల్) మొదలయిన కారణాలవల్ల రోగాలువస్తూఉంటాయి. అయినా ఇవి విడి విడిగా మాత్రమేగాక, సమష్టిగా రోగాలను కలుగజేయవచ్చును. ఒకదాని మూలంగా మరొక్కటి వచ్చే అవకాశాలు చాలా ఉన్నాయి.

మానసిక చికాకు, ఆందోళన, "టెన్షన్" ఎక్కువైనప్పుడు రక్తపుపోటు ఎక్కువ అవుతుందనీ, హృదయస్పందన, ఊపిరి, జీర్ణకోశంలో మార్పు లేర్పడ కాయని కొన్ని దశాబ్దాలక్రితమే కనుగొనటం జరిగింది. అలాగే శారీరకరోగాలు ఉన్నవారికి మానసిక రుగ్మతలు. ఈ రెండూ ఉన్నవారికి సామాజికంగా గుర్తింపులేకపోవటం, అలాగే సామాజిక అలజడుల్లవల్ల మానసిక, శారీరక రోగాలు రావటం పరిపాటి. ప్రస్తుతం మానసిక రోగాలవల్ల ఏర్పడే ఇతర రోగాలను గురించి తెలుసుకొందాము.

చర్మరోగాలు :

పుట్టుకలో చర్మము, నరాలు ఒకే భాగమంచి ఉత్పన్నమవటంవల్ల ఈ రెండింటికీ చాలా దగ్గర సంబంధం ఉంటుంది. ఎక్కువ చమట, చర్మంలో దద్దుర్లు, జుట్టు ఊడటం, మొదలయిన వాటికి మానసిక రోగాలకీ సంబంధం ఉంటుందని ప్రస్తుత అభిప్రాయం.

కండరాల, ఎముకల రోగాలు :

అంగాడు, భయంవల్ల కండరాలు ఎక్కువ వటుత్వాన్ని పొందుతాయి. "టెన్షన్" రావటంవల్ల తలనెప్పి రావటం అందరికీ తెలిసిందే.

కీళ్ళవాపులు (రుమటాయిడ్ ఆర్థైటిస్). మానసికరోగంవల్ల ఎక్కువవుతుంది. టెన్షన్ పోవటానికి శారీరక వ్యాయామం చాలా అవసరం.

ఊపిరితిత్తులలో ఎగఊపిరి, ఆస్తమా వంటి రోగంవల్లనూ మానసిక రోగాల వలన వస్తాయని దాదాపు అంగీకరించ బడిన విషయం.

అలాగే ముక్కులోనుంచి అస్తమానూ నీరు కారటం

హృద్రోగాలు :

హృదయస్పందనలో మార్పులు, రక్తపుపోటు అధికం అవటం మొదలయినవన్నీ మానసిక రోగంలో సహజం.

అణచిపెట్టుకొన్న ఆందోళన, చికాకు, టెన్షన్, కోపం మొదలయిన వాటివల్ల రక్తపుపోటు అధికం అవుతుంది.

ఛాతీనెప్పి, హార్ట్‌అటాక్ మొదలయిన వన్నీ మానసిక చికాకులు గలవారికి రాగల లక్షణాలే!

జీర్ణకోశ రోగాలు :

మానసిక చికాకులుఉన్న కొందరు అధిక ఆహారాన్ని తీసుకొని లావు అవటం, మరికొందరు మానసిక వ్యధ-డిప్రెషన్ మూలంగా ఆహారమే తీసుకోక చిక్కిపోవటం జరుగుతుంది. ఆకలి లేమి, వాంతులు, మొదలయిన లక్షణాలు వీరిలో కనబడే అవకాశం ఉంటుంది.

కడుపులో పుండు ఏర్పడటానికి మానసిక ఆందోళన తప్పకుండా కారణం అవుతుంది.

కొందరికి అంగాడు ఉన్నప్పుడు మల విసర్జన, మూత్ర విసర్జన జరుగుతుంది. అల్సరేటివ్ కొలైటిస్ అనే పెద్దప్రేవులో పుండ్లు ఏర్పడే రోగంకూడా మానసిక రోగమేనని ప్రస్తుత అందన!

మానసిక రోగులు లైంగిక చర్యలో మామూలు వారిలాగా పాల్గొనలేరు. గత వారంలో వివరించిన లైంగిక విపరీతాలు మానసిక రోగ లక్షణాలు.

మధుమేహం మానసిక చికాకులవల్ల ఏర్పడే అవకాశం ఉంటుంది. అలాగే అతి స్థౌల్యంకూడా మానసిక రోగ లక్షణమే!

-డా. కె. వెంకటేశ్వరరావు



9 వ సర్గ

ఏవమ్ముక్తాతుపా కన్యా కృతాంజలి రథబ్రవీత్
ఆత్మప్రభావేన మునే! జ్ఞాతుమర్హసి మే మతమ్ 19
కింతుమ్యా విధి బ్రహ్మర్షే! కాసవాప్తి రుతాగతాం
కైకసీనామ వాచ్యాహం శేషంత్వం జ్ఞాతుమర్హసి. 20

ముని ప్రశ్నలు విని ఆ కన్య కృతాంజలియై అన్నారి.

మునీంద్రా! నా పరమాచారం ఆత్మప్రభావముచే తెలుసుకోగలవు అయినా అడిగావు కనుక చెప్తున్నాను. తండ్రి ఆజ్ఞ వనపరించి నీ సన్నిధికి వచ్చాను. నా చేత కైకసి, ఇక జరిగిన విషయమంతా మన్నీ నీ శక్తిచే తెలుసుకో!

(సశేషం)

అయోధ్య రామునికి బంధవిముక్తి

ఫిబ్రవరి 1న తేదీన అయోధ్య పుర ప్రజల ఆనందానికి అవధులులేవు. సరయూనది తెరటాలు ప్రజల ఆనంద ఉద్వేగాన్ని చూడటానికి ఉవ్వెత్తున ఎగిసాయి. ప్రజలు వీధులలో ఆనందతాండవం చేశారు. బజారులన్నీ రోజా పూలరేకులతో నిండిపోయాయి. ఇంతటి ఆనందోత్సాహాలకు కారణం అరోజున జిల్లా సెషన్స్ జడ్జి యిచ్చిన తీర్పు.

35 సంవత్సరాలుగా తాళంవేయబడిన శ్రీరామ జన్మభూమి ఆలయం తలుపులు తెరవవలసిందిగా జడ్జి శ్రీ కృష్ణమోహన్ పాండే ఆదేశించారు. న్యాయవాది శ్రీ ఉమేష్ చంద్రపాండే దాఖలుచేసిన పిటిషన్‌పై జడ్జి పాత రికార్డులను తిరగవేసి, భక్తులు ఆలయంలో ప్రవేశించరాదని రికార్డులలో ఎక్కడా లేదని స్పష్టంచేశారు. కోర్టు తీర్పుతో వివాదంలోవున్న శ్రీరామ జన్మభూమి వ్యవహారం కొత్తమలుపు తిరిగింది. అయితే స్థలం ఎవరిదనే విషయంపై హైకోర్టు తీర్పు యివ్వవలసి వుంది. ఆ తీర్పు ఎప్పుడు వచ్చినా, శ్రీరాముడు బంధవిముక్తుడయ్యాడనే ఆనందం రామభక్తులను ఉక్కిరిబిక్కిరి చేసింది. శ్రీరాముని అరణ్యవాసం ఇక ముగిసినట్లేనని భావిస్తున్నారు.

శ్రీరామ జన్మభూమిపై వివాదం ఈనాటిది కాదు. 450 సంవత్సరాల క్రితం మొగలుల దండయాత్రతో ముడిపడిన సమస్య యిది.

పురాణాలలో రామజన్మభూమిగా ఈ ప్రదేశం పేర్కొనబడింది. క్రీస్తు పూర్వం 100 సంవత్సరాలక్రితం విక్రమాదిత్యుడు ఆలయ పునర్నిర్మాణం చేశాడని ప్రతీతి.

1528లో చిత్తూర్ రాజయిన రణసంగ చేతిలో బాబరు పరాజితుడై అయోధ్య సమీపంలో విడిదిచేశాడు. అయోధ్యనుద్వంసంచేయవలసిందిగా జలాల్‌షా, క్వాజాక్‌జల్ అబ్బాస్ అనే వజీరులు బాబరుకు సలహా యిచ్చారు. మొగల్ సైన్యం అయోధ్యను ధ్వంసం చేసింది. రామ జన్మభూమి ఆలయాన్ని నేలమట్టం చేసింది. అయోధ్యరక్షణకు హిందూ రాజులు చేసిన పోరాటం విఫలమైంది. ఆ పోరాటంలో వేలాదిమంది తమ ప్రాణాలను బలియిచ్చారు. ఆలయ శిథిలాంపై మసీదు నిర్మింపచేశాడు బాబరు.

ఆలయాన్ని ధ్వంసంచేసి, ఆ ప్రదేశంలో మసీదు నిర్మించినట్లు బాబరు స్వయంగా "బాబర్‌నామా"లో వ్రాసుకున్నాడు. అదే "బాబరి మసీదు"గా పిలువబడుతోంది.

అన్యాయంగా ఆక్రమించిన ప్రదేశంలో మసీదు నిర్మించరాదనీ అక్కడ జరిపే ప్రార్థన అల్లాకు ప్రతిపాత్రం కాదనీ ప్రవక్త మహమ్మద్ చేసిన అదేశాన్ని చాలమంది ముస్లింపాలకులు పాటించ లేదు.

బాబరు కాలంనుండి రామ జన్మభూమి విముక్తికై 76 యుద్ధాలు జరిగినట్లు చారిత్రకాధారాలు లభ్యమవుతున్నాయి. 1530లో హన్‌స్వార్ రాణి జయరాజ్ కుమారి 3 వేలమంది స్త్రీదళంతో కదలివచ్చి, ఆ ప్రదేశాన్ని స్వాధీనం చేసుకుంది. కానీ చివరకు మొగల్ సైన్యం చేతిలో ఆమె ఓడిపోయింది. రణభూమిలోనే ప్రాణాలు విడిచింది.

ఈ వ్యవహారంలో అక్బర్ కొంత ఉదారత ప్రదర్శించాడు. మసీదుకు ముందుభాగంలో వేదిక నిర్మించుకొని, శ్రీరాముని ప్రతిష్ఠించుకొనడానికి అనుమతించాడు. ఔరంగజేబు హయాంలో సమస్య మళ్ళీ మొదటికి వచ్చింది. రషీద్‌ఖాన్ అనే సేనాని నాయకత్వంలో మొగల్ సైన్యం అయోధ్యను ముట్టడించింది. హిందూ రాజులు సంఘటితులై మొగల్ సైన్యాన్ని ఓడించారు. రామ జన్మభూమినిస్వాధీనంచేసుకున్నారు. ఔరంగజేబు 1664లో తిరిగి తన సైన్యాన్ని అయోధ్యకు పంపాడు. అయోధ్య వీధులన్నీ రక్తంతో తడిసిపోయాయి. రామజన్మభూమి మొగల్ సైన్యం హస్తగతమైంది.

1857 హిందూ, ముస్లింల సభ్యతకు సంకేతం. ఆ సంవత్సరం అందరూ ఏకమై బ్రిటిష్ సామ్రాజ్యంపై తిరుగుబాటు చేశారు.

"బాబరి మసీదు" గావున్న శ్రీరామ జన్మభూమిని హిందువులకు అప్పగించ వలసిందిగా ముస్లిం విప్లవ వీరుడు అమీర్ అలీ పిలుపునిచ్చాడు. అయోధ్యప్రాంత ముస్లింలు అంతా ఆ పిలుపును హర్షించారు. అయితే హిందువులు, ముస్లింలమధ్య కుదిరిన ఒప్పందాన్ని బ్రిటిష్‌వారు ఆమోదించలేదు. ముస్లిం నాయకుడు అమీర్ అలీని, హిందూ నాయకుడు బాబా రామచంద్రదాసును రాజద్రోహ నేరంక్రింద అరెస్టుచేశారు. 1858 మార్చి 18న వారిద్దరినీ రామ జన్మభూమి సమీపంలో చింతచెట్టుకు వ్రేలాడదీసి కాల్చి చంపారు.

హిందువులు రామజన్మభూమి ప్రాంతానికి వెళ్ళరాదని బ్రిటిషువారు నిషేధించారు.

1949లో ఈ వ్యవహారం కోర్టుకు ఎక్కింది. శాంతికి భంగం వాటిల్లుతుందనే కారణంతో జిల్లా మేజిస్ట్రేట్ శ్రీ కె. కె. నాయర్ ఆ ప్రదేశాన్ని ప్రభుత్వ స్వాధీనంలోకి తీసుకున్నారు. భక్తులకు సహాయపడే విధిత్తం ప్రభుత్వమే ఒక పూజారిని నియమించింది. పూజారితప్ప ఎవరూ లోన ప్రవేశించడానికి వీలులేదు.

1970 తరువాత పురావస్తుశాఖ వారు వివాదాస్పదమైన ఈ ప్రదేశంలో త్రవ్వకాలు జరిపారు. త్రవ్వకాలలో అనేక విగ్రహాలు, ఆలయ స్తంభాలు బయల్పడ్డాయి. ఆలయ శిథిలాలమీదనే మసీదు నిర్మాణం జరిగిందనడానికి ఈ ఆధారాలు బలమిచ్చాయి. అంతేగాక మసీదులో వున్న 12 స్తంభాలపై హనుమంతుని మూర్తులు ఇప్పటికీ దర్శనమిస్తాయి.

ఎళ్ల గడిచినా కోర్టులో వివాదం పరిష్కారం కానందున రామ జన్మభూమి విముక్తికోసం అనేక సంస్థలు ఉద్యమించాయి. విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో రామజన్మభూమి ముక్తి యజ్ఞ సమితి 1984 సెప్టెంబరు- అక్టోబరులలో బీహార్‌లోని సీతామర్షినుండి లక్నోవరకు పెద్ద రథయాత్ర నిర్వహించింది. ఈ రథయాత్రకు కొన్నివోట్ల ముస్లింలుకూడా స్వాగతం పలకడం విశేషం. ఉడిపిలో ఇటీవల జరిగిన "ధర్మసంసద్" వచ్చే శివరాత్రిలోగా రామజన్మభూమిని విముక్తం చేయాలని ప్రభుత్వాన్ని హెచ్చరించింది. మదురలోని శ్రీకృష్ణ జన్మభూమిని, కాశీలోని ప్రాచీన విశ్వేశ్వర ఆలయాన్ని కూడా హిందువులకు అప్పగించాలని ధర్మాచార్యులు విజ్ఞప్తి చేశారు.

శ్రీరామ జన్మభూమి వ్యవహారంపై అనూహ్యమైన రీతిలో కోర్టుతీర్పు రావడం అందరినీ సంభ్రమాశ్చర్యాలలో ముంచెత్తింది. "రామ జన్మభూమి" హిందూ - ముస్లింలను విడదీసే ఘర్షణ వేదికగా కాక, అమీర్ అలీ, రామచంద్రదాస్‌ల ఆశయానికి అనుగుణంగా సఖ్యతా చిహ్నం కాగలదని ఆశిద్దాం.

-యం. యల్. రెడ్డి

ధ్వని కాలుష్యం

అయ్యా, ఎట్టకేలకు మా శ్రీకాకుళం కూడ నాగరికతగల పట్టణం కాబోతోంది. ఇంతకాలంగా మీరు బస్టాండుకి వెళ్ళినా, మార్కెట్‌కి వెళ్ళినా, రహదార్లకూడలిలో చూసినా, ఒక పద్ధతి, నిబంధనలేని ట్రాఫిక్ తారసపడేది. బస్టాండులో బస్సులు, రిక్షాలు, ఆమ్నాలబళ్ళు ఒక రూలు, పైము లేకుండా అడ్డదిడ్డంగా, గందరగోళంగా ఉండి ప్రయాణీకులని నానా ఇబ్బందులకు గురిచేస్తుండేవి. బస్టాండ్‌లోనూ, మార్కెట్‌లోనూ కూడా అందరికంటే శీఘ్రగురయ్యేవాడుపాడులే. అందరి నిర్లక్ష్యానికిబలై అసౌకర్యంతో గిజగిజ లాడేది పౌరులే. రహదార్లకూడలిలోనూ, రోడ్లుమీద, ఎటునుంచి ఏ రకం ఏ వాహనంతో ఎప్పుడొస్తాయో? ఎలా మళ్ళుతారో ఏ ప్రమాదం ఏ క్షణాన జరుగుతుందో ఎవరికీ తెలియని దుస్థితి.

అసలిక్కడ పోలీసు వ్యవస్థ అంటూ ఒకటి ఉందా? అని ప్రశ్నించుకునే పౌరులకు ఇన్నాళ్ళకు "ఉంది" అనే సమాధానం లభించింది. కొత్త పోలీసు సూపరింటెండెంట్ యువకుడని విన్నాం. ఇది ఆయన చలవే అని తెలుస్తోంది. రహదార్లలో సరిహద్దులు పాటించడం ప్రారంభమైంది. శ్రీకాకుళం (అ)నాగరికుల రోడ్లుమీద "ఆగడాలు" తగ్గుముఖం చూపించేయి. ట్రాఫిక్ నిబంధనలు అమలు జరుగుతున్నట్టు కనిపిస్తోంది. జులాయి బృందాల వెర్రితలలు, వ్యవహారాలు తగ్గినట్టున్నాయి. కొత్తసూపరింటెండెంట్ గారుమరోపుణ్యం కూడ కట్టుకుంటేబాగుంటుంది మా శ్రీకాకుళం నాగరికుల జీవితాలు ప్రశాంతంగా గడవడానికి.

ఈ పట్నంలో మైకు రాక్షసుల వికటాట్టహాసాలకూ, మరణ మృదంగాలకూ హద్దూపద్దూలేదు. పుట్టినరోజు మొదలుకుని, తద్దినాల వరకూ మైకులే. పగలూ లేదు, రాత్రీలేదూ, ఎండాలేదూ, వానా లేదూ, ముహూర్తాల సీజనని అంతకంటే లేదు. సంవత్సరమంతా ఈ మైకురాక్షసుల విలయతాండవమే. విద్యార్థుల పరీక్షలు దగ్గరపడుతున్నాయన్న బాధలేదు. ముసలీ, ముతకా, రోగిష్టుల గురించి సానుభూతి లేదు. నిత్యమూ రాక్షసంగా ప్రాణాంతకమైన, ప్రళయధ్వనియంకరమైన మాటలూ పాటలూ మ్రోగవలసిందే.

దీన్ని అరికట్టాలి. ఈ "ధ్వని కాలుష్యం" తగ్గాలి. ఎవరు మైకు పెట్టాలన్నా పోలీసు వ్యవస్థ అంగీకారం వుండాలి. ఆ అంగీకారం పొందే ముందు ఏ తేదీన మైకు పెడతారు? ఎందుకు పెట్టాలి? ఎంతకాల వ్యవధిలో ఉపయోగిస్తాడు? అనేది తేలాలి. తరువాత దీనికి పోలీసు వ్యవస్థ లైసెన్సు ఇవ్వాలి. ఇచ్చేముందుధ్వనివరిమితి(వాల్యూమ్)ని కూడా వారే నిర్ణయించాలి. అలాగే ప్రతీ దుకాణంలోనూ ఎవరిష్టం వచ్చినట్లు వాళ్ళు మైకులు పెట్టడానికి వీలులేకుండా ఒక నియమ నిబంధనలూ, లైసెన్సింగ్ పద్ధతి, పోలీసు వ్యవస్థ అనుమతి అవసరం.

ఇవన్నీ అమలు చేసినాడు శ్రీకాకుళం పట్టణం నాగరికుల జీవనానికి తగిన పట్టణం అవుతుంది. అవాలని ఆశిద్దాం.

చక్రపాణి, 5-6-30, కానుకుర్తి వారిగేటు, శ్రీకాకుళం-532001

ఏది జాతీయపార్టీ?

అయ్యా, నేడు మన రాజకీయ పార్టీల పరిస్థితి చూస్తుంటే అన్నీ ప్రాంతీయ పార్టీలుగా తయారైనాయి జాతీయపార్టీలు అనే కాంగ్రెస్, జనత, బి.జె.పిలు ప్రాంతీయ పార్టీలులాగా ప్రవర్తిస్తున్నాయి. కర్నాటక రాష్ట్ర శాఖ పార్టీల వారు తెలుగుగంగ వలన తమకు అన్యాయం జరుగుచున్నది అని వాదిస్తుంటే అదే పార్టీలకు చెందిన ఆంధ్ర రాష్ట్రం వారు తమకు న్యాయంకలగాలని వాదిస్తున్నారు. తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఈ జాతీయ పార్టీలు ప్రాంతీయ పార్టీలుగా దిగజారుచున్నాయి. మొన్నటి పార్లమెంటు ఉప ఎన్నికలలో గెలిచిన అభ్యర్థులు మార్క్సిస్టుసభ్యుడుబెంగాలీలో జనతా సభ్యులు వరియా. ఉర్దూలోనూ ప్రమాణస్వీకారం చెయ్యటం ప్రాంతీయ భాషాభిమానం కాదా? రాష్ట్ర శాసన సభ్యులు తమ ప్రాంతీయ భాషలో ప్రమాణస్వీకారం చేసినా అర్థం వుంది కాని జాతీయ పార్టీల పార్లమెంటు సభ్యుడై ప్రాంతీయపార్టీ సభ్యుడిగా ప్రవర్తించటం సిగ్గుచేటు.

దాడిగ వెంకట్, స్నేహ నగర్, దురెళ్ళగూడెం. (వ.గో.)

లేఖలు లేఖలు లేఖలు లేఖలు లే **లేఖలు** లు లేఖలు లేఖలు లేఖలు
లేఖలు లేఖలు లేఖలు లేఖలు లే లు లేఖలు లేఖలు లేఖలు

నూలు ఎగుమతి అనర్థకం

అయ్యా, లోక్‌సభలో జవుళిశాఖామంత్రి ప్రస్తుతము మన దేశము ఎగుమతిచేస్తున్న 5 లక్షల బేళ్ళ పత్తికితోడుగా నూలును కూడా ఎగుమతి చేయాలని యోచిస్తున్నట్లు తెల్పినాడు. దేశంలో నేడు ప్రత్తిఉత్పత్తి మన అవసరాలకు మించియున్నందున, విదేశీమారక ద్రవ్యాన్ని సంపాదించటానికి ఎగుమతి చేయడం మంచిదేగాని, నూలు ఎగుమతి చేయడం సమంజసం కాదు. యిది కేవలము తమ నూతన జవుళి విధానాన్ని బలవడ్డుకొనుటకుచేసే ప్రయత్నంలో ఒకటియే తప్ప మరేమీ కాదు. ప్రభుత్వం క్రొత్త టెక్స్‌టైల్స్ పాలసీలో క్రమేణా దేశంలో వినియోగించే వస్త్రమునకు నూలు వాడకమును తగ్గించి, కృత్రిమ నూళ్ళను విరివిగా ప్రవేశపెట్టాలనేది ప్రధానోద్దేశ్యం. ఇదే పదే పదే నొక్కి చెపుతున్నది కూడా, జవుళి పారిశ్రామిక వేత్తలు, కార్మికులు కార్మిక నాయకులు, చేనేతవాడు. చేనేత నాయకులుతొలిపరిక్రమలో అనుభవంగడించిన అనేకమంది పెద్దలు ఈ ప్రభుత్వతొలి విధానాన్నిపూర్తిగా వ్యతిరేకించుచున్నను ప్రభుత్వం తమ మొండివైఖరిని మార్చుకొనుటలేదు. చేనేతపరిశ్రమకు కావలసిన నూలు, సక్రమముగా నాణ్యమైనది సరసమైన ధరలకు లభించుట లేదు. నేడు నూలు ధరలు పెరిగిపోతున్నందున చేనేత వస్త్రము గిట్టుబాటు ధర అధికమై మార్కెట్టులో విడుదల కావటం లేదు. కేంద్రం ప్రతిరాష్ట్రంలోను చేనేత పారిశ్రామికులకు చౌకగా నూలుసరఫరా చేయుటకు నూలు డిపోలను తెరుస్తామని సంకల్పం అయినాయింతవరకు ఆ తలంపే లేదు. యీ విధంగా ప్రభుత్వం అవలంభించుచున్న చర్యలు చూస్తే హెచ్చుగా నూలును ఉపయోగ పెట్టుటనే చేనేత కార్మికులు నూలు బట్టల మిల్లుల, మర మగ్గాల కార్మికులు 4 కోట్ల మందిని నిరుద్యోగస్థుల పాలు చేయదలిచిందా అనే ఆందోళన ప్రతివారికి కలుగుతున్నది.

యిక అట్టి ఆలోచనలు చేయుట ప్రభుత్వం జవుళి విధానాన్ని పునర్యోచన పునరాలోచించుట ఎంతైనా శ్రేయోదాయకం.

రామనాథం జగన్మోహనరావు, మేనేజరు, భట్టిప్రోలు చేనేత సహకార సంఘం, భట్టిప్రోలు.

దినఫలం

17-2-1986 సోమవారం శకః సం॥ 1907 - మాఘం - 28

మేషం
ఏమనుకొంటే ఏంలాభం? మీరు వ్యాపారవిషయంలో హుషారుగా యత్నించాలి. వ్యవహారంలో ఎంత జాగ్రత్త వహిస్తే అంత మేలు. రాబడి అంతంత మాత్రమే.

వృషభం
అయోజాలు పెరుగుతుంది. అనుకొన్న వ్యవహారం విజయవంతం. ఆరోగ్యమందు వృద్ధి ఉంటుంది. అప్రయత్నలబ్ధి కొందరకు చెప్పవచ్చు.

మిథునం
క్రొత్త స్నేహం లభ్యంకానున్నది. అధికారమందు పెంపు చేకూరుతుంది. అలవాటుగా చేసే పనియందు విముఖత ఏర్పడుతుంది. కుటుంబ తగాదా రాగలదేమో!

కర్కాటకం
సజ్జన స్నేహం ఏర్పడుతుంది. వ్యాపారరీత్యా కొందరకు అభివృద్ధి. కొందరకు ప్రయాణం చెప్పదగిన దినం. వయోవృద్ధులకు ఆరోగ్యభంగం, గ్రహించాలి.

సింహం
మీ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూచుకోవాలి. "అర్థాష్టమ" శని ఏరోజు ఏంచేస్తాడో. ఎలా ఉంటుందో చెప్పడానికి వీలులేదు. అనవసరంగా తగాదా తంటాలుండవచ్చు.

కన్య
ఆశించిన విధంగా ధనం అందుతుంది. దినాంతాన ఏదో యిబ్బంది ఏర్పడవచ్చు. రాజకీయంగా కొందరకు అనుకూల దినం. అనుకొన్న విధంగా శుభవ్యవహారం సాగకపోవచ్చు.

తుల
ప్రచారంగన ప్రసిద్ధి ఏర్పడుతుంది. లలితకళా ప్రావీణ్యంగల వారికి సదవకాశాలు లభ్యంకాగలవు. ధనరీత్యా బాగా వుండాకోగల అవకాశం ఏర్పడుతుంది.

వృశ్చికం
రాజకీయంగా మీకు పెంపు చెప్పవీలులేదు. వ్రయత్నాలు ఏవిధంగా సాగిరావు. వృధా కాలక్షేపమే అని బాధపడుతారు. మిత్రపహాయం అంతంత మాత్రమే.

ధనుస్సు
దూరాన్నుండి, మిత్రులో ఇందువులో యింటికి రానున్నారు. చాలమందికి అన్నివరంగాలలో సదవకాశాలు లభ్యంకాగలవు. అధికవ్యయ సూచక దినం.

మకరం
వృత్తియందు అడ్డంకులు రాగలవు. మిత్రులతో మనస్పర్థలకు అవకాశమున్నది. స్థితియందు అంతోయింతో పెంపుకూడా చేకూరుతుంది.

కుంభం
వ్యవహారరీత్యా ఉత్తమ ఫలదాయక దినం. దనసంబంధమైన చిక్కులురాకపోవటంతో ఆనందం అతిశయిస్తుంది. ప్రతిభ రాణించే దినం. కొందరకు వ్యర్థప్రయాణాలు చెప్పవచ్చు. గ్రహించాలి.

మీనం
ఇంటియందు శుభప్రస్తావన దొరకగలదు. అవసరాలకు ద్రవ్యం అందకపోవచ్చు. కొందరకు దూర దేశపు ప్రయాణాలుండగలవు. స్వల్పదాయం అందుట నిశ్చయం.

- విద్వాన్‌కోట సత్యరంగయ్యశాస్త్రి



డెయిలీ సీరియల్

వాక్రృప్త

ఇచ్ఛాపురపు రామచంద్రం

[గత సంచిక తరువాయి]

20

41 తిరిగితిరిగి అలసిపోయివచ్చాడు ఆర్థర్ జేమ్స్. ఇల్లుచేరుతూనే ప్రిజ్‌లోంచి విస్కీ...సోడా... ఐసూ తీసుకుని తనకికానే డ్రింక్ తయారుచేసుకుని తొందరగా తాగాడు. రెండుపెగ్గులకి అతని అలసట కొంచెం తీరినట్లయింది. చల్లని నీటితో ముఖం కడుక్కుని మార్గరేట్ రూముకి నడిచాడతను.

ఆమెపట్ల అతనికమితమయిన జాలి కలుగుతోంది. వనమాలి యెడల ఆమెకు గలప్రేమ అవగతమౌతున్నకొద్దీ - అతనికి యీర్ష్య కలగడంలేదు సరికదా ఆమె పట్ల అరాదనా భావమే అధికమౌతోంది. వారిప్రేమ... ఖండాంతర ప్రేమ. అతనికాశ్చర్యం కలుగజేస్తూంది, ఆ ప్రేమమీద అతనికి గౌరవమూ విశ్వాసమూ కూడా పెరిగిపోయాయి. ఎలాగయినా వనమాలిని రక్షించాలి. తద్వారా మార్గరేట్‌ని రక్షించుకోవాలి ఆ యిద్దరూ అపురూపవ్యక్తులే. అరుదైన ప్రేమికులే. వాడు చనిపోవడానికి వీల్లేదు. వనమాలి జీవిస్తే - మాగీ ఎలాగయినా బ్రతుకుతుంది. అతను మరణిస్తే అమె మిగలదు. అతనక్కడ మరణించిన క్షణంలోనే...యిక్కడ యీమె...

అలాగ సంభవమేనట. పెళిపతీలాగే... విల్‌పవర్‌వల్ల అతనితోపాటు ఆమె కూడా చనిపోవచ్చునట. ప్రేమంటే - పెళిపతి... విల్‌పవర్... అన్నీను. ప్రేమ ఉన్నతమయినదీ మహోశక్తివంతమయినదీ కూడా.

మార్గరేట్ తనని పెళ్ళిచేసుకోడమే ఒక పెద్ద ఆశ్చర్యం. తన అదృష్టం. వనమాలినంత గాఢంగా ప్రేమించినా తనకీ ఆమె తక్కువ ముఖ కాంతులివ్వలేదు. తక్కువ ప్రేమించలేదు. ఒక స్త్రీ యిద్దరు పురుషులని ప్రేమించగలదనీ... యిద్దరికీ న్యాయం చేకూర్చగలదనీ రుజువుచేసిందామె. ఆమె అసామాన్యురాలు, ఆమెను కోల్పోకూడదు. ఈ అద్భుత ప్రేమమూర్తినెలాగయినా రక్షించుకోవాలి.

అందుకే అతను బోర్డర్ స్టేట్ అయిన నావడాకి ప్లేన్ అద్దెకు తీసుకుని వెళ్ళాడు. అక్కడ సాధారణంగా బోర్డర్ దాటిపోయే వాడుంటారెక్కువగా. సరిహద్దు కాపలా కఠినంగా ఏమీ ఉండదు. అందుచేత... అక్కడ... అమెరికాదాటి వెళ్ళిపోయేవాడినొకడిని పట్టుకున్నాడు. బ్రతిమాలాడు.

"వనమాలీ! తక్షణం ఢిల్లీచేరు. నాకోసం సరీక్షించు..." మార్గరేట్ అనే మెసేజ్‌ని కేబుల్ పంపవలసిన అడ్రసు వ్రాసి- వెయ్యిడాలర్లు యిచ్చాడు. లండంగా కాక బహుమతిగా. అమెరికాలో లండమంటే తీసుకుందుకసహ్యించుకుంటాడు. కానుకగా- పరవాలేదు. వనమాలిని రిస్కై కేబులు పంపమన్నాడు కూడా. ఈ వ్యవహారంలో తక్కువ రిస్కులేదు- తను మామూలు మనిషికాదు కనుక. సి.ఐ.ఏ., కాని కె.జి.బి. కాని ఎవడు తనని గమనించినా తీగలాగకమానదు. దొంక కదలకమానదు. తన ప్రాణానికి ముప్పురావచ్చును. బాగా తెగించాడు తను. తనకేమయినా పరవాలేదు. అక్కడ వనమాలి... యిక్కడ మార్గరేట్... బ్రతకాలి. శాశ్వత ప్రేమ బ్రతకాలి. ఆ పవిత్ర ప్రేమని రక్షించడానికి తన ప్రాణాలు పోయినా బాధలేదు. ఈ జీవితానికంత ప్రయోజనమూ విలువా చేకూరడంకంటె ఏంకావాలి?

అతను... సరిహద్దుదాటి వెళ్ళగలడా? వెడితే... తను యిచ్చిన కేబులు సవ్యంగా...మరచిపోకుండా పంపుతాడా? వివరాలులేని ఆ కేబులుని వనమాలి సీరియస్‌గా తీసుకుంటాడా? తీసుకుని-వెంటనే విశాఖపట్నం వాదిలి- రిల్లీ వెళ్తాడా? వనమాలి- బాంబునుంచి తప్పించబడి- జీవిస్తాడా? అతను...మార్గరెట్‌ల ప్రేమ... ఏమౌతుంది?

"మాగీ! శుభవార్త..." ఆమె గది తలుపులు తట్టాడు ఆత్రంగా. లోపలినుంచి- వేణునాదం వినిపిస్తూంటే తప్ప ఆ తలుపులు తెరచుకోడంలేదెంతకీ. తలుపులు బాది బాది అలసిపోయి- తన గదిలోకి వచ్చాడు లాభంలేదని. మళ్ళీ- విస్కీ- ఓ పెద్ద పెగ్గు కలుపుకుని తాగాడు.

మార్గరేట్ ప్రేమికురాలే కాని పిరికిది కాదు. అందుచేత ఆమె తొందరపడి ఆత్మహత్య చేసుకుంటుందని భయపడనక్కరలేదు. తన పిలుపు ఆమె విని పించుకో

ప్రత్తి కొనుగోలులో దళారుల ప్రాబల్యం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, ఫిబ్రవరి 16: రైతులు వత్తిడితో సాధించుకున్న కాటన్ కార్పొరేషన్ కొనుగోలు కేంద్రం ఆ ప్రాంతంలోని రైతులకుగాక, ఇతర ప్రాంతాలకు చెందిన దళారులకే ఎక్కువగా ఉపయోగ పడుతున్నదని వి. వి. యం. జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీ సింహాద్రి శివారెడ్డి, తాలూకా రైతు సంఘం అధ్యక్షులు శ్రీ గోగినేని వాగేశ్వరరావు ఆరోపించారు.

కొద్దిమంది రైతుల వద్ద ప్రత్తికొంటున్నప్పటికీ దళారులు తెచ్చిన ప్రత్తికి క్వింటాలు రు.490 చొప్పున చెల్లిస్తున్నారని విమర్శించారు.

ఈ వివక్షతకు పరాకాష్టగా సోమవారంనాడు కార్పొరేషన్ అధికారులు, యార్డు సిబ్బంది దళారులతోకుమ్మక్కయి రైతులు తెచ్చిన 1700 బోరాల ప్రత్తిని నిలిపివేసి, వ్యాపారులు తెచ్చిన 2 వేల బోరాలను కొనుగోలు చేశారని వారు పేర్కొన్నారు. అధికారుల వైఖరిని రైతులు వ్యతిరేకింపగా మధ్యాహ్నానికే కొనుగోళ్ళు నిలిపివేశారని తెలిపారు. రైతులు తెచ్చిన ప్రత్తిఅంతాయార్డులోనే పడి ఉందని అన్నారు.

దళారులతో కుమ్మక్కయి రైతులను యిబ్బందులకు గురిచేయడాన్ని వారు ఖండించారు. దరలతేడాలు చూపకుండా రైతులు తెచ్చిన ప్రత్తికి ప్రాధాన్యత ఇచ్చి కొనుగోళ్ళు జరపాలని కోరారు.

చలపతి-గణపతి కళాఖండి



నిరాశపరిచిన గుంటూరు టెన్నిస్ పోటీలు

గుంటూరులో జనవరి 20 నుండి 26 వరకు జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టెన్నిస్ ఛాంపియన్ షిప్‌లను గుంటూరు సిటీ ఓపెన్ టెన్నిస్ కమిటి వారు నిర్వహించారు. ఇక్కడ విశేషమేమంటే సిటీ కమిటీ 24 సం॥లు పూర్తిచేసి 25 సంలోకి ప్రవేశించి సిల్వర్ జూబ్లీ జరుపుకోవడం.

ఈ పోటీలకు వివిధ రాష్ట్రాల నుంచి, రాష్ట్రంలోనలుమూలలనుంచి రికార్డుస్థాయిలో ఎంట్రీలు వచ్చినా, పోటీలకు కొంతమంది హాజరు కాకపోవడం దురదృష్టకరం.

పోటీలలో పాల్గొన్న ముఖ్యమైన క్రీడాకారులు. క్రీడాకారిణులు: ఇండియా నెం.1 నందన్ బాల్ (మహారాష్ట్ర) ఎన్.నరేంద్రనాథ్ (ఆంధ్రప్రదేశ్) రమేష్ (కర్నాటక) దినేష్ (తమిళనాడు) భండారి. అమృత బాల చంద్రన్ (తమిళనాడు) మోనిషా మెహతా (గుజరాత్ నెం 1) అనిత (ఆంధ్రప్రదేశ్).

మోనిషా మెహతా (18) అహ్మదాబాద్ నుంచి గుంటూరుకి ఎవరితోడు లేకుండా పోటీలకు ఒంటరిగా వచ్చి, సింగిల్స్‌లో రెండవ స్థానం ఆలంకరించడం విశేషం. స్థానిక క్రీడాకారిణులు పోటీలలోపాల్గొనక పోవడం గమనార్హం. పోటీలలో ప్రముఖ క్రీడాకారులు ఎన్. వాసుదేవన్, సివర్సో, రాధిక కృష్ణన్ లాంటి వారు పాల్గొన లేక పోవడంతో అందరు నిరాశ చెందారు. ప్రముఖ క్రీడాకారులు పాల్గొన్న కొన్ని తప్ప, అన్ని పోటీలు చప్పగా వున్నాయని వారు ఎంతో గొప్పగా అడతారని భావిస్తే ఏదో అడాలి అన్నట్లు అడారని క్రీడాభిమానులు వాపోయారు.

గుంటూరు సిటీ ఓపెన్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ కమిటీని శ్రీ ఆర్.కె.వి రమణశాస్త్రి, ఆయన మిత్రులు కలసి వర్ధమాన క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఆశయంతో ఏర్పరచారు. అప్పటి పోలీసు సూపరింటెండెంట్ శ్రీ టి. పున్నయ్య అధ్యక్షులుగా శ్రీ ఆర్.కె.వి రమణశాస్త్రి గౌరవ ప్రధాన కార్యదర్శిగా 1962లో మొట్టమొదటిసారిగా సిటి ఓపెన్ టెన్నిస్ టోర్నమెంటును నిర్వహించగా గుంటూరు ఆటగాడు శ్రీ కె. గోపాలరావు పురుషుల సింగిల్స్ టైటిల్‌ను పొందాడు. యిప్పుడు సిల్వర్ జూబ్లీ పోటీలో ఇండియా నెం. 1 నందన్‌బాల్. ఎన్. నరేంద్రనాథ్‌ను ఓడించి సింగిల్స్ టైటిల్‌నుకైవసం చేసుకున్నాడు.

1962 నుంచి ఇప్పటి వరకు క్రమం తప్పకుండా పోటీలనునిర్వహిస్తున్నందుకు శ్రీ ఆర్.కె.వి. రమణ శాస్త్రి అభినందనీయులు. వీరు నిర్వహించిన పోటీలలో ఇప్పటి వరకు రామనాథ్ కృష్ణన్, ప్రేమ్ జిత్‌లాల్, ఎస్ పి. మిశ్రా, ఎన్. వాసుదేవన్, రాధిక కృష్ణన్ విదేశీయులు లూబ్‌హేవిట్ (దక్షిణాఫ్రికా) మార్టినా నవ్రతిలోవా (ఆస్ట్రేలియా) అమెరికా ఆటగాడు మైక్ ఈస్టీప్ (ప్రపంచంలో నెం. 1 అయిన స్టీల్ ఛాంపియన్ మార్టినా నవ్రతిలోవాకు శిక్షకుడు)వున్నాడు.

సిల్వర్ జూబ్లీ పోటీలలో హైదరాబాద్ స్పోర్ట్స్ హాస్టల్ విద్యార్థి ఎం. సత్యనారాయణ సబ్ జూనియర్ సింగిల్స్ టైటిల్‌ను సాధించాడు. అతను భారతదేశం తరపున 1986 జూన్‌లో జపాన్‌లో జరిగే గూడ్‌విల్ టోర్నమెంటులోని కైరిడా వాల్ డిస్నీలో ప్రపంచ కప్పు బాలుర పోటీలలో పాల్గొనడానికి మనదేశం తరపున అర్హత సంపాదించాడు. ప్రభుత్వంవారు ఇది గుర్తించి అతనికి అన్ని విధాల తోడ్పడవలసిన అవసరం ఎంతైనా వున్నది.

—ఓరుగంటి వెంకటేశ్వర్లు

సిల్వర్ జూబ్లీ విజేత నందన్ బాల్ ప్రక్కన రన్నర్ ఎస్. నరేంద్రనాథ్

మాజీగ్రామోద్యోగుల విజ్ఞప్తి

పెద్దకూరపాడు, ఫిబ్రవరి. 16: అర్హులైన గ్రామోద్యోగులను విలేజ్ అసిస్టెంట్లుగా నియమించవలసిందిగా హైకోర్టు ఉత్తర్వు పట్ల ఇచ్చట పలువురు మాజీగ్రామోద్యోగులు తమ హర్షామోదాలను ప్రకటించారు. గ్రామసమస్యలు క్షుణ్ణంగా తెలిసిన మాజీ గ్రామోద్యోగులుగ్రామీణప్రగతిలో భాగస్వాములగుటకు కోర్టు ఉత్తర్వు వల్ల వీలవగలదని వారు తెలియజేస్తూ, అర్హులైన గ్రామరికార్డులందరికి అవకాశమైన విలేజ్ అసిస్టెంట్‌లుగా నియమించవలసిందిగా వారు ఒక సమావేశంలో ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. అలాగే గ్రామరికార్డులకు రావలసిన గ్రాడ్యుటీ ఇతర రాయితీలు వెంటనే చెల్లించవలసిం దిగా వారు ప్రభుత్వాన్ని కోరారు. (క)

మిరపచేలకి తెగుళ్లు

ఇటీవల వివరీతమైన చలిగాలుల వలన శ్రీకాకుళం జిల్లాలోగల మిరప చేనుకు ముడతతెగులు పట్టింది. ఫలితంగా ఆకులు పసుపుపచ్చగా మారి పువ్వులు, పిందెలు నేలరాలి పోవుతున్నాయి. వ్యవసాయ శాఖవారుమెంటనే పూర్తి సబ్సిడీపై క్రిమి సంహారక మందులు సరఫరాచేసి ఆదుకోవలసిందిగా వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. (క)

ఇనప ఫలహారస్వామి

అందరు, ఫిబ్రవరి 16: దివిసీలూకా కోడూరుకు చెందిన వడవల ఆంజనేయులు (40) అనే ఈ వ్యక్తి 8 లేక 9 అంగుళాలున్న కత్తులు, మేకులు రాట్నం కడుక్కు వగైరా ఇనప సామాగ్రిని ఆహారంగా తీసుకుంటున్నాడు. యిక గుండుసూదులను పకోడీలుగా నమిలి తినేస్తాడు. ఒకటికాదు 4 పర్యాయాలు ప్రభుత్వ ఆసుపత్రిలో శస్త్ర చికిత్సలు చేసి ఈ ఇనప సామాగ్రిని బయటకు తీసారు. యిది ఒక అద్భుతం. ఈవ్యక్తి ఒక విచిత్రం అని అవగేవను చేసిన డా॥ వీరభద్రరావు అన్నారు.

ఇతను స్వగ్రామంలోని ప్రభుత్వం నిర్మించిన పర్మనెంట్ కాలనీలో నివసిస్తున్నంతసేపు మామూలుగా అన్నంతింటాడు. అయితే అన్నం నామమాత్రంగానే తింటాడు. యిల్లువదిలి బయటకు వెళ్తేనే యినప సామాగ్రిని స్వాహా చేస్తాడని అంటారు దీని విషయంలో అతనిని ప్రశ్నిస్తే-మౌనం వహిస్తున్నాడు. ఇతనికి భార్య, బిడ్డలున్నారు. కుటుంబ పర్మనెంట్, యిక యితనికి అవగేవను చేయటం కూడా అసాధ్యమని అంటున్నారు.

గతంలో ఆసుపత్రులు కోడూరులోనే స్థానిక ప్రముఖుల ఆర్థిక సహాయంతో జరిపించారట. నిరుపేద అయిన ఈ ఆంజనేయులు ఎప్పుడూ అస్వస్థతగానే అగుపిస్తాడు. యిది దెయ్యపు చేష్టలని కొందరంటారు. (వి)

నూరుశాతం పన్నులు వసూలు

బుట్టాయగూడెం, ఫిబ్రవరి 16: బుట్టాయగూడెం సమితిలోని అంతర్వేదిగూడెం గ్రామ పంచాయతీ 1985-86కి నూటికి నూరు శాతం పన్నులు వసూలు చేసినట్లు సమితి పంచాయతీ విస్తరణాధికారి శ్రీనివాస్, హిమామ్ తెలిపారు. ఈ సమితిలో ఈ పంచాయతీతో కలుపుకుని 5 పంచాయతీలు నూరు శాతం పన్నులు వసూలు చేశాయని, ఇంకా 3 పంచాయతీలలో కూడా నూరుశాతం పన్నులు వసూలు అయ్యే అవకాశం వుందని ఆయన తెలిపారు. (క)



దావాలో ఉన్న కాశీ ఆంధ్రాశ్రమం

వారణాసి ఫిబ్రవరి 16: కాశీయాత్రికులకు ఉచిత బస కల్పించేందుకుగాను ఉన్న ఆంధ్రాశ్రమ నిర్వహణ అక్రమంగా సాగుతోంది. రు.30లక్షల విలువగల ఆ భవనంలో 75 చక్కని గదులున్నాయి.

పూర్వాశ్రమంలో మందర రామయ్య (విజయవాడ) అనే పేరుగల స్వామి రామభద్రేంద్ర సరస్వతి, ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాలలో విరాళాలు స్వీకరించి ఆంధ్రాశ్రమం ఉన్న స్థలాన్ని కొని, 1960 ఏప్రిల్ 1న శ్రీరామతారక ఆంధ్రాశ్రమం అనే ట్రస్టును ఏర్పాటు చేశారు. ఆయనే దానికి మేనేజింగ్ ట్రస్టీ. తన వారసుని నియమించే అధికారం ఆయనకే ఉంది. మరి 6 గురు ట్రస్టీలు కూడా నియమించబడ్డారు.

ఆయన వృద్ధుడై నందున తన జీవిత కాలంలోనే వారసుని ప్రకటించాలని సంకల్పించబడింది. అందుకుగాను ఆయన శృంగేరి పీఠాధిపతిని ఎంపిక చేసి, వారిని కోరి, ఆశ్రమాన్ని శృంగేరి స్వామికిపప్పగించారు. ఆయన కుమారుడు మేనేజరుగా శృంగేరి స్వామివారి ఆధీనంలో జీతం పుచ్చుకునే అధికారిగా ఉన్నారు. ఆయన జమా ఖర్చులు ఆశ్రమంగా ఉన్నందున శృంగేరిస్వామివారిని తొలగించారు. అయితే మేనేజరు అశౌచాలనుపప్పగించడంగాని, ఖాళీ చేయడంగాని జరగనందున కోర్టులో దావా వేయబడింది. అనంతరం కొన్ని నగలు, విలువైన వస్తువులు అపహరించబడ్డట్లు ఆరోపణలు వచ్చాయని, దర్యాప్తుకు ఆదేశించబడిందని తెలియ వచ్చింది.

వారణాసి జిల్లామేజిస్ట్రేటు ఈ ఆశ్రమానికి ఎక్స్ అఫీషియో ట్రస్టీ. అందువల్ల ఈ ఆశ్రమం వదవడానికి ఆశ్రమాన్ని జిల్లామేజిస్ట్రేటుకుపప్పగించడమే మార్గంగా కనిపిస్తోందని భావించబడుతోంది. (వి)



మత్స్య పారిశ్రామిక అభివృద్ధి సంస్థ అధ్యక్షులు శ్రీఅర్జునరావు

బందరు, ఫిబ్రవరి16: ఆంధ్రప్రదేశ్ మత్స్య పారిశ్రామికాభివృద్ధిసంస్థ అధ్యక్షులుగా నియమింపబడిన శ్రీ వైకం అర్జునరావు పెనుకబడిన తరగతులకు చెందిన అగ్నికులక్షత్రియ కులమునకు చెందినవారు. ఆయన 1940లో ఎదురుమొండి గ్రామంలో జన్మించారు. 1973 ఎన్నికలలో జనతాఅభ్యర్థిగా, 1983లో లోక్‌దల్ అభ్యర్థిగా అవనిగడ్డ నియోజకవర్గం నుండి పోటీచేశారు. తెలుగు దేశంలో అవనిగడ్డ నియోజకవర్గంనుండి కేంద్ర పరిషత్ సభ్యునిగా ఎన్నిక అయి, అదే కాలంలో రాష్ట్ర ప్రభుత్వంపేడ్రైనేజి బోర్డు సభ్యునిగా నియమించబడ్డారు. 1985లో కృష్ణా జిల్లా తె. దే. ఎన్నికల సంఘసభ్యునిగా నియమించబడి పార్టీ సంస్థాగత ఎన్నికలలో ఆయన కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. (వి)

ఓటన్నా!

కాళ్ళు పట్టుకుని
కాకుల్లా అరిచి
ఓట్లేయించుకున్నారు!
ఇక మీదట
అవసరం తీరిందని
అన్యాయం చేస్తారో! మా
కాళ్ళు పట్టిన ఆ చేతులు
మానోళ్ళనొక్కుతాయో!?
వేచి చూడు ఓటన్నా—
అన్యాయం చేస్తే సహించకు
అందరొక్కటై అదిరిద్దాం
ఆ రాజకీయమదగజాలను
నోళ్ళు నొక్కిన చేతుల
కీళ్ళుతొలగించేద్దాం ఓటన్నా!

రలిమి శ్రీ

జాలిపూడి డ్రయిన్ పూడికఏలూరు పౌర సమితి హెచ్చరిక

ఏలూరు, ఫిబ్రవరి 16: పట్టణ మురుగునీరును కొల్లేటికి తీసుకు వెళ్ళే జాలిపూడి డ్రయిన్ పూడిక తీసేందుకుగాను అడ్డుకట్ట వేయటకు, మురుగునీరు తీయుటకు, సదరు డ్రయిన్ సంబంధిత అధికారుల సూచన మేరకు, జిల్లా కలెక్టరు ఆదేశం ప్రకారం 1985 ఫిబ్రవరిలో రు. 52 వేలు మున్సిపాల్టీ చెల్లించినా. ఇంతవరకు అధికార్లు పూడిక తీయించలేదు. త్వరలో ఈ పూడిక తీయించకపోతే ప్రతక్షదర్శ నిర్వహించటానికి ఏలూరు పట్టణ పౌరసేవా సమితి నిర్ణయించింది.

డాక్టరు కాకరాల దర్శారావు అధ్యక్షతన సమితి సమావేశం శ్రీ వి. రామశాస్త్రి గృహంలో జరిగింది.

పంపుల చెడువుల్లో పూడిక తీయించాలని క్లియర్ వాటర్ వెల్‌పై చెడిపోయిన సైకప్పును తొలగించి క్రొత్త కప్పు మున్సిపల్ అధికార్లు వేయించకపోతే 1986 ఏప్రియల్ నుండి ప్రత్యక్ష తర్మకు పూనుకోవలసి వస్తుందని హెచ్చరించారు.

ఏలూరు కృష్ణా కాలువపై కొత్త వంతెనల నిర్మాణం వెంటనేచేపట్టకపోతే మే 1 నుండి ప్రత్యక్షచర్యకు పూనుకోవాలని సమితి నిర్ణయించింది. శ్రీ నరసపత్యం వందన సమర్పణ చేశారు. (వి)

బి. ఇ డి. సీట్లలో వె. బి. త. కి అన్యాయం

బందరు, ఫిబ్రవరి 16: బి. ఇ డి. ఎంట్రెన్సు పరీక్షల్లో ఉత్తీర్ణులయి అత్యధిక మార్కులు తెచ్చుకుని, ప్రథమ, ద్వితీయ శ్రేణుల్లో ఉత్తీర్ణులయిన వెనుకబడిన తరగతులకు చెందిన వారిని ఇంటర్వ్యూలకు పిలిపించి ఎంపిక చేయకుండా ఎగనామం పెట్టిన ఉదంతం తెలిసింది.

"వె. బి. త. ప్రభుత్వం ఎంపికకు కాలం నిర్ణయించిన, గుంటూరులో రీజినల్ కమిషనరు వీటిని త్రోసి రాజని, వ్యవహరించారని, యిది దేవుడు వరమిచ్చినా పూజారి నిరాకరణగా వుందని" మాజీ శాసన సభ్యులు అఖిల భారత మత్స్యకారుల జాతీయ సంఘం ఉపాధ్యక్షులు రాష్ట్ర విభాగం అధ్యక్షులు శ్రీ పెదింగు లక్ష్మణరావు — విమర్శించారు.

"జరగేవన్నవున్నా, కావాలని యిలా చేసారని, యిది పూర్తిగా, నియమ నిబంధనలు వుల్లంఘించబడినవని. విద్యామంత్రి వెంటనే జోక్యం కల్గించుకుని వె. బి. త. వారికి న్యాయం చేకూర్చి, అసంతృప్తిని తొలగించాలని" శ్రీ లక్ష్మణరావు సూచించారు. (వి)

నాకూ సినిమాలలో నటించాలని వుంది

నేను పౌరాణిక సాంఘిక నాటకాలలో పాత్రలువేసి మెప్పుపొందాను.

కె. వెంకటేశ్వరరావు

కేరాఫ్. యమ్. కుమార్ ఇ॥ నెం. 1-3-654 కవాడిగూడ, నిజాంద్రాబాద్-3.

నాకు నటనలో అమితమంతంది. కరాటేవచ్చు. అక్కడక్కడ డ్రామాలలో పాత్రలు దరించాను. రికార్డుడ్యాన్సులు వచ్చు. నా వయస్సు 18 సం॥లు

ఎల్. నర్సింగ్‌రావు

బోధన్‌రోడ్ 7-10-66 నిజామాబాద్.



నేను రౌద్రము, హాస్యము బాగా పోషించగలను. నేను రచించిన "సిల్వి ఆస్పత్రి" నాటకములో "సిల్వి డాక్టర్"గా నటించాను.

సినిమాకు సంబంధించిన కథలు, మాటలు, పాటలు వ్రాసాను. నా వయస్సు 22 సం॥ ఎత్తు 5.4

బిల్లే అశ్వర్థనారాయణ

దోర్ నెం. 16/248 ఉమానగర్ (నీలంటాకీసు వెనుక) పాతపూడు, అనంతపురం-3.



నాకు సినిమాలలో నటించాలని బాగా ఆసక్తిగావుంది.

జి. టి. వెంకయ్య

పెసరలంక, తెనాలితాలూకా గుంటూరు జిల్లా.

గ్రామాలలో వినియోగదారుల ఇక్కట్లు

పాలకొల్లు, ఫిబ్రవరి16: పాలకొల్లు పోడూరు గ్రామప్రాంతాలలో పంచదార కోటా వినియోగదారులకు చాకడిపోడీలర్లు తగ్గించి ఇస్తున్నారని, వినియోగదారులు తెలుపుతున్నారు.

గ్రామాలలో పసుపుపచ్చ కార్డుకు 3 కే. జి లు. ఆకుపచ్చ కార్డుకు 1 కే. జి అధికారుల లెక్కల ప్రకారం ఉండగా వీటిల్లో పగం సరుకు మాత్రమే ఇస్తున్నారని తెల్పుతున్నారు. ఇదివరలో పండుగకు కోటా ఎక్కువ ఇచ్చేవారు, కాని అది ఇవ్వక పోగా కార్డుల ప్రకారం అన్నా పండుగ రోజులలో కూడా సరఫరా చేయటం లేదని ఈ లోపం చాకడిపో డీలర్లదో, అధికారులదో, ప్రభుత్వానిదో ప్రజలకు తెలియటం లేదని, దీనిని దర్యాప్తుజరిపి తగుచర్య తీసుకోవాలని వారు విజ్ఞప్తిచేస్తున్నారు. (క)

ఆంధ్రపత్రిక పాఠకుల్కి చక్కటి అవకాశం!

కళ్యాణవేదిక
ఉచిత సమాచారం

వధూవరుల సమాచారము ఉచితంగా
ప్రతి బుధవారం ప్రకటిస్తాము.
సమాచారం పంపేవారు
ఈ దిగువ నిబంధనలు పాటించాలి.

* వధువు/వరునికి సంబంధించిన వివరాలు సమగ్రంగా, అచ్చులో 150 అక్షరాలకు మించనట్లుగా తెలుగులోనే స్పష్టంగా వ్రాసి పంపాలి.
* వధువు/వరుల తల్లిదండ్రులు, సంరక్షకులు మాకు యిచ్చేసమాచారము వాస్తవమని, ఎవరినీ కించపర్చే విషయము అందులో లేదని హామీ ఇవ్వాలి.
* సమాచారం పంపేవారి పేర్లు వగైరా రహస్యంగానే వుంచబడతాయి. ప్రతి ప్రకటనకు ఒక దాన్ను నెంబరు కేటాయించి, వచ్చిన జవాబులు ఉచితంగానే వాటికి సంబంధించినవారికి నెల రోజులలోపు పంపడం జరుగుతుంది.
* ఈ శీర్షికను కుల మత వర్గ భేదాలు లేకుండా అందరూ వుపయోగించుకోవచ్చును.
* అందిన సమాచారము ప్రతి బుధవారం అని అందిన వరుసక్రమంలో ప్రకటించబడుతుంది. వీటిని త్రిప్పి పంపే ప్రసక్తి లేదు. కావున స్వంత అడ్రసుగల కవర్లు, లేదా స్టాంపులు జతపర్చకూడదు.
* ప్రకటనకు ఏదైన అనర్హమైనదిగా తోచినపుడు వాటిని వెయ్యకుండా అపుచేసే హక్కు పత్రికకు వుంటుంది.
* ఇతర పేరుమీదైన ఉత్తరి ప్రత్యుత్తరి ములకు అవకాశం లేదు. ఫోటోలు పంపకూడదు.
* సమాచారము పంపేవారు ఈ దిగువ కూపను పూర్తిచేసి, స్థానిక ఏజెంటుచే సంతకం చేయించి పంపాలి. కూపను జతపర్చనియెడల పరిశీలించబడదు.
* కళ్యాణ వేదిక ద్వారా సంబంధం కుదిరి వివాహం జరిగిన వధూవరుల ఫోటోలు ఉచితంగా ఆంధ్రపత్రికలో ప్రకటించగలము. ఏ తేదీన ప్రకటన పడినది తెలియజేస్తూ ఫోటోలు జతపర్చి "కళ్యాణ వేదిక ఫోటో ప్రచురణార్థం" అని వ్రాసి పంపవలెను.

కళ్యాణవేదిక ఉచిత సమాచార కూపను

పేరు .....

చిరునామా .....

..... పిన్‌కోడ్.....

స్థానిక ఆంధ్రపత్రిక
ఏజెంటు సంతకం.....



దర్గా నిర్మాణానికి సహాయానికై విజ్ఞప్తి

నందిగామ, ఫిబ్రవరి 16: నందిగామ పంచాయతీ పరిధిలోవున్న "హజరత్ దాలే మస్తాన్ షావలి"రు దర్గా, చుట్టుగోడ నిర్మించుటకుగాను ప్రభుత్వం పక్షాన బోర్డుద్వారా ఆర్థిక సహాయం అందించాలని ఇక్కడి పూలవర్తక సంఘం విజ్ఞప్తి చేసింది.

ఇప్పటివరకు ప్రతి సంవత్సరం జరుగుతున్న ఉరుసు ఖర్చులను సంఘం భరిస్తున్నదని అధ్యాదనం నిర్మించుటకు తగిన నిధులలేవని వారు ఆ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం సానుభూతితో ఈ విషయాన్ని పరిశీలించి తగినసహాయం చేయాలని సంఘం విజ్ఞప్తి చేసింది. (క)

తెనాలిలో రోడ్ల నిర్మాణం

తెనాలి, ఫిబ్రవరి 16 : కిర్లాంపుడి వద్ద కల తె. వి. సుబ్బయ్యగారి రోడ్డు. సిమెంటు కాలువ. రు. 41 వేలతో 17 వార్డులోని భక్తయ్యపేటలో డిస్టిక్ కాలువలు కట్టుట- ఇలాంటి అనేక రోడ్డులు, కాలువలు నిర్మించుటకు కౌన్సిల్ ఆమోదించింది.

మరొక తీర్మానంలో 90 వేల ఖర్చుతో అయితానగర్‌లోని మున్సిపల్ హైస్కూలులో అదనపు తరగతి గదులు నిర్మించుటకు తీర్మానించింది. 11 లక్షల ఖర్చుతో నన్నపనేని వెంకట్రావు బ్రిడ్జి నుండి కొత్త వంతెన దాకా రోడ్డు వెడల్పు చేయుటకు నిర్ణయించారు.

7 లక్షల ఖర్చుతో పాత బస్ స్టాండ్ వద్ద 14 షాపు రూములు కట్టుటకు పరిపాలకమైన నిర్ణయం. సైకిళ్లను దీని వలన ఆక్రమించినందుకు రోడ్ టేక్సు వసూలు చేయటం సమంజసమని మున్సిపల్ కౌన్సిలర్ డా॥ పి. లింగారావు తెల్పారు.

ఆ తర్వాత వైస్ చైర్మన్ అలపాటి రామయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆ కాంట్రాక్టును చైర్మన్ డా॥ తాని ఎలీజ్రనాథ్ పేరు పెట్టాలని కొందరు సూచించటంలో కౌన్సిలర్ చుక్కపల్లి సీతారామయ్య, డా॥ పి. లింగారావు తటస్థులు బలపరుస్తూ తీర్మానించారు. (క)

విద్యాశాఖగూర్చి తెలియని విద్యాధికారి

అద్దంకి, ఫిబ్రవరి 16 : పెదమంద్రపాడు సమితి సమావేశం సమితి అధ్యక్షుడు శ్రీ మంతెన భావరాజు అధ్యక్షతన జరిగింది. మంచిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రభుత్వానికి అప్పగించేస్తూ తీర్మానించాడు. పాఠశాలల పర్నీచర్ కోసం రెండు లక్షల రూపాయలను మంజూరు చెయ్యాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించాడు. పాఠశాలల పనుల కోసం లక్షరూపాయలను సమితి సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించాడు.

తె. సముద్రపుగట్టు, పెనుమంద్ర గ్రామాలలో మరుగుదొడ్లు నిర్మించడానికి 15 వేలు, పెనుగొంటలో మహిళాదుండరి భవనం కోసం సమితివాటాగా అరవై రూపాయలను మంజూరు చేశారు. గ్రామీణ ప్రాంతాలలో భూ బదిలీ నిరుపేదలకు ఉపాధి హామీ పథకం క్రింద 86-87లో ముప్పరపాడులో 40, ఉప్పలాళ్ళ పాలెంలో 52, స్కిన్నెర్ పురంలో 20, వసంతరాయపాలెంలో 30, పిత్తా రామేశ్వరంలో 92, రేణంగిలో 150, పెనుమర్రులో 50, జువ్వలదిన్నెలో 20 బాపన ఒక్కొక్క ఇంటికి అరవై రూపాయలతో ఇళ్ళు నిర్మించాలని అల్లపగుటూరు గ్రామరోడ్డుకు 60 వేలు, మల్లిపూడి అర్జునపాలెం రోడ్డుకు 16 వేలు రూపాయలను మంజూరు చేశారు.

సమితి సమావేశంలో పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు సంబంధిత అధికారులు జవాబులు చెప్పారు. అయితే విద్యాశాఖాధికారి శ్రీ ఆర్జుని సమితి అధ్యక్షులతో పాటు సభ్యులు అసంతృప్తిని వ్యక్తం చేశారు. మీరు దస్త్రాన్ని కేంద్రానికి పంపలేదు. వేలాది రూపాయలు దుర్వినియోగం అవుతున్నాయని. మీవల్ల సమితిలోని విద్యాశాఖకు ఏ విధంగానూ ఉపయోగం లేదని శ్రీ రాజు అభిప్రాయపడ్డారు. వి. డి. చో శ్రీ తె. కృష్ణంరాజు కార్యక్రమాన్ని నిర్వహించారు.

మార్కెటింగ్ శాఖ

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (మార్కెటింగ్) వారి కార్యాలయం
కడప.

టెండరు నోటీసు నెం. 7/85-86 తేది : 3-2-86

ఈ దిగువ తెలియపర్చిన పనులకు వేర్వేరుగా సీలువేసిన టెండర్లను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (మార్కెటింగ్) కడప వారిచే, పి. డబ్ల్యూడి, మార్కెటింగ్ శాఖ, ఇరిగేషన్ శాఖ, జిల్లాపరిషత్‌లు మొదలైన సంస్థలలో రిజిష్టర్డు కంట్రాక్టర్ల నుండి కోరబడినది. టెండర్లను సంబంధిత డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లకు (మార్కెటింగ్) వారిని వారి వారి ఆఫీసులకు 12-3-86 సా. 3-00 గంటల లోపు అందునట్లు పంపవలెను. సదరు టెండర్లు అదేరోజు సా. 3-30 గంటలకు హాజరైన టెండరర్లు లేదా వారి ప్రతినిధుల సమక్షంలో తెరువబడును.

పనుల జాబితా

వ. నెం.	ఏ. ఎం. సి.	ఏ. ఎం. సి.	పని పేరు	పని సుమారు విలువ	టెండరులోపాటు చెల్లించవలసిన ధరావతు 1½% వంతున	ఇ. ఎం. డి. ని ఎవరి పేర్న చెల్లించవలెను
1	2	3	4	5	6	7
	ప్రకాశం జిల్లా :			రూ.	రూ.	
I.	ఒంగోలు	ఒంగోలు	(1) 120' × 40' సైజు ఆక్షన్ ప్లాటు పారంకు ట్రస్సులు, ఆర్.ఎస్.జె. కాలమ్స్ సరఫరా చేసి బిగించుట, జి. సి. ఐ. రేకులు బిగించుట.	82000	1230	చైర్మన్ వ్యవసాయ మార్కెట్ కమిటి, ఒంగోలు.
		ఏడుగుండ్లపాడు	(2) 3 మీ. వ్యాసంగల నుయ్యి త్రవ్వకం	24200	370	-డిటో-
II.	అద్దంకి	అద్దంకి	(3) గోడౌన్ III	300000	4500	చైర్మన్, వ్యవసాయ మార్కెట్ కమిటి, అద్దంకి
			(4) గోడౌన్ IV	300000	4500	-డిటో-
			(5) గ్రేడింగ్‌యూనిట్ బిల్డింగ్	28000	420	-డిటో-
III.	పర్చూరు	పర్చూరు	(6) లేవటరీలు, రైతు విశ్రాంతి గృహం	24500	370	చైర్మన్, వ్యవసాయ మార్కెట్ కమిటి, పర్చూరు
			(7) ఆఫీసు భవనము	335000	5025	-డిటో-
	పర్చూరు	ఇంకొల్లు	(8) ఆఫీసు భవనము	325000	4875	-డిటో-
			(9) ఇంటర్నల్ రోడ్ల పార్మేషన్	137000	2055	-డిటో-
			(10) బార్బడ్ వైర్ ఫెన్సింగ్	164000	2460	-డిటో-
IV.	కందుకూరు	కందుకూరు	(11) గోడౌన్ నెం. II	230000	3450	చైర్మన్, వ్యవసాయ మార్కెట్ కమిటి కందుకూరు
		సింగరాయ కొండ	(12) గోడౌన్ I & II లకు రోలింగ్ షట్టర్స్ మరియు పైరేకులు సరఫరాచేసిబిగించుట	30000	450	-డిటో-
			(13) గోడౌన్‌కు ట్రస్సులు సరఫరాచేసి బిగించుట	35000	525	-డిటో-
		వెన్నూరు	(14) గోడౌన్ II కు ట్రస్సులు సరఫరాచేసి బిగించుట	35000	525	-డిటో-
			(15) నీటి కొళాయి ఏర్పాటు	10000	150	-డిటో-
V.	గిద్దలూరు	కంభం	(16) 6½" వ్యాసపు బోర్‌వెల్ వేయుట	25000	375	చైర్మన్, వ్యవసాయ, మార్కెట్ కమిటి, గిద్దలూరు
	చిత్తూరు జిల్లా :					
I.	పాకాల	పాకాల	(17) పాకాల మార్కెట్‌యార్డులో ప్రహరీ గోడ మిగతాభాగం నిర్మించుట	250000	3750	చైర్మన్, వ్యవసాయ మార్కెట్ కమిటి, పాకాల

(1) టెండరు పెట్టుటకు తమకు గల అర్హతలను, రుజువు చేసే పత్రాలతోపాటు టెండరు షెడ్యూళ్ళ సరఫరా నిమిత్తం దరకాస్తులను ఆయా డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (మార్కెటింగ్) వారల అడ్రసులకు పంపవలెను. సదరు దరకాస్తులతో పాటు కమీషనర్ ఫర్ డెవలప్‌మెంట్ అఫ్ మార్కెటింగ్ అండ్ డైరెక్టర్ అఫ్ మార్కెటింగ్, గవర్నమెంట్ అఫ్ ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్ వారి పేర్న, టెండరు షెడ్యూలు ఖరీదుకు ఏదేని షెడ్యూలు బ్యాంకుపై డిమాండు డ్రాఫ్టును గ్రా చేసి దరకాస్తులో జతపర్చవలెను. (ఈ పైకం తిరిగి యివ్వబడదు)

(2) టెండరు షెడ్యూళ్ళ సరఫరాకు దరకాస్తులు చేరవలసిన ఆఖరు తేది: 28-2-1986.

(3) టెండరు షెడ్యూళ్ళను ఆయా డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (మార్కెటింగ్) వారి నుంచి 6-3-86 నుండి 7-3-86 వరకు పొందవచ్చును.

(4) షరతులతో కూడిన టెండర్లు పరిశీలించబడవు. ఏ టెండరునైనను లేదా అన్ని టెండర్లను పూర్తిగా గాని లేక పాక్షికంగా గాని అంగీకరించుటకు లేదా పనిని విభజించి పలు ఏజన్సీలకు అప్పజెప్పుటకు కమీషనర్ ఫర్ డెవలప్‌మెంటు అఫ్ మార్కెటింగ్ అండ్ డైరెక్టర్ అఫ్ మార్కెటింగ్ / ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (మార్కెటింగ్) వారు హక్కు రిజర్వు చేసుకొని యున్నారు.

(5) ప్రభుత్వంచే దరావతు చెల్లింపు మినహాయింపు లభించినవారు అనగా స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ మొదలైనవి. దరావతు చెల్లింపునుంచి మినహాయించబడినారు. ఎస్. ఎస్. ఐ. యూనిట్లకు చెందిన గుర్తింపబడిన కాంట్రాక్టర్ల నుండి మాత్రం ధరావతు వసూలుచేయబడును.

(6) ధరావతు జతపర్చని టెండర్లు, సక్రమంగా లేని టెండర్లు నిరాకరించబడును.

(సం) తె. రామారావు, B. E.,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (మార్కెటింగ్), కడప.

DIPR No. 549/Advt-I/C2/86.

తెలుగు గంగకు కేంద్రం అనుమతి అవశ్యకం

హైదరాబాద్, ఫిబ్రవరి 16 : తెలుగు గంగ ప్రాజెక్టుకు అనుమతించవలసిందని కేంద్ర ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు విజ్ఞప్తి చేశారు.

అయితే తాము యీ విషయమై మహారాష్ట్ర, కర్నాటకలతో, సంధానాలను జరిపే అధికారం లేదని ఆయన అండితంగా పలికారు.

ఇటీవల ఢిల్లీ నుంచి వచ్చి తమను కలుసుకొన్న జర్నలిస్టుల బృందంతో, మాట్లాడుతూ, శ్రీ రామారావు, తెలుగుగంగకి అనుమతి (లేక క్లియరెన్స్) కోసం తాము కేంద్రానికి పదే పదే విజ్ఞప్తులు చేశామనీ, కేంద్రం బృందం ఒకటి రాష్ట్రాన్ని సందర్శించటం కూడా అయిందికాని, ఫలితం కనబడలేదనీ, పేర్కొన్నాడు. "ఈ ప్రాజెక్టు ఏమీనాకోసంకాదు. త్రాగేందుకు గ్లాసెడు నీళ్ళకు మోహమాచిన రాయలసీమ, తెలంగాణా ప్రజాకుల కోసం ఇది" అని ఉద్రేకపూరితంగా కనిపించిన ఎన్‌టిఆర్ పేర్కొన్నాడు.

ఇతరులను మాట్లాడనిచ్చే బదులు కేంద్రమే తన నిర్ణయాలను దాపోటంగా ప్రకటించాలనీ, "వారు మాత్రం మట్లాడటం లేదు. కేంద్ర నీటిపారుదల మంత్రి శ్రీ శివశంకర్, ఆయన స్వంత భావాలను గాకుండా, ప్రభుత్వ విధానం ఏమిటో తేటతెల్లం చేయాలని", ముఖ్యమంత్రి పేర్కొన్నాడు.

ప్రభుత్వం, ప్రజల్లో ఎవరినీ గందరగోళం కల్గించనీయరాదు. దానివలన అంతర్ రాష్ట్ర సమస్యలు ఉత్పన్నం కాగలవు.

"అన్ని రాష్ట్రాలలోనూ, నాకు, సత్సంబంధాలు వున్నాయి", అని ఆయన చెప్పుకొన్నారు.

ఇతర రాష్ట్రాలు అభ్యంతరాలు ఏవయినా, తమ ప్రాజెక్టును ముందుకు సాగిస్తామనీ, "నా పరిమితులలోనే నేను వ్యవహరిస్తున్నా" అనీ ఆయన స్పష్టం చేశారు.

ప్రాజెక్టుకు అనుమతికి రిజర్వు అడవులు సమస్యగా వున్నవా ? అని అడగ్గా, "మానవ సమస్య అధికతర ప్రాధాన్యం కలది" అన్నారు.

పూండిరిజర్వాయర్ చేరేలోగా శ్రీశైలం నుంచి 406 కి.మీ. కాల్వ ప్రవహించే 140 కి.మీ నూరు 150 కి. మీ మేర అడవి ప్రాంతం ఇరువైపులా చెట్లను నాటటం ద్వారా ఈ నష్టాన్ని భర్తీచేయగలనని, తాము కేంద్రానికి తెలిపామని కూడా ముఖ్యమంత్రి వివరించారు. పార్లమెంటులో యీసమస్యను తె. దే. పా ఎందుకు లేవనేత్తలేదు అని అడగ్గా, తాము నిర్మాణాత్మక వ్యతిరేకత ఇష్టపడతామని విచ్ఛిన్నకర వ్యతిరేకత తమకు గిట్టదని అన్నారు.

ప్రాంతీయ పార్టీ అయిన తె.దే.పా. జాతీయ దృక్పథం ఉన్నదా ? అంటూ వేసిన ఒక ప్రశ్నకు జేను వైఖరిలో ప్రాంతీయదోరణిపై,దృక్పథంలో జాతీయ దృక్పథం కలవాడిని"అని ఎన్.టి.ఆర్. జవాబిచ్చారు.

హైదరాబాదు విమానాశ్రయానికి అంతర్జాతీయస్థాయి చేకూర్చాలని ఆయన అభిలషించారు. అట్లా అయితే, నిండు శాఖ దేశాలలో మన ప్రజలకు, వ్యాపారంలో మెరుగైన దేశాలు లభించే అవకాశం వుంటుంది అన్నాడు.

పూలతోటలో పాఠశాల

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 16 : సూళ్ళూరుపేట పంచాయతి సమితిలోని పూలతోట హరిజనవాడలో సమితి ప్రాథమిక పాఠశాలకు వి. డి. ఓ శ్రీ వెంకటేశ్వరరావు అధ్యక్షతన, సమితి ప్రెసిడెంటు శ్రీ రామచంద్రారెడ్డి ప్రారంభోత్సవం చేశాడు.

యీ సమితిలో ఇప్పటివరకు 139 పాఠశాలలు, అందులో 8 అప్పర్ పాఠశాలలు వున్నవి. 1985 - 86లో, ఒక్కొక్క పాఠశాలకు రు 40 వేలు గ్రాంటుతో 17 పాఠశాల భవనాల నిర్మాణం చేపట్టామని, శ్రీ రెడ్డిచెప్పారు. సర్పంచ్ వందనసమర్పణచేశాడు. (క)

విలేజిఅసిస్టెంట్ పరీక్షవాయిదా

శ్రీకాకుళం, ఫిబ్రవరి 16 : ఈ నెల 23వ తేదీన జరిగే వి లే జి అసిస్టెంట్ పరీక్ష వాయిదా వేసినట్టు శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ (శ్రీ హెచ్. యస్. బ్రహ్మ ఒక ప్రకటనలో తెలిపారు. (క)

మారిషస్‌లో పి. వి. పర్యటన

పోర్టులూయిస్, మారిషస్, ఫిబ్రవరి 16: మానవ వనరుల అభివృద్ధి శాఖా మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు మారిషస్‌లో మూడు రోజుల అభివృద్ధి పర్యటనకోసం నిన్న ఇక్కడకు వచ్చారు.

విద్య, సంస్కృతి, సైన్సు, మొదలైన ఉమ్మడి ఆసక్తికర విషయాలపై శ్రీ రావు, మారిషస్ అధికారులతో చర్చిస్తారని తెలుస్తుంది.

మారిషస్ ప్రధానమంత్రి శ్రీ అనిరూద్‌జగన్నాథ్, గవర్నర్ జనరల్ శ్రీ వీరాస్వామిరెంగడూ, ఉపప్రధానమంత్రి శ్రీ గీతన్‌దుహాల్, తదితర మంత్రులను ఆయన కలుసుకుంటారు.

మారిషస్ విద్యాశాఖామంత్రిశ్రీ పరుశురామన్, భారతహైకమీషనర్ శ్రీ ప్రేమ సింగ్ శ్రీ నరసింహారావుకు విమానాశ్రయంలో స్వాగతం చెప్పారు.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., By S. Nageswara Rao, at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada - 3.
Editor : S. Radhakrishna.
Phones :
Business : 61247, 61248
Editorial : 75667.

ఆంధ్రపత్రిక
కాన్వాసర్లు కావాలి
* కృష్ణ
* గుంటూరు
* ప. గోదావరి
* ఖమ్మం
జిల్లాలలో ఆంధ్రపత్రిక ప్రచురణలకు విరివిగా చందాదారులను చేర్పించడానికి అనుభవము మంచి చొరవ గలవారు వెంటనే కావాలి. పూర్తి వివరాలతో వెంటనే దరకాస్తు చేయండి. యువకులకు ప్రాధాన్యత గలదు.
సర్క్యులేషన్ మేనేజరు,
ఆంధ్రపత్రిక, విజయవాడ.

నవులూరు గ్రామ పంచాయతీ

టెండరు ప్రకటన

ఆర్. ఓ. సి. నెం. 4/86, తేది : 12-2-1986

గుంటూరుజిల్లా, మంగళగిరి తాలూకా, నవులూరు గ్రామ పంచాయతీలో ఈ దిగువ నుదహరించిన పనులు చేయుటకుగాను 25-2-1986 వ తేదీ మంగళవారం ఉదయం 11-00 గంటల వరకు సీల్డు టెండర్లు ఈ గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసరుగారిచేగాని లేక వారి అనుమతి పొందినవారిచేగాని పంచాయతీ కార్యాలయమునందు స్వీకరించబడును. అదేరోజు ఉదయము 11-30 గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షములో సదరు టెండర్లు తెరువబడును. ధరావత్తు చెల్లించని టెండర్లు నిరాకరించబడును. షరతులు యితర వివరములు ఆఫీసు పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

వ. నెం.	పని వివరము	ఎస్టిమేటు మొత్తం	చెల్లించవలసిన ధరావత్తు
		రూ. పై.	రూ. పై.
1.	రీడింగు రూము నుండి దానబోయిన కోటేశ్వరరావు యింటివరకు మరియు పోలవరపు ప్రభాకరరావు యింటిమండి దావివరకు గ్రావెలు రోడ్డు వేయుట.	2800-00	70-00
2.	కొల్లి వెంకటప్పయ్య యింటి వద్ద నుండి సమితి రోడ్డు వరకు మరియు రుద్రు సాంబశివరావు యింటివద్ద నుండి రుద్రు వెంకటేశ్వర్లు యింటి వరకు రబ్బీషురోడ్డు వేయుట.	2900-00	72-50
3.	రుద్రు యల్లమంద యింటివద్ద నుండి శ్రీ రామాలయము వరకు మరియు శ్రీ ఆంజనేయస్వామి దేవాలయము నుండి కొల్లి బ్రహ్మయ్య యింటివరకు రబ్బీషురోడ్డు వేయుట.	2600-00	65-00
4.	బత్తుల వెంకటేశ్వర్లు యింటివద్ద గల బావికి పళ్ళెము కట్టుట.	4500-00	112-50
5.	గంగానమ్మ గుడివద్ద గల బావికి పళ్ళెము కట్టుట.	4500-00	112-50
6.	మాతంగి యాకోబు యింటివద్ద గల బావికి ప్లాట్‌ఫారం కట్టుట.	4500-00	112-50

(సం) ఆర్. పూర్ణచంద్రరావు,
స్పెషల్ ఆఫీసర్.

భూ సేకరణ ప్రకటన

ఆర్. సి. హెచ్. 3-12291/85 తేది : 7-2-86

5 - ఎ నమూనా

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన 2-18 ఎకరాల విస్తీర్ణం గల భూమి ప్రజాహిత కార్యాలయ అంటే పేదవారికి యింటి నివేశనమును నిమిత్తము అవసరమై ఉంటుంది, భూసేకరణ చట్టంలోని 3, 7 విభాగముల క్రింద కలెక్టరువారి కర్తవ్యాలను నిర్వర్తించేందుకు నైదాపురం మండల రెవిన్యూఅధికారిని నియమిస్తూ అభూమిని సేకరించేనిమిత్తము ఉత్తరువును జారీ చేయవలసినదిగా ఆదేశించబడియున్నదని నెల్లూరు జిల్లాకలెక్టరు వారు ఆ చట్టములోని6వ విభాగముక్రింద యిందుమూలముగా ప్రకటించుచున్నారు. ఆ చట్టములోని 17 వవిభాగపు (1) వ ఉప విభాగము క్రింద నెల్లూరుజిల్లా కలెక్టరు వారు, ఆ చట్టంలోని 9వ విభాగపు (1)వ విభాగంలో తెలియజేసిన నోటీసును ప్రచురించిన తేది నుండి 15 రోజులు గడిచిన మీదట ఆ భూమిని స్వాధీనము చేసుకొనవలసిందని కూడా ఆదేశించుచున్నారు. ఆ భూమి ప్లానును నైదాపురం మండల రెవిన్యూ కార్యాలయములో ఉంచడమైనది. దానిని కార్యాలయ పని వేళలలో ఏ సమయములోనైనా తనిఖీ చేసుకొనవచ్చును.

షెడ్యూలు

జిల్లా : నెల్లూరు మండలము : నైదాపురం గ్రామం : పెదమాళ్ళపాడు

సర్వే నెంబరు	భూమియొక్క వివరము	అనుభవదారు పేరు	భూమి విస్తీర్ణం (ఎ.సెం)	సాగుభూమి లేక బీడు
	2	3	4	5
435-1	మెట్ట	యన్. పెంచలరాజు	0-86	బీడు
435-2	"	ఎ. రామరాజు	0-23	"
436-1ఎ	"	యన్. పెంచలరాజు	0-65	"
434-1ఎ	"	యన్. పెంచలరాజు పి. అచ్చమ్మ సి. సిద్దిరాజు సి. నారాయణరాజు సి. మల్లంరాజు సి. వెంకటసుబ్బరాజు అప్పలరాజు అయ్యపరాజు చెంచురాజు యన్. అబ్బిరాజు జి. మస్తాన్‌రాజు యన్. సిద్దాబత్తుడు	0-18	"
434-2బి	"	-డిటో-	0-03	"
444-3ఎ	"	యన్. పెంచలరాజు యం. వెంకటయ్య	0-23	"
		మొత్తం :	2-18	

[సం.] జన్నత్ హుస్సేన్,
జిల్లా కలెక్టరు, నెల్లూరు.

భూ సేకరణ ప్రకటన

ఆర్. సి. హెచ్. 3-1034/85 తేది : 30-1-86

సమూనా 2-ఎ

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన సుమారు 0-16 ఎకరాల విస్తీర్ణం గల భూమి ప్రజాహిత కార్యాలయ అంటే పేదవారికి దారి నిమిత్తం అవసరమై ఉందని, భూసేకరణ చట్టములోని 3, 7 విభాగముల క్రింద కలెక్టరువారి కర్తవ్యాలను నిర్వర్తించేందుకు మనుబోలు మండల రెవిన్యూ అధికారిని నియమిస్తూ ఆ భూమిని సేకరించే నిమిత్తం ఉత్తరువును జారీ చేయవలసినదిగా ఆదేశించడమయినదని నెల్లూరు జిల్లా కలెక్టరువారు ఆ చట్టములోని 6 వ విభాగం క్రింద ఇందు మూలముగా ప్రకటించుచున్నారు. ఆ చట్టంలోని 17వ విభాగపు (1) వ ఉప విభాగం క్రింద నెల్లూరు జిల్లా కలెక్టరు వారు ఆ చట్టంలోని 9 వ విభాగపు (1)వ ఉపవిభాగంలో తెలియచేసిన నోటీసును ప్రచురించిన తేదీ నుండి 15 రోజులు గడిచిన మీదట ఆ భూమిని స్వాధీనం చేసుకోవలసిందని కూడా ఆదేశించుచున్నారు. ఆ భూమి ప్లానును మనుబోలు మండల రెవిన్యూ కార్యాలయములో ఉంచడమయింది. దానిని కార్యాలయపు పనివేళలలో ఏ సమయంలోనైనా తనిఖీ చేసుకోవచ్చును.

షెడ్యూలు

జిల్లా : నెల్లూరు మండలము: మనుబోలు గ్రామము: మనుబోలు

సర్వే నెంబరు	భూమి యొక్క వివరము	అనుభవదారు పేరు	భూమి విస్తీర్ణం ఎ.సెం.	సాగుభూమి లేక బీడు
(1)	(2)	(3)	(4)	(5)
220/2ఎ2	మెట్ట	చెన్నూరు పిచ్చిరెడ్డి " సుబ్బారెడ్డి " రాధాకృష్ణరెడ్డి కలికి వేణుగోపాలరెడ్డి చెన్నూరు వెంకటరమణారెడ్డి చెన్నూరు రామశేషారెడ్డి కంపె విశ్వనాథయ్య కుంద రామశేషారెడ్డి కె. రామశేషయ్య అచ్చకాల వెంకయ్య కంపె సుందరయ్య చెన్నూరు సుబ్బరామిరెడ్డి " దశరథరామిరెడ్డి జక్కా సుందరరామిరెడ్డి వి. రామసుబ్బారెడ్డి చెన్నూరు దానకిరామిరెడ్డి సి హెచ్. సుందరరామిరెడ్డి చెన్నూరు శ్రీనివాసులురెడ్డి మనుబోలు రాధాకృష్ణరెడ్డి కె. రమణయ్య సి హెచ్. మస్తానయ్య చెన్నూరు వెంకట సుబ్బారెడ్డి " మధుసూధనరెడ్డి " శేఖరరెడ్డి " రామసుబ్బారెడ్డి మల్లూరు మస్తానయ్య కలికి వెంకటరమణారెడ్డి " వెంకురెడ్డి	0-16	బీడు

(సం.) జన్నత్ హుస్సేన్,
జిల్లా కలెక్టరు, నెల్లూరు.

అమెరికాలో మునిసిపాలిటీలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విశాఖపట్నం, ఫిబ్రవరి 16 : విశాఖ రోటరీక్లబ్ సమావేశంలో, అమెరికాలోని డేవిడ్‌సన్‌నగర్ మేయర్ శ్రీమతి నాన్సి మేహ్ కార్యక్రమంలో మాట్లాడుతూ, అమెరికాలో మునిసిపాలిటీలు అన్నీ, ఒకేపట్టం నిబంధనల క్రింద పనిచేయవని, స్థానిక పరిస్థితులకి అనుగుణంగా ప్రతి పురపాలక సంఘం పరిపాలనా నిబంధనలు రూపొందించుకుంటుందని. వెల్లడించారు. స్థానిక ఎన్నికలు పార్టీ ప్రాతిపదికపై జరగవు. రాష్ట్రస్థాయి ఎన్నికలు పార్టీ ప్రాతిపదికపై జరిగినా, ఎన్నిక అయ్యాక పార్టీ విధాయింపు చేయవచ్చు. కాని ఎవరూ పార్టీ విధాయింపు చేయరు. పార్టీ రాయింపు వలన ప్రజలకి తమపై గౌరవం పోతుందని, తిరిగి ఎన్నిక అవడం కష్టం అవుతుందని పార్టీ విధాయింపుల జోలికిపోరు" అని శ్రీమతి నాన్సి తెలియచేశారు. సమావేశానికి శ్రీ కందాళ శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు.

శ్రీమతి నాన్సి ప్రసంగిస్తూ, భారత దేశంలో మునిసిపాలిటీలకీ, అమెరికాలో మునిసిపాలిటీలకు వున్న తేడాలు వివరిస్తూ, భారతదేశంలో మేయర్‌కి నిర్ణయాలు చేసే అధికారాలేవున్నా, అమలు చేసే అధికారాలు కమిషనర్‌కేవుంటాయని తెలిపింది. కాని అమెరికాలో మాత్రం మేయర్‌కి "ఎగ్జిక్యూటివ్ అధికారాలు" అన్నీ వుంటాయి. ఉద్యోగ నియామకాలలోకూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రమేయం వుండదు. మేయర్‌కే సర్వ అధికారాలుంటాయి, అని ఆమె తెలియచేశారు. "మునిసిపాలిటీల రాబడిలో 90 శాతం ఆస్తిపన్ను వుంటుంది. ఫెడరల్ ప్రభుత్వం యిచ్చే ఆర్థిక సహాయం చాలా తక్కువ శాతం వుంటుంది." అమెరికాలో రైల్వేలు, టెలిఫోన్‌లు, విద్యుచ్ఛక్తి సరఫరా ప్రైవేటు సంస్థలే నిర్వహిస్తాయి. అని శ్రీమతి నాన్సి తెలియచేశారు. శ్రీ జి. ఎస్. కె అర్యా, శ్రీ ఎ. ఎస్. రాజా, శ్రీ రవివంద్ర, శ్రీ హనుమ, శ్రీ కందాళ శ్రీనివాసరావు. వేసిన కొన్ని ప్రశ్నలకి శ్రీమతి నాన్సి సమాధానాలు ఇచ్చారు.

విశాఖకోర్టుల్లో పాతకేసులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విశాఖపట్నం, ఫిబ్రవరి 16 : ఇక్కడి వివిధ న్యాయస్థానాలలో సివిల్, క్రిమినల్ మొత్తం 22,376 కేసులు పరిష్కారం కాకుండా వున్నాయని విశాఖ జిల్లా అండ్ సెషన్స్ జడ్జీ శ్రీ అయ్యాపు పాండురంగారావు పత్రికా విలేఖర్ల సమావేశంలో వెల్లడించాడు.

కేసుల పరిష్కారంలో విపరీతమైన కాల వ్యవధి పడుతూవుండడం వలన క్లయింట్లు ఎంతగానో నష్టపోతున్నారని ఈ పరిస్థితులు అరికట్టకపోతే విశాఖలో లోక్ అదాలత్" (ప్రజా న్యాయస్థానాలు) ఏర్పాటు చేయడానికి నిర్ణయించబడిందని, న్యాయశాస్త్రపరమైన పెద్ద వివాదాలులేని కేసుల్ని ప్రజా న్యాయ స్థానాలలో పరిష్కారం చేయమనికి అవకాశం వుందని కూడా ఆయన తెలియచేశారు. విశాఖలో ప్రజా న్యాయ స్థానాల అలోచనకి నాంది పలికినవారు కానూ, కలక్టర్ శ్రీ కె. వి. రావు, మునిసిపల్ కమిషనర్ శ్రీ ప్రసన్న కుమార్ మహంతి అని శ్రీ పాండురంగారావు తెలియచేశారు. న్యాయస్థానం వున్న కేంద్రంలోనూ ఒక ప్రజాన్యాయస్థానం వెంకోల్పడం తమ లక్ష్యం అని ఆయన అన్నారు.

ఎన్. టి. ఆర్. హెగ్డేని ఆదర్శంగా తీసుకోవాలి

నెల్లూరు, ఫిబ్రవరి 16 : సారాయి కాంట్రాక్టరు కేసులోనూ హైకోర్టు తీర్పు దృష్ట్యా కర్నాటక ముఖ్యమంత్రి శ్రీ రామకృష్ణ హెగ్డె రాజీనామా చేయటం హర్షింపతగిన చర్య అని, రాజకీయాలలోనూ నైతిక ప్రమాణాలు - విలువలు కాపాడడానికి యీచర్య ఎంతో దోహదం చేస్తుందని, శ్రీ రామకృష్ణ హెగ్డేను ఆదర్శంగా తీసికొని ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ యన్. టి. రామారావు వెంటనే రాజీనామా చేయాలని నెల్లూరు జిల్లా బి. డి. ఓ. యువమోర్చా అధ్యక్షులు శ్రీ ఏ. ఆంజనేయరెడ్డి కోరారు.

హైకోర్టు, సుప్రీంకోర్టు అనేక పర్యాయాలు శ్రీ రామారావు ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శిస్తూ తీర్పు వెలువరించినప్పుడు శ్రీ రామారావు రాజీనామా చేయకపోవటం చాలా ఆశ్చర్యకరంగావున్నదని శ్రీ ఆంజనేయ రెడ్డి తెలిపాడు. (వి)

అల్లుని చేతిలో అత్తమృతి

నెల్లూరు, ఫిబ్రవరి 16 : ముత్తుకూరు మండలంలో చేరిన వడ్డిపాళెంగ్రామంలో యన్. కనకదాసు (28) అనే వ్యక్తి తన అత్తగారైన బెల్లంకొండ ఏంగాణమ్మ (53)ను హత్య చేశాడని తెలిసింది. శ్రీమతి ఏంగాణమ్మ తన కుమార్తె కుమారు 8 సంవత్సరాల క్రిందట తనకోడాలుకు యిచ్చి వివాహం చేసింది, ఒక సంవత్సరంక్రిందట తనకదాసు ఇంకొక స్త్రీ వ్యామోహంలో పడి భార్యను చిన్న చూపు చూడటం వారిద్దరి మధ్య పర్యవసానాలు తలగడంతో అత్త తోక్యం చేసుకొని తన అల్లుని తూలనాడటం జరుగుతుందేది. క్రమేణ తగవు పరాకాష్ఠవంటుకొని అల్లుడు కోపంతో అత్తను చేతితో కణత మీద కొట్టడంతో ఆమె మరణించింది. నెల్లూరు రూరల్ పోలీసు కేసు రిజిష్టర్ చేసి దర్యాప్తు సాగిస్తున్నారు. (వి)

తెలుగుదేశంతో పోలీసుల కుమ్మక్కు : నాయుడు ఆరోపణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 16 : హైదరాబాద్ నగరపాలక సంఘానికి జరిగిన ఎన్నికలలోకి, తెలుగుదేశం పార్టీతో పోలీసులు, అధికారయంత్రాంగం కుమ్మక్కుపై ఉన్నతస్థాయి విచారణ జరపాలని భారతీయ జనతాపార్టీ డిమాండ్ చేసింది.

బి. జె. పి. ప్రధానకార్యదర్శి శ్రీ ఎం. వెంకయ్యనాయుడు శనివారం సాయంత్రం పత్రికలవారితో మాట్లాడుతూ నగరపాలక సంఘ ఎన్నికలు న్యాయంగా స్వేచ్ఛగా జరగవని తాము వెలిబుచ్చిన భయాందోళనలు నిజమయ్యాయని అన్నారు. ఎన్నికలు న్యాయంగా, స్వేచ్ఛగా జరుపుమని మొన్న ముఖ్యమంత్రి శ్రీ రామారావు రేడియో టి.వి.ల ద్వారా ఇచ్చిన హామీకి పూర్తి విరుద్ధంగా నిన్న ఎన్నికలు జరిగాయని ఆయన విమర్శించారు.

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఏ ఎన్నికల్లోను, ఏ ప్రభుత్వం ఇంత దారుణంగా వ్యవహరించలేదని ఆయన విమర్శించారు.

పోలీసుల సహకారంతో తెలుగుదేశం కార్యకర్తలు అనేకచోట్ల బూత్‌లను స్వాధీనం చేసుకున్నారనీ, అడ్డంవచ్చిన బి.జె.పి. ఏజెంట్లను కొట్టి బయటకు తరిమివేశారనీ 18 పోలింగు కేంద్రాలలో ఉన్న తమ పార్టీ పోలింగు ఏజెంట్లను అరెస్టు చేయడం దారుణమని ఆయన అన్నాడు.



రాష్ట్రపతి శ్రీ జైల్‌సింగ్ ఈ నెల 9న పూరీ జగన్నాథంవద్ద శ్రీ చైతన్య మహాప్రభు అయిదవ శతజయంతి ఉత్సవాలకు హాజరయినప్పటి ఫొటో.

కందుకూరు కళాశాలలో కొట్లాట

కందుకూరు, ఫిబ్రవరి 16 : ఇక్కడి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇరువర్గాల మధ్య కళాశాల ఆవరణలో జరిగిన కొట్లాట కారణంగా బుధవారం పి. డి. ఎస్. ఓ. విద్యార్థులకు దెబ్బలు తగులగా, ఇద్దరు వ్యక్తులకి తీవ్రమైన గాయాలు తగలడంతో ఒంగోలు ప్రభుత్వ ఆసుపత్రికి పంపారు. ఇండిపెండెంటు వర్గానికి చెందిన ఇద్దరువిద్యార్థులకు గాయాలు తగిలాయి. ప్రాథమిక చికిత్స కందుకూరు ప్రభుత్వ ఆస్పత్రిలో చేశారు.

విద్యార్థులు యథావిధిగా కళాశాలకు వెళ్ళారు. తరగతులు ప్రారంభంఅయిన కొద్దిసేపటికి కళాశాల తరగతి గదుల వెలువలనుండి ఏదో పెద్ద విజిల్ శబ్దాలు చేసుకొంటూ ఒక గుంపు వచ్చి, ఆ ఊరులోనే ఒక వర్గానికిచెందిన విద్యార్థులు పి.డి.యస్.యు.విద్యార్థులను కొట్టారట. అయితే ఈ పరిస్థితి విద్యార్థిని, విద్యార్థులకు గతాన్ని గుర్తు చేసింది. ఈ కొట్లాట సందర్భంగా కళాశాలలో ఇరుక్కుపోయిన విద్యార్థినులు తీవ్రభయాందోళనకు గురిఅయ్యారు.

పోలీసులు రంగంలోదిగి దెబ్బలుతిన్న వారికి చికిత్సకి అనుమతిస్తూ సంతకం చేశారు. ఇరువర్గాల వారిని పిలిపించి సమావేశపరచి సర్దుబాటు చేస్తున్నారు.

గత కొద్ది సంవత్సరాలు పి. డి. యస్. యు., ఇండిపెండెంటు వర్గాల మధ్య విద్యార్థి సంఘ ఎన్నికల విషయాలలో ఏర్పడిన వివాదాలే ఈ కొట్లాటలకుదారి తీసిందని తెలుస్తోంది. అప్పటి నుండి కొట్లాటలు తరచూ జరుగుతూఉన్నాయి.

ఈ సంవత్సరం విద్యార్థిసంఘ ఎన్నికల విషయంలో కొన్ని అవకతవకలు జరిగాయని రెండు విద్యార్థి సంఘాలు కోర్టుకు వెళ్ళాయి. అయితే ఆనాటినుండి కోర్టులో ఉండడంతో ఎలాంటి గొడవలు లేవు. కాని ఇటీవల కోర్టు ఆ ఎన్నికల గురించిన పిటిషన్‌పై తీర్పు యిచ్చినట్లు తెలుస్తోంది. అప్పటి నుండి ఆధిపత్యం చెలాయించినట్లు తెలిసింది, ఆ మేరకు వివాదాలను మనసులో పెట్టుకున్న వర్గాలు ఏదో సాకులు పెట్టుకొని అశాంతిని సృష్టించుకొంటున్నాయి.

కందుకూరులో కళాశాలలో శాంతి భద్రతలు కాపాడేందుకు ఈ నెల 21వ తేదీవరకు సెలవు ప్రకటించారు. నగరంలో శాంతిభద్రతలు కాపాడేందుకు పంచాయతీ పరిధిలో 144వ సెక్షన్ విధించి ఒంగోలునుండి అదనపు పోలీసు బలగాలను రప్పించారు.

నిందితులకొరకు నగరంలో గాలింపు చర్యలు చేపట్టారు. ఈ సంఘటనపై ఒంగోలు పోలీసు సూపరింటెండెంటు కందుకూరువచ్చి విచారిస్తున్నట్లు తెలుస్తోంది.

గుర్తింపు కార్డులు వుండాలి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 16 : హైదరాబాద్ నగరపాలక సంఘానికి శనివారం జరిగిన పోలింగ్‌లో పెద్దఎత్తున రిగ్గింగ్ జరిగిందనే ఆరోపణలు వచ్చినందున వివిధ రాజకీయ పార్టీల నాయకులతో నగరపాలక సంఘ ప్రత్యేక అధికారి శ్రీ సి. అర్జునరావు ఆదివారం ఉదయం సమావేశం జరిపారు

కార్పొరేషన్‌కు తిరిగి ఎన్నికలు నిర్వహిస్తే న్యాయపరమైన చిక్కులు వస్తాయన్నారు. వోట్లలెక్కింపు కొనసాగించవలసిందిగా కాంగ్రెస్, జనతా, మజ్లిస్ పార్టీల ప్రతినిధులు కోరారని శ్రీ అర్జునరావు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ చెప్పారు.

ఈ ఎన్నికలు రద్దుచేసి వోటర్లకు గుర్తింపు కార్డులు ఇచ్చి తిరిగి ఎన్నికలు జరిపించాలని సి పి ఐ, సి పి ఎం, బిజెపి, ప్రతినిధులు డిమాండ్ చేసినట్లు ఆయన తెలిపారు.

అన్ని పార్టీలు కలిసి ఒప్పుకుంటే తిరిగి పోలింగ్ జరిపేందుకు తమ పార్టీకి అభ్యంతరం లేదని తెలుగుదేశం పార్టీ ప్రతినిధి చెప్పారని శ్రీ రావు తెలిపాడు.

ఈ సమావేశానికి శ్రీయుతులు ఎన్. చంద్రదాబునాయుడు (తెలుగుదేశం), యం. వెంకయ్యనాయుడు, ఎ. నరేంద్ర, బి. దత్తాత్రేయ, దాల్‌రెడ్డి (బి జె పి), నాయని నరసింహారెడ్డి (జనతా), సుల్తాన్ సలావుద్దీన్ ఒవైసీ, ముకరమ్ముద్దీన్ (మజ్లిస్), గిరిప్రసాద్ (సి.పి.ఐ) ఎన్. రాఘవరెడ్డి (సి. పి. ఎం) హాజరయ్యారు.

పూర్తిగా రిగ్గింగ్ జరిగిందని చెప్పడానికి, జరగలేదని చెప్పడానికి పూర్తి ఆస్కారం లేదని శ్రీ అర్జునరావు ఒక ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

కాంగ్రెస్ ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరు కాలేదని, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ జలగం వెంగళరావు ఫోన్‌లో మాట్లాడగా తిరిగి ఎన్నికజరిపితే న్యాయ పరమైన చిక్కులు రాగలవని కనుక వోట్లలెక్కింపు కొనసాగించడం ఫలితంగా చెప్పారని ఆయన తెలిపాడు.

శ్రీకాళహస్తి నుండి సేలంకు బస్సు

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 16: ఇక్కడి నుండి అంతరాష్ట్రకేంద్రంసేలంకు ఆర్. టి.సి.బస్సు యీనెలాఖరులోగా ప్రారంభించగలమని డిపోమేనేజరు శ్రీ ప్రకాష్ వర్మ చెప్పాడు. విజయవాడ, మద్రాసు రూట్లు పరిశీలనలో వున్నాయని, నేలుచెర్లె గ్రామం, గ్రామీణ సర్వీసును, బిమవరం వరకు పొడిగించుటకు సర్వే చేయగలమని చెప్పాడు. కాసరం గ్రామం చాలా పెద్దకూడలి, అచ్చటికి బస్సు సర్వీసును పొడిగించాలన్న సూచనలను, స్వీకరిస్తు పిల్లయేడు వద్ద ఒక వట్టల్ నిర్మించాలన్నాడు. పేపలిలో ప్రారంభించ గలమన్నాడు. ప్రస్తుతం 57 సర్వీసులు తిరుగుతున్నాయి. మరో 23 సర్వీసులు చేర్చగలమని చెప్పాడు. మార్చి నుండి పీక్ సీజనులో ప్రతి అర్ధగంటకు ఒక నాన్ స్టాప్ బస్సును తిరుపతికి గతంలో లాగా పునరుద్ధరించ గలమని చెప్పాడు. (క)

రు.5లక్షల విలువయిన ధాన్యంతో దళారి పరారి!

ఖమ్మం, ఫిబ్రవరి 16 : సూర్యాపేట తాలూకా దిర్శినవల్లి గ్రామ నివాసియైన తోటపల్లయ్య (పిరిని పుడుషోత్తం అని కూడా పిలుస్తుంటారు) హుజూర్‌నగర్ తాలూకా నేరేడుచర్ల మండలం ధాచారం గ్రామంలో దాదాపు 10 సంవత్సరాల నుండి రైతుల నుండి ధాన్యం తీసికొని దానిని మార్కెట్‌చేసి కమీషన్ మినహాయించుకొని రైతులకు సొమ్మును చెల్లిస్తూ అతి నమ్మకంగా వ్యాపారంచేస్తున్నాడు. ఇతను ప్రతిసారి ధాన్యం సూర్యాపేట మార్కెట్‌కు లారీలద్వారా తీసుకొని వెళ్ళి ధాన్యం అమ్మిస్తుంటాడనితెలిసింది.

ఈ సంవత్సరంకూడా రైతులు తమకు వండిన పంటంతా దాదాపు 34 మంది 3182 బస్తాల ధాన్యం అతనికి అప్పచెప్పారు. కాని ఈపారి ధాన్యం బస్తాలతో సహా తన కాపురానికికూడా పుడుషోత్తం దాదాపు గ్రామం నుండి రాత్రికి రాత్రి తరలించి పరారయినాడు. అతని యింటి వద్ద ప్రతిరోజు ఏదో ఒకలారీలోడ్ అవుతుండటంతో సహజంగా వ్యాపార నిమిత్తం జరుగుతుందని భావించి గ్రామ రైతులు పట్టించుకోలేదు. కాని అసలుకే ఎసరుపెట్టి రైతుల ధాన్యం బస్తాలతో పరారీ అయ్యాడు.

ఈ విషయం గ్రామ రైతులు గమనించారు. అతని యింటికి తాళం వేసి వుండటం గమనించి వండిన పంటంతా దళారి చేతిలో పెట్టామని, చేసిన కృషి గంగలో పోసామని రైతులు గుండెలు బాదుకుంటున్నారు.

రైతులకు అన్యాయం చేసి అతి నమ్మకంగా మోసంచేసి గ్రామం నుండి పరారయిన పుడుషోత్తంను వెంటనే గాలించవల్సిందిగా రైతులు కోరుతున్నారు.

అతని చేతికి చిక్కిన ధాన్యం ఖరీదు సుమారు 5 లక్షల రూపాయల దాకా వుంటుందని, గ్రామస్థుల వద్ద నుండి అతను దాదాపు 2 లక్షల దాకా అప్పులు సయితం చేసాడని రైతులు అరోపించారు.

అతని ఆచూకి తెలిసినవారికి దాచారం గ్రామ రైతులు తగిన బహుమానం కూడా యిస్తామని ప్రకటించారు.

ఈ విషయమై కడుసమర్థవంతమైన నల్లగొండ జిల్లా కలెక్టరు శ్రీ ఏ. కె. గోయల్ సయితం కల్పించుకుని తమకు న్యాయం జరిగేలా చూడాలని దాచారం గ్రామ రైతులు ఆందోళన వ్యక్తం చేసారు. (క)

వెలుగుచూడని దుప్పట్ల కుంభకోణం

నెల్లూరు, ఫిబ్రవరి 16 : వెంకటగిరి ప్రాంతంలో 1979 తుపాను బాధితుల సహాయార్థం 1980లో భారతరెడ్‌క్రాస్ సంస్థవారు (నెల్లూరు విభాగం) సుమారు. 30 వేల విలువ గలిగిన మేలురకం రగ్గులు, దుప్పట్లు, పాతదుస్తులు వెంకటగిరి సమితికి అందచేశారు. పంపిణీ చేయుటకు అభ్యర్థుల జాబితాలను అయా ప్రాంతాల గ్రామాధ్యక్షుల అధికారులు తయారు చేశారు. కాని పంపిణీలో జాప్యం జరిగింది. ఇంతలో మొత్తం రగ్గులు, దుప్పట్లు, దుస్తులు అర్ధరాత్రి అంతర్ధానమయ్యాయని 1981లో జి. డి. పో. దృష్టికి తీసికొని వచ్చారు.

సర్వసభ్య సమావేశంలో కూడా "దుప్పట్ల మాయం" గురించి చర్చించినప్పుడు సమితి అధ్యక్షులు విచారణ చేసి నిందితులపై చర్య తీసికొంటామని హామీ ఇచ్చారు. పోలీసులకు పిర్యాదు చేయలేదు.

ఈ విషయంపై ప్రభుత్వ నిర్లిప్త వైఖరితోను, అధికారులు స్పష్టంగా వుంటూ పట్టిపట్టని వైఖరితో వుండటం శోచనీయం.

"అవినీతి నిర్మూలన" అంటూ ప్రభుత్వం ప్రకటనలు చేయటం యిలాంటి అవినీతి సంఘటనలపై ఏలాంటి చర్య తీసికొనకుండా వుండటం హాస్యాస్పదం.

ఇప్పటికైనా కుంభకోణం విషయంలో నిద్రావస్థలో వున్న అధికారులు మేలుకొని "దుప్పట్ల దొంగతనాన్ని" గురించి సమగ్రమైన విచారణ జరపాలని పలువురి కోర్కెగా ఉంది. (వి)

అక్టోబర్‌కు జయంతిపురం సిమెంట్ ఫ్యాక్టరీ ఉత్పత్తి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16 : విజయవాడకు 80 కిలోమీటర్ల దూరంలోని జయంతి పురంవద్ద మద్రాసు సిమెంట్స్ వారు77కోట్ల రూపాయల ఖర్చుతో కొత్త సిమెంట్ ఫ్యాక్టరీ నెలకొల్పుతున్నారు.

ఈ కర్మాగారం లో ఈ ఏడాది అక్టోబర్ నివరకు ఉత్పత్తి ప్రారంభమవుతుందని, 1987 నాటికి 70 శాతం ఉత్పత్తి శక్తి వినియోగించ బడుతుందని ఈ కంపెనీ వైస్‌చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఏ. ఆర్. రామకృష్ణ బ్రహ్మన్య రాజా ఇక్కడ విలేఖరులకు తెలిపారు.

ఈ కర్మాగారానికి కాగల మొత్తం ఖర్చులో 45 కోట్ల రూపాయలను ఆర్థిక సహాయసంస్థలు, బ్యాంకులు ఇస్తాయి. మిగిలిన మొత్తం డిబెంచర్లు మొదలయిన వాటిద్వారా సమీకరిస్తారు.

జయంతిపురం సిమెంట్ ఫ్యాక్టరీకి అధునిక సాంకేతిక విజ్ఞానం వినియోగించబడుతుందని, ఏటా 7.5 లక్షల టన్నుల సిమెంట్ ఉత్పత్తి శక్తికలిగి వుంటుందని ఆయన తెలిపాడు.

డెన్మార్క్‌లో సిమెంట్ పరిశ్రమలో సాంకేతిక నైపుణ్యంకలిగిన ప్రసిద్ధసంస్థ సహాయంతో కర్మాగారం నిర్వహణకు ఇంధనం పొదుపుకు సంబంధించి కాంప్యూటర్ కంట్రోలు పద్ధతి ప్రవేశపెడతారు.

కావలి కౌన్సిలర్‌కు కత్తిపోట్లు

కావలి, ఫిబ్రవరి 16 : కావలి మున్సిపల్ కౌన్సిలరు శ్రీ అరబ్ దాల్మీ కత్తిపోట్లకు గురి కావటంతో ఇక్కడి నుంచి ఆయనను నెల్లూరు ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకు వెళ్ళారు. ఎడమ చేతికి తగిలినట్లు ఈ కత్తిపోటువల్ల రెండు వ్రేళ్ళకు రక్త ప్రసరణ సరిగా జరగడం లేదని, ప్రమాద స్థితి తప్పిందని చెప్పబడుతున్నది. కాని ముందు జాగ్రత్త చర్యగా మద్రాసుకు వెళ్ళి నిపుణులచేత చికిత్స చేయించుకోవలసిందిగా డాక్టర్లు యిచ్చిన సలహా మేరకు ఆయనను మద్రాసుకు తీసుకు వెళ్ళారు. (వి)

నెల్లూరులో వికలాంగ విద్యార్థుల హాస్టలు

నెల్లూరు, ఫిబ్రవరి 16 : ఇక్కడ వికలాంగ విద్యార్థినీ విద్యార్థులకు నెలకొల్పిన వసతిగృహానికి యిటీవల జిల్లా సాంఘిక సంక్షేమ శాఖాధికారి శ్రీ యన్. రామస్వామి ప్రారంభోత్సవం చేశారు.

నెల్లూరు జిల్లాలో యిలాంటి హాస్టలు ప్రథమంగా స్థాపించ బడిందని, 50 మంది బాలికలకు ప్రవేశముందని, ప్రస్తుతానికి 9 మంది చేరారని ఆయన చెప్పాడు. (వి)

టెండరు నోటీసు

డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ సప్లయిస్& ట్రాన్స్‌పోర్టు, హెడ్‌క్వార్టర్స్, ఆంధ్ర, తమిళనాడు, కర్నాటక, మరియు కేరళ ఏరియా, బిలాండు గ్రౌండ్సు, మద్రాసు-600 009.

1. 1986 ఏప్రిల్ నుండి 1987 మార్చి వరకు గల కాలం పాటు ఈ దిగువ తెల్పిన సామాగ్రి/సర్వీసుల సప్లయికొరకు రిజిష్టరై వున్న ఎ ఎస్ ఏ కాంట్రాక్టర్ల నుండి సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

వరుస నెం.	ప్రదేశం	ఐటం	సుమారు పరిమాణం కేజీలు	ధరావతు సొమ్ము రూ.	టెండర్లు తెరువబడు తేది
1.	బెంగుళూరు/ వెళహంక	కాఫీ బంగాళాదుంపలు	7,00,000	11,000	3-3-86
2.	తిరుమలగిరి	-డిటో-	9,00,000	11,900	-డిటో-
3.	గోల్కొండ	-డిటో-	5,00,000	6,600	-డిటో-
4.	ఆవడి	కాఫీ మాంసం	50,000	9,000	-డిటో-
5.	త్రివేంద్రం	-డిటో-	60,000	14,500	-డిటో-
		ఎముకలతోకూడినమాంసం	3,000		
6	మద్రాసు/ (పోర్టబ్లయిర్ కొరకు)	ఎముకలతోకూడినమాంసం	60,000	6,900	-డిటో-
7.	తిరుపలగిరి	సాధారణ వంటచెరకు	4,33,000	13,300	-డిటో-
		వంటచెరకు ముక్కలు	16,80,000		
		సాధారణ వంటబొగ్గు	4,00,000		
		లైమ్ క్విక్	3,500		

2. టెండరు ఫారములు కావలసిన కాంట్రాక్టర్లు/సంస్థలు కంట్రోలర్ ఆఫ్ డిఫెన్సు అకౌంట్సు, బెంగుళూరు పేర్న రూ. 25/- లకు మినిటరీ రసీదులు/పోస్టల్ ఆర్డరు దాఖలుపర్చి వాటిని ఈ క్రింది సంతకందారుని నుండి పొందవచ్చు.

3. ఇంతవరకు రిజిష్టరు కానట్టి వ్యక్తులు/సంస్థలు కూడ పైన తెల్పిన నిర్ణీత సొమ్ము చెల్లించి టెండరు ఫారములు పొందవచ్చు. అయితే వీరు టెండర్లు తెరువబడక ముందు తమ పేర్లు రిజిస్టరు చేయించుకుంటేనే వీరి టెండర్లు పరిశీలించబడుతాయి.

4. వివరంగా గల సూచనలు కాంట్రాక్టర్లకు / సంస్థలకు టెండర్లు సేకరించే సమయంలో జారీ చేయబడుతాయి.

Sd. XXX
(R P Nair)
Colonel
Offg DDST
Executive Officer

భూ సేకరణ ప్రకటన

ఆర్. సి. హెచ్ 2-11449/85 తేది : 22-1-86

సమూనా 2-ఎ

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన నెల్లూరుజిల్లా, దగదర్తి మండలంలోని, పెదపుత్తేడు గ్రామంలోవున్న భూమి ప్రజాహిత కార్యాలకు అంటే పేదవారికి ఇంటి నివేశనముల నిమిత్తం అవసరమైనట్లు నెల్లూరు జిల్లా కలెక్టరు వారు భావించినందున 1923 భూసేకరణ [సవరణ చట్టం] 38వ చట్టం ద్వారా సవరించిన విధంగా 1894 భూసేకరణ చట్టంలోని 4వ విభాగపు [1]వ ఉపవిభాగంలోని నిబంధనల మేరకు ఆ విషయంగురించి అందరు సంబంధించినవారందరి ఎరుక నిమిత్తం ఇందుమూలంగా నోటీసు యివ్వడమయింది. నెల్లూరుజిల్లా కలెక్టరు వారు చట్టంలోని 4వ విభాగపు [2]వ ఉప విభాగంద్వారా లభ్యమైన అధికారాలను వినియోగించేందుకు దగదర్తి మండల రెవిన్యూ అధికారికి, ఆయన నిబ్బందికి, పనివారికి ఇందుమూలంగా అధికార మిస్తున్నారు.

ఆ చట్టంలోని 3వ విభాగపు (సి) ఉప విభాగం క్రింద నెల్లూరుజిల్లా కలెక్టరువారు దగదర్తి మండల రెవిన్యూ అధికారిని ఆ చట్టంలోని 5-ఎ విభాగం క్రింద కలెక్టరు కర్తవ్యాలను నిర్వర్తించేందుకు ఇందుమూలంగా నియమిస్తున్నారు.

షెడ్యూలు

జిల్లా: నెల్లూరు మండలము : దగదర్తి గ్రామము: పెదపుత్తేడు

సర్వే నెంబరు	భూమి యొక్క వివరము	అనుభవదారు పేరు	భూమి విస్తీర్ణం ఎ.సెం.	సాగు భూమి లేకపోతే
112-ఎ	మెట్ట	వేమిరెడ్డి స్వర్ణలత భర్త దాబురెడ్డి	1-19½	సాగు
		తుంగ లక్ష్మీకాంతమ్మ భర్త పాండురంగారెడ్డి	1-33	"
		తుమ్మల కౌసల్యమ్మ భర్త కోటారెడ్డి	1-99½	"
		మొత్తం :	4-52	

[సం.] జన్నత్ హుస్సేన్,
జిల్లా కలెక్టరు, నెల్లూరు.

భూ సేకరణ ప్రకటన

ఆర్. సి. హెచ్. 2-1625/85 తేది : 22-1-86

5-ఎ సమూనా

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన సుమారు ఎ 2-41 విస్తీర్ణం గల భూమి ప్రజాహిత కార్యాలకు అంటే పేదవారికి యింటి నివేశనముల నిమిత్తం అవసరమై ఉందని, భూసేకరణ చట్టంలో 3, 7 విభాగాల క్రింద కలెక్టరువారి కర్తవ్యాలను నిర్వర్తించేందుకు కోవూరు మండల రెవిన్యూ అధికారిని నియమిస్తూ ఆ భూమిని సేకరించే నిమిత్తం ఉత్తర్వును జారీ చేయవలసిందిగా ఆదేశించడమయినదని నెల్లూరు జిల్లాకలెక్టరు వారు ఆ చట్టంలోని 6వ విభాగం క్రింద ఇందుమూలముగా ప్రకటించుచున్నారు. ఆచట్టంలోని 17వ విభాగపు (1) వ ఉప విభాగం క్రింద నెల్లూరు జిల్లా కలెక్టరువారు ఆ చట్టంలోని 9 వ విభాగపు (1)వ ఉప విభాగంలో తెలియచేసిన నోటీసును ప్రచురించిన తేదీనుండి 15 రోజులు ముగిసిన మీదట/ ఆ భూమిని స్వాధీనం చేసుకోవలసిందిగా కూడా ఆదేశిస్తున్నారు. ఆభూమి ప్లానును కోవూరు మండల కార్యాలయములో ఉంచడమయింది. దానిని కార్యాలయపు పనివేళలలో ఏ సమయంలోనైనా తనిఖీ చేసుకోవచ్చును.

షెడ్యూలు

జిల్లా : నెల్లూరు మండలం : కోవూరు గ్రామము : గంగవరం

సర్వే నెం.	భూమి యొక్క వివరము	అనుభవదారు	భూమి విస్తీర్ణము ఎ. సెం	సాగు భూమా లేక లేకపోతే
(1)	(2)	(3)	(4)	(5)
1-9 బి	మెట్ట	సిద్దారెడ్డి చంద్రారెడ్డి తండ్రి రెడ్డపరెడ్డి	1-20	
1-9 సి	"	వేమిరెడ్డి క్రిష్ణారెడ్డి తండ్రి రామిరెడ్డి	1-21	
		మొత్తము :	1-41	

[సం.] జన్నత్ హుస్సేన్,
జిల్లా కలెక్టరు, నెల్లూరు.

భూ సేకరణ ప్రకటన

ఆర్.సి. హెచ్. 2-11452/85 తేది : 22.1.86

5-ఎ సమూనా

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన సుమారు ఎ. 0-21 విస్తీర్ణం గల భూమి ప్రజాహిత కార్యాలకు అంటే పేదవారికి దారి నిమిత్తం అవసరమై ఉందని, భూసేకరణ చట్టంలోని 3, 7 విభాగముల క్రింద కలెక్టరువారికర్తవ్యాలను నిర్వర్తించేందుకు వరికుంటపాడు మండల రెవిన్యూ అధికారిని నియమిస్తూ ఆభూమిని సేకరించే నిమిత్తం ఉత్తర్వును జారీచేయవలసినదిగా ఆదేశించడమయినదని నెల్లూరు జిల్లా కలెక్టరువారు ఆ చట్టంలోని 6 వ విభాగంక్రింద యిందుమూలముగా ప్రకటించుచున్నారు. ఆ చట్టంలోని 17వ విభాగపు (1) ఉప విభాగం క్రింద నెల్లూరుజిల్లా కలెక్టరువారు ఆ చట్టంలోని 9 వ విభాగపు (1) వ ఉప విభాగంలో తెలియచేసిన నోటీసును ప్రచురించిన తేది నుండి 15 రోజులు ముగిసిన మీదట ఆ భూమిని స్వాధీనం చేసుకోవలసిందని కూడా ఆదేశిస్తున్నారు. ఆ భూమి ప్లానును వరికుంటపాడు మండల రెవిన్యూ కార్యాలయములో ఉంచడమయినది. దానిని కార్యాలయపు పనివేళలలో ఏ సమయంలోనైన

కీర్తిశేషులు శ్రీమతి
జొన్నాడ నారాయణమ్మ
రాజమండ్రి–మరణం: తేది 7-1-1986

అమ్మా!
నీ మధుర స్మృతులను సదా స్మరించుకుంటూ, నీ బాటలోపయనించు నీ కుటుంబ సభ్యులు. భగవంతుడు నీ దివ్య ఆత్మకు శాంతి చేకూర్చుగాత.

కుమారులు : కోడళ్ళు :
జె. వెంకటరావు –నరోజినిదేవి
జె. కోటేశ్వరరావు–లక్ష్మి
కె. సోమరాజు –సత్యవతి
అల్లుళ్ళు : కుమార్తెలు :
పి. వెంకన్న –పి.రామాయమ్మ
జి. బాబ్జిరావు –జి. శిరోమణి
మరియు
మనవలు, మనుమరాండ్రు, బంధువులు.

హెచ్. ఎం. టి.
ఆటోమాటిక్ రిస్ట్‌వాచ్
వెల : 25 రూపాయలు మాత్రమే.
21 జ్యూయల్స్, హెచ్.ఎం.టి. ఆటోమాటిక్ రిస్ట్‌వాచ్ చెయిన్ సిస్టమ్ కలిగినది. పేరెళ్ళ గ్యారంటీ. కేవలం 25 రూపాయలు మాత్రమే. పోస్టేజీ ప్యాకింగ్ ఛార్జీలు అదనంగా పది రూపాయలు.
ANITA TRADING Co.(B)
P.O. Sheikhpura (MONGHYR)

INDIAN COUNCIL OF AGRICULTURAL RESEARCH

Jawaharlal Nehru Awards for Outstanding Post-Graduate Research in Agriculture 1986

The Indian Council of Agricultural Research invites applications from post-graduate students who have obtained their Ph.D. degree during the year 1986 in the fields of agriculture/animal sciences (including fisheries) and home science for "Jawaharlal Nehru Award for Outstanding Post-graduate Research in Agriculture 1986" There will be ten prizes of Rs. 5,000/- each for outstanding research work of the following nature :—

"Which may have bearing on finding a solution to any important national problem in the field of Agriculture, which is likely to have an impact on increasing the production or improving the quality of any important crop for human nutrition or animal productivity or increasing the technological efficiency of any process of economic importance connected with agriculture"

Candidates shall be required to submit the following documents through the Head of the Institute from where the thesis has been obtained :—

(1) A copy of the thesis submitted by them for the award of the doctoral degree.

(2) A certificate from the guide of the candidate for Ph.D. degree stating the extent to which the work is the candidate's own contribution.

(3) 6 copies of the synopsis indicating precisely and in concise terms the work done by the candidate.

(4) 6 copies of the bio data with complete address for correspondence with telegraphic address if possible.

The certificate awarded to the candidate for Ph.D. degree may also be sent. There is no prescribed proforma for applying for this award. Each candidate will be judged on the basis of the originality and the applied value of the investigations as revealed in the thesis submitted by him. In all matters relating to the award the decision of the Council shall be final and no correspondence on this account will be entertained.

Application with complete documents as mentioned above addressed to Shri Kishori Lal, Additional Secretary, (A), Indian Council of Agricultural Research, Krishi Bhavan, New Delhi-110001 should be sent so as to reach on or before **15th May, 1986**. The last date for candidates in the Andaman and Nicobar Islands, Lakshadweep States/Union Territory in the North Eastern Region, Ladakh Division of J&K State and Sikkim is **30th May, 1986**. The award winning thesis will be retained by the Council for record. In case the application is not accompanied by a copy of thesis and the required number of synopsis and bio-data, the application is liable to be rejected at the screening stage.

davp 852(11)/85

క్రీడారంగం:

హాకీలో పాకిస్తాన్ గెలుపు

కలకత్తా, ఫిబ్రవరి 16 : భారత్–పాకిస్థాన్ జట్లమధ్య నిన్న ఇక్కడ జరిగిన మొదటిహాకీ పోటీలో పాకిస్థాన్ 3-2 గోల్సు తేడాతోవిజయంసాధించింది.

ఆట ప్రథమార్థంలో పాకిస్థాన్‌రెండు గోల్సుచేసింది. భారత్ ఒకగోలు చేసింది.

పాకిస్థాన్ ఆటగాళ్లు మొదటినుండి దాగా విజృంభించి ఆడారు. ఆట ప్రథమార్థంలో భారత్ ఆటగాళ్ళు వెనుకబడి పోయారు. హర్‌దీవెనింగ్ ఒక గోలు, కెప్టెన్ షహీద్ ఒకగోలు చేశారు.

భారత ఆటగాళ్ళు తమకు లభించిన పెనాల్టీ కార్నర్ అవకాశాలను గోల్సుగా మార్చుకోలేకపోయారు.

మెహర్‌బాబా ప్రతిభ

జైపూర్, ఫిబ్రవరి 16 : ఆంధ్ర. రాజస్థాన్ జట్ల మధ్య ఇక్కడ జరుగుతున్నరంజీక్వార్టర్‌ఫైనల్స్‌లోఆంధ్రజట్టు తొలిఇన్నింగ్స్‌లో185పరుగులుచేసింది.

మొదటి రోజు 110 పరుగులకే 7 వికెట్లు కోల్పోయిన ఆంధ్ర జట్టును మెహర్ బాబా ఆదుకున్నాడు. మెహర్ బాబా 76 పరుగులుచేశాడు.

నిన్న ఆట ముగిసే సమయానికి రాజస్థాన్ వికెట్ నష్టపోకుండా 79 పరుగులు చేసింది.

మెహర్‌బాబా నిన్న ఒక కవర్‌లో రెండు సిక్సర్లు. ఒక బౌండరీ కొట్టాడు.

రాజస్థాన్ వికెట్ నష్టపోకుండా 79 పరుగులు చేయడంతో మొదటి ఇన్నింగ్స్‌లో ఆధిక్యత సంపాదించే అవకాశం వుంది.

బొంబాయి 1వికెట్టుకు 93 పరుగులు

మద్రాసు,ఫిబ్రవరి16: ఇక్కడ తమిళనాడు బొంబాయిజట్లమధ్య ఇక్కడజరుగుతున్న రంజీక్వార్టర్‌ఫైనల్స్‌లోబొంబాయి జట్టు నిన్న ఆట ముగిసేసమయానికి ఒక వికెట్టునష్టానికి 93 పరుగులు చేసింది, అంతకుముందు తమిళనాడు 233 పరుగులకు అంతా అవుటయ్యారు.

వర్షంవల్ల నిన్న 227 నిముషాల ఆటకు అంతరాయం కలిగింది. రెండు ఇన్నింగ్స్‌లో జరగడం కష్టం కనుక మొదటి ఇన్నింగ్స్‌లో ఆధిక్యత కోసం బొంబాయి తన దృష్టిని కేంద్రీకరించింది.

హట్టంగడి 31పరుగులకు అవుటయ్యాడు. రాత్‌పుట్ 53, జె. సింహాని 4 పరుగులతో ఆడుతున్నారు.

ఢిల్లీస్కోరు 604

పూనే, ఫిబ్రవరి 16 : మహారాష్ట్ర–ఢిల్లీ జట్ల మధ్య ఇక్కడ జరుగుతున్న రంజీక్వార్టర్ ఫైనల్స్‌లో ఢిల్లీ జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 604 పరుగులు సాధించింది. రెండవరోజు ఆడటానికి మహారాష్ట్రకు వ్యవధి లేకపోయింది. రామన్‌లాంబా231, సురేందర్‌ఖన్నా93, మనోజ్ ప్రభాకర్119పరుగులుచేశారు.

మార్చి 14.16ల్లో రాష్ట్ర వికలాంగుల ఆటల పోటీలు

విజయవాడ, ఫిబ్రవరి 16 : మార్చి 14-16 తేదీల్లో తిరువతిలో రాష్ట్రస్థాయి వికలాంగుల ఆటలపోటీలు జరుగుతాయి.

సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యాన ఇక్కడ రెండు రోజులపాటుజరిగిన జిల్లాస్థాయి ఆటల పోటీల ముగింపు సభలో ముఖ్యఅతిథిగాపాల్గొంటూడిప్యూటీ డైరెక్టర్ శ్రీ కె.చంద్రశేఖరరావు క్రీడల పట్ల ఆసక్తి కనబరుస్తున్న వికలాంగులను అభినందించారు.

నలుగురు వికలాంగులకు మూడు చక్రాల సైకిళ్లు, నలుగురికి చేతికర్రలు ఆయన అందచేసారు.

120మంది వివిధ పోటీల్లో పాల్గొనగా దాదాపు 100 మందికి బహుమతులను ఆయన అందజేసారు.

క్రీడామండలి కోచ్ శ్రీ రామమోహన్ అధ్యక్షత వహించారు.

పరోఇసీదేవి హాలువద్ద పోలింగ్ కేంద్రంలో ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు వోటు వెస్తున్న దృశ్యం.

ఇరాక్‌చే 19 ఇరాన్ నావల ముంచివేత

బాగ్దాద్, ఫిబ్రవరి 16 : ఇరాక్ యుద్ధ విమానాలు నిన్న 19 ఇరాన్ నావలపై బాంబులు వేయగా, అవి సముద్రంలో మునిగి పోయాయని బాగ్దాద్‌లో సైనిక ప్రతినిధి ఒకరు చెప్పారు.

గల్ఫ్ ఉత్తర ప్రాంతంలో ఇరాక్ రేవు పట్టణమైన అల్‌ఫావు దక్షిణంగా వున్న అల్ అమిక్ వైపు వెడుతున్న అయిదు ఇరాన్ నావలపై, ఇరాక్ విమానాలు దాడిచేశాయి. ఈ నావలు మంటలతో సముద్రజలాల్లో మునిగి పోయాయి. మరో రెండుసార్లు కూడా ఇరాక్ విమానాలు, ఇరాన్ నావలమీద దాడిచేసి అగ్నివర్షం కురిపించాయి. కాని, ఈ దాడుల వివరాలను ఇరాక్ వెల్లడించలేదు.

షట్–అల్–అరబ్ జలమార్గంలో ఇరాన్ దళాలు గత ఆదివారం నుంచి దాడులు సాగిస్తున్నాయి. గల్ఫ్‌కు బాగ్దాద్‌నుంచి గరళహాదారులను ధ్వంసం చేయడం ఇరాన్ లక్ష్యం. ఈ జలమార్గాన్ని దాటడంలో సవలం చెందిన ఇరాన్ దళాలమీద ఇరాక్ యుద్ధ విమానాలు నిన్న ఒక్కరోజున 170 సార్లు దాడులు జరిపాయి. గత నాలుగు రోజుల లోను ఇరాక్, ఇరాన్ దళాలమీద 1336 సార్లు దాడులు జరిపిందని వెల్లడించబడింది.

ఇరాన్ ప్రకటన

ఇదిలావుండగా, షట్–అల్–అరబ్ జనమార్గాన్ని అదుపు చేయడంలో తమ దళాలు విజయవంతంమైనవని టెహరాన్ రెడియో చేసిన ప్రకటన పారిస్‌లో ప్రెంచి వార్తాసంస్థ ఉటంకించింది.

ఇరాక్ రసాయనిక ఆయుధాలను ప్రయోగిస్తున్నదని, ఈ విషయాన్ని రుజువు పరుచుకోడానికి అంతర్జాతీయ రెడ్ క్రాస్ సంస్థ తన బృందాలను పంపాలని విజ్ఞప్తి చేసింది.

షట్–అల్–అరబ్ మీద కనిపించిన రెండు ఇరాన్ బాంబర్ విమానాలను కూడా తమ దళాలు కూల్చివేసినవని ఇరాన్ ప్రకటించింది.

బడ్జెట్ సమావేశాల్లో ధరల పెరుగుదలపై తె.దే.చర్చ

(ఆంధ్రపత్రిక విలేఖరి)

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16 : ఈ నెల 20 నుంచి ప్రారంభమయ్యే పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో తెలుగుదేశం పార్టీ చర్చకు లేవనెత్తే సమస్యలలో ధరల పెరుగుదల ప్రధానమైనది. తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ నాయకుడు శ్రీ పి. ఉపేంద్ర సోమవారంనాడు హైదరాబాద్‌లో తమను కలుసుకున్న ఢిల్లీ విలేఖరుల బృందానికి పైవిషయాన్ని వెల్లడించారు.

వంటనూనె, రాంస్వరూప్ కేసుకు సంబంధించిన ఇతర ప్రశ్నలను పార్టీ లేవనెత్తుతుందని కూడా ఆయన పేర్కొన్నారు.

గూడచారి కేసునుగురించి ప్రస్తావిస్తూ రాంస్వరూప్ కేసులోదాఖలు చేయబడిన ధార్మికీటులో ఆరోపించినట్లుగా తాము ఎన్నడూ తైవాన్‌కు వెళ్ళలేదని శ్రీ ఉపేంద్ర పునరుద్ఘాటించారు.

నేడే విశాఖ బంద్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విశాఖపట్నం, ఫిబ్రవరి 16 : విశాఖ ఉక్కు కర్మాగారం వలన భూములు, ఇండ్లు పోగొట్టుకున్న నిర్వాసితులకి ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాల మేరకి ఉద్యోగాలు యివ్వడంలో జరుగుతున్న జాప్యానికి, ఉద్యోగాలు ఇవ్వకుండా అడికాడులు చెబుతున్న రకరకాల సాకులకి నిరసనగా అఖిలపక్ష కార్యాచరణసమితి వారు రేపు అనగా ఫిబ్రవరి 17 సోమవారం విశాఖబంద్ జరపడానికి నిర్ణయించినట్లు ఉద్యమం నాయకులు తెలుగుదేశంపార్టీ పార్లమెంట్ సభ్యుడు శ్రీ భాట్టం శ్రీరామమూర్తి ఈ ఉదయం ఇక్కడ పత్రికా ప్రతినిధులసమావేశంలో పేర్కొన్నారు.

విశాఖపట్నం బంద్ నిర్వహణలో తెలుగుదేశం పార్టీ, కాంగ్రెసు, జనతా, ఉభయకమ్యూనిస్ట్ పార్టీలు పాల్గొంటున్నాయని కూడా శ్రీ భాట్టం తెల్పారు.

ఈ వారంలో అఖిలపక్ష కార్యాచరణ వర్గం ఒకటి విశాఖపట్నం నుండి ఢిల్లీకి వెళ్ళి ఉక్కు కర్మాగారం నిర్వాసితుల సమస్యలు గూర్చి ప్రధానమంత్రితోను, ఉక్కుశాఖ మంత్రితోనూ ఇతర అధికార్లతోను సంప్రదించడానికి నిర్ణయించామని శ్రీ భాట్టం శ్రీరామమూర్తి పేర్కొన్నారు.

నిర్వాసితులుగా గుర్తించబడినవారందరికీ కర్మాగారంలో ఉద్యోగాలుఇవ్వాలని ఉద్యోగాలు ఇవ్వలేనివారికి స్వయం ఉపాధి పథకం క్రింద వృత్తి చేపట్టడానికి ఆర్థిక సహాయం ఇవ్వాలని, భూములుఇండ్లు స్వాధీనంచేసుకున్నవారి అస్తులకి అదనపు నష్ట పరిహారాలు ఇవ్వాలని కోర్టులకు వెళ్ళి ఎక్కువ నష్ట పరిహారం పొందగలిగిన వారితో సమానంగా కోర్టులకు వెళ్ళని నిర్వాసితులకు కూడా అదనపు నష్ట పరిహారాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని తాము అభ్యర్థిస్తున్నట్లు శ్రీ భాట్టం పేర్కొన్నారు.

తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ సభ్యుడు శ్రీ పి. అప్పుల నరసింహం కూడా విలేఖర్ల సమావేశంలోపాల్గొన్నారు.

ఫిబ్రవరి 21 విడుదల!
ఉదయం ఆటనుంచి
PAIR PICTURES
సి.వి.ఎల్.ఎన్.విక్టర్స్
నేటి సమాజానికి ఓ సందేశం!!
LAKSHMI PUBS
పింజల నాగేశ్వరరావు
కె.యస్.ఆర్.సర్మా

చిత్రసమీక్ష

అన్యాయంపై కృష్ణ సందించిన

బ్రహ్మాస్త్రం

సొమ్ముకు న్యాయం అమ్ముడయి పోతున్న ఈ రోజుల్లో న్యాయం జరుగక ఎంతోమంది పేదలు అన్యాయానికి గురవుతున్నారు. అలాంటి వారిని కేవలం మానవతా దృష్టితో ఆదుకోడానికి యిప్పుడిప్పుడే అభ్యుదయ వాదులయిన కొందరు యువన్యాయవాదులు ముందుకు వస్తున్నారు. విజయవాడలో యావత్ భారత దేశం దృష్టిలో పడిన రెండు కేసుల విషయంలో యువన్యాయవాదులు తీసుకొంటున్న చొరవ, చూపుతున్న ఆదర్శం ఇందుకు చక్కటిఉదాహరణ. అన్యాయం అయినవారు ఆరుక్కు తినేవాడయినాసరే ఆదుకుని, అన్యాయం, అధర్మాలపై బ్రహ్మాస్త్రం సంధించిన ఒక యువన్యాయవాది కథను శ్రీ పైర్యలక్ష్మి ఏకస్రవంతకం క్రింద డి. కాశీవిశ్వనాథరావు దారీతారాగణంతో "బ్రహ్మాస్త్రం"చిత్రంగా రూపొందించారు.

పియత్నాంపీడు మందరం కథ ప్రాసిన ఈ చిత్రంలో యువబారిస్టర్ విద్యాసాగర్ కథానాయకుడు. సంపన్నుడయినా కూడా పేదలను ఆదుకోవడం, వారికిజరిగే అన్యాయాలను ప్రతిఘటించి న్యాయస్థానంలో వారికి న్యాయంలభించేటట్లు చేయడం అతడి అభిమతం. అతడిచెల్లెలు జ్యోతి అందురాలు. పిద్యాసాగర్ ఎస్.పి. జగన్నాథ్ చెల్లెలు జయ ప్రేమించుకుంటారు. పట్టణంలో పెద్దమనిషి అయిన నాగరాజు మూలంగా అన్యాయ మయిపోయిన అనూరాధను సాగర్ ఆదుకొని కోర్టుద్వారా ఆమెకు రక్షణకల్పిస్తాడు. నాగరాజు పగపడతాడు. జ్యోతిని బాబా అనే యువకుడు ప్రేమిస్తాడు. అయిద్దరికి సాగర్ పెండ్లి చేస్తాడు. ఒకరోజున గోవన్న అనేవ్యక్తి వచ్చి "నేనొక హత్య చేయబోయాను కోర్టునుంచి నన్ను కాపాడాలి" అని అడుగుతాడు. "మనిషిని కరిచే పిచ్చికుక్కను చంపడం న్యాయమయితే పిచ్చిపిల్లను పాడుచేసిన మనిషిని చంపడంలో ఏమాత్రం తప్పులేదు"ని సాగర్ అభయమిస్తాడు. గోవన్న చంపబోయే మనిషి తన బావమరిదేనని సాగర్‌కు తెలుస్తుంది.

ఎదుటివాడి ఊహకందని పనిచేసి, వారిని నిశ్చేష్టులను చేసి తాను సాధించాలనుకున్న పని సాధించగల యువన్యాయవాది విద్యాసాగర్‌గా హీరో కృష్ణ ప్రదర్శించిన నటన అభిమానులచేత జేజేలు పలికిస్తుంది. "ఆ దేవుడు నాతొలి ముద్దాయి!హృదయంలేనివిందరాయివాడికి గురి నాబ్రహ్మాస్త్రం" అంటూ సాగర్‌గా కృష్ణ అభినయంఅద్భుతం.చిత్రానికేదీవం సాగర్‌గా కృష్ణ, జయగా విజయశాంతిల యుగళ గీతాల దృశ్యాలు ప్రేక్షకులకు కనులవిందు కాగలవు. జగ్గయ్య, రావుగోపాలరావు, వరలక్ష్మి, రాజేంద్రప్రసాద్, రామకృష్ణ, పద్మనాభం, సూతన్ ప్రసాద్, శ్రీలక్ష్మి, పేలు, కన్నడ ప్రభాకర్ ఇతర ముఖ్య పాత్రలను పోషించారు. సిల్క్‌స్మిత ఉగ్గుపాల నృత్యం ఉక్కటుంది. ఏడు ఎర్రరంగు మూడుతీ కార్లతో ఓపెనింగ్ షాట్ బాగా వుంది. సత్యానంద్ మాటలు, చక్రవర్తి సంగీతం, వి. ఎస్. ఆర్. స్వామి ఫొటోగ్రఫీ సమకూర్చారు. మాస్‌కు మతాకల్గించే ఫైటింగ్లు వున్నాయి.

యువ న్యాయవాదులకు ఆదర్శంగా అన్యాయంపై హీరో కృష్ణ సందించిన ఈ "బ్రహ్మాస్త్రం" రూపురేఖలు దిద్దింది. జి. రామమోహనరావు. కృష్ణాలో పద్మాలయ ఫిలింస్ విడుదల.

—వి. ఆర్.

రెండవ బిడ్డ మూడు
సంవత్సరాల తర్వాత



ఏదో ఒక పద్ధతి ఎంచుకోండి

నిరోధ్ కాపర్ 'టి' మ్రింగే మాత్రలు



davp 65/302

సంబరాల దేవిప్రసాద్ సమర్పణ
రాష్ట్రపతి అవార్డు పిక్చర్స్
10 వ చిత్రం
రేపటి వ్యవస్థకు ఒక విన్నపం!
నేటి సమాజానికి ఓ సందేశం!!
రేపటి తోటన
ఈ పసిపాప
పెరిగి పెద్దదై
నుదుట
బొట్టికం కట్టుకుని
బుగ్గన
పెళ్ళిబొట్టు పెట్టుకుని
శతకోటి ఆశలు
మూట గట్టుకుని
కొత్త కోడలుగా
మీ గడపలో
నిలబడితే
కరద్వయహారతితో
స్వాగతం పలకండి!
అంతేగాని
కట్నం తీసేదన్న
కక్ష పెట్టుకుని
కట్నాల కొరివికి
ఆహుతి చేయకండి!
BAN THE DOWRY
అనాథ ఆడది
PADMALAYA PUBS
దాసరి.రామలింగేశ్వరరావు అనిలకుమార్ ప్రముఖుల శరత్ సత్యం